UNIVERSAL LIBRARY

OU_204513

UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 81.6
S 25 Ka

Accession No. T 4949

Author సత్యనారాయణ సూరి

Title కళ్యాణ కావ్యము

This book should be returned on or before the date last marked below.

కావ్యదత్తతాస్వీకర్త

“వాఙ్మయోద్ధారక, కవికులాలంకార”

శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు, ఎమ్. ఎల్. ఏ.

నాంది

శ్రీదేవి రైదాయి కైదోయిచిగురుల
నొత్తి కన్నుల నద్ది యొఱగు తావు.
దెసల సొంపారించు తెలుగంటి దొరల హాం
బోమిడికల్ వ్రాలు సబ్బురపుఁ జోటు.
ప్రాఁజదువుల సిగల్ జటలపైఁ గుసుమించు
ఘుమఘుమలన్ గుత్తగొన్న సీమ
దేవ ఋషీశాన భావ సౌధమ్ములఁ
దేజ మొల్కెడి రత్నదీప కళిక.
గగన గంగా మహాదేవి కన్నకూఁతు
రైన శ్రీనాధ దివ్య పాదారవింద
మధువు ప్రసవించు భవ్య వంశ మ్మొకండు
తెలుఁగు సీమ నాలుగు చెఱంగుల వెలుంగు 1

సుగుణాళుల్ సురభీకరించుటను మోజుల్ గుల్కు "జవ్వాది" నా
మ గణేయాభిధనొక్క శాఖ యట శంసా పాత్ర; మాశాఖపై
భగవద్భక్తులు కార్యశూరు లనుకంపాధీన ధీ పాళికిన్
నగలున్ శారదమిత్రముల్ సిరికి సంతానాలు చెల్వొందెడిన్ 2

భయమును భక్తియుం బెనఁచి వైభవముల్ మరియాద లూపుచున్
నయ వినయమ్ములన్ జయ మనారతముం గను శ్రీ "జవాది వెం
కయ దొర" బల్ గభీరుఁ డొడికమ్మగు జీవిత మెన్నుకొన్న వాఁ
డయి ప్రభవించి మించె నట నా పెనుగొండ పురీ లలాలమై. 3

వాని కడుపుఁ బంట గా నిర్వు రుదయించి
రినుఁడు నిందుఁ డట్టు లెసక మెసఁగి
ఒకఁడు శ్రీకి నెమ్మి; యొకఁడు వాణికి సొమ్ము;
వేరుపాటు లేని పెద్దటికము. 4

అన్న నరసింహ మూర్తిగ
నెన్నిక గన్నాఁడు. తమ్ముఁడీకృతి పితగా
నున్నాఁడు. లక్ష్మి యాఖ్యత
వన్నెయు వాసియును పురిగ వర్తిలు చుండున్. ౫

ఇమ్ముగ దమ్ముఁడ తానై
యెమ్మెలు దిద్దుచును నన్ను యేకత గనఁగా
దమ్ముఁడు "శాసన సభ్యత"
నిమ్ముగ దానై తెలుంగు నేల దొడంగెన్, 6

కవితా రసిక వతంసుఁడు
జవాది లలితునకు నాదు శైలీ ఝురిలో
చవి నెఱిగి మెచ్చు ధీ వై
భవ మలరెన్ నాదు గురుని పరువము కతనన్ 7

తనకు గళ ద్వయసముగా
నెన రీ విద్య త్కవీశ నిర్మాణములన్
ఎన గనని వాని నెమ్మికి
ఋణముం దీర్చెడు యశమ్ము నెటు లిడ గలమో! 8

* * * *

పండువుల్ కన్నుల పండువై యిల్లెల్ల
యలరారుటకు హేతు వాఁడు బిడ్డ.
పౌత్రి దౌహిత్రుతో వాఁకిటఁ జెరలాడ
కులుకు లూఁగుట ముద్దు కూఁతు వల్ల,
జామాత హుందాలు సందడింపఁగ వారి
తహతహ సొగసు లాత్మజ కతాన.
తాను గన్యాదాన ధన్యుఁడై పితరులు
గుతుకమ్ము గనఁ గొమరితయ కుదురు.

కుందెకట్టులు గుజ్జెనగూటి హొయలు
శ్రావణమ్ముల నోముల సందడింపు
తెల్ల కళ లింటిలో గుబాళింప సొగసు
కడలి యిల్లౌట కీ కన్య కారణమ్ము. 9

కవి కాత్మాంబుజ జాత లుందురు రసంఖ్యల్ కావ్యకన్యల్; ధరా
ధవులున్ మిత్రులు దేవు లా సరస సంతానమ్ము గాంక్షింతు రా
చవికై నాలుక నూటలూరుటను శ్రీజవ్వాది వంశాబ్ధి ను
ద్భవుఁడీ చంద్రుడ యీ మదీయ కృతి సంభావించుఁ గూఁతుం బలెన్ 10

*　　　*　　　*　　　*

అది సారస్వత యుగ్మ దివ్య కలధౌతాహార్య తేజమ్ము; న
య్యది వైయాకరణాబ్ధి మంధరము; వేదాంతా నుభావాక్తము
క్తిద మౌ నిత్య నవీన భవ్య కవితా క్షీరాబ్ధి, పుంభావ శా
రదకున్ తాతకు రామశాస్త్రికి నతుల్ గైసేతు సాష్టాంగముల్. 11

ఉపనిష ద్బుద్ధి "యహోబల పండితీ
య" ధ్వాంతమునకు సహస్ర రశ్మి.
సర్వతోముఖ మనీషా ప్రాభవుఁడు యతి
ప్రాస నిర్మిత మహాభాష్య కర్త.
విద్వ త్కవీశ్వరుల్ వెలయు దామెరవారి
యోలగమ్మున నాడు కాళిదాసు,
శంకరాచార్యుని శైలి పుక్కిట బట్టె;
హనుమ దాళ్వారున కాళువారు.
ఆంధ్ర గీర్వాణ విద్యాలయమ్ము నందు
దెలుగు జీవము పోసిన వెల గలాడు.
ఇహ పరమ్ముల రథ్య చూపించి విడిచె
పుత్రుఁడుగ శిష్యుడుగ "రాము" మోఁకరింతు. 12

సాహితీ వేద శాస్త్రాల సౌందర్యంబు
వెల్లువ లౌ కారపల్లి మాది
గురు ఋణమ్మును దీర్చి కొన్నట్టి యవధాను
"లవ్వారి" వారు నా కాంధ్ర మిడిరి
ఉభయ భాషా కవి త్వోదార కేదార
మోదా నుభూతి నా భోజనమ్ము
బ్రహ్మదేవుని రాణి వాణీ మహా దేవి
చిలుకతోపాటు పెంచినది నన్ను
చతు రక్షర గ్రంథ సంధాన మతికంధి
భాష్య కారుడు తర్క పంక్తి గఱపె
అమ్మ వాణిగ సిరి నాయనమ్మ గాగ
మామ్మఁ దలపున నిడుచు సంసార మీది
కులుకు చుందును మా తల్లి కొలువు సేయు
భవనములలోఁ ద దుద్యాన వనము లందు. 13

జయ నామకము పవిత్రయము సంపాదించు
బోలెడు మాగాణి భూమి మాది
శ్రీనాథ పోతనల్ పీయూషమునఁ బెంచు
నుద్యాన వనము మా కుండె నొకఁడు
మధురలాలస కుల్యా మండువాలో నుందు
గిరికా వరూధినుల్ కేకరింప
తిరుపతి వేంకటేశ్వరులు త్రవ్వించిన
కలువల రాయంచ కొలను మాది
ఆదిలో ఋషి కోకిల లాని నట్టి
మేడలోఁ గామధేనువు పాఁడి గలదు
లోటు మాకేమి, ముదము కల్లోల సమితి
కొల్లలుగ రేగు వాణి పుట్టిల్లు మాది 14

లాఁగ డాగరి దొరగారి యాగ మూర్తి
సూటిపోసిరి నాదు తంత్రులు శ్రమించి
రామశాస్త్రి వెంకటశాస్త్రి నామధేయ
సాహితీ శాస్త్ర ధనుల కే వాఁగిలింత. 15

బుద్ధికి బృహస్పతిం గేరు "పోలిసెట్టి
రంగనాయక" శ్రీ నాయుఁ డంగరక్ష.
ధన్యత గడింతుఁ బూరుషోత్తముఁడు వెలయు
నాంధ్రగీర్వాణ విద్యాలయమ్ము నెంచి. 16

తిరుపతి వేంకటేశ్వరులు వాణికి సమ
ర్పించు కొన్నట్టి కిరీట మొకఁడు
కిం కవీంద్ర మదేభకేసరి శారదా
దేవికి నిడు రత్నదీప మొకఁడు,
"చెళపిళ్ళ" శతవధానులు తెల్గు మాతకు
సత్కరించిన దివ్య శంఖ మొకఁడు
కంకణ గ్రామమ్ము కవిరాజు కని యిడ్డ
రవ్వల రశన శారద కొరకండు

దేశిక స్వాములుగ నాడు తీర్చి దిద్దె
మీసముల్ మువ్వి నడయాడు దేశికుండు
మావితోట ధీవించె "సమూపసందు"
క్రింద నున్నట్టి వాత దర్శించు శతమ్ము. 17

గురుదేశికగురు గురువులు
గురుగురు గురుమిత్ర సమితి కుల్కించు కళా
తరుణికిఁ "భోషక పితగా
మెఱయింప "జవాది" దొరను మేకొనినాడన్ 18

శ్రీదేవి సోదరునాదరమ్మును జూపి
తనియుచు నుండు నాతం డితండ.
శారద కేలిలోఁ గిరమ్ము కులుకులఁ
దినుటకై చెవి కోసికొనుట యితఁడ.
అనదలౌ విద్యార్థు లడుగలేమికి నిల్వ
చేతి కెమ్ములు లేని దాత యితఁడ.
జగడాలు పొగయించు సదారులకు నేని
పై కోర్టు లేని తీర్పరి యితండ.

తనమతి పరోపకార సంధాన కార్య
మగ్నమౌచు ప్రజాసేవ మరగి యుండి
యతిశయోక్తికి దావు లేనట్లు మనెడు
గర్వ దూరుడు; వినయ సంక్రాంతి కలఁడు. 19

నేను సారస్వత సూన మౌదున యేని
తేటి బోటికి మేటి సాటి యతఁడు.
కమ్మని తుమ్మెద కొమ్మ నే నైనచో
నేల కారాదు తాఁ బూల గుత్తి?
నేను నట్టువ పిట్ట నైనచో నతడప్డు
జీవనాబ్దముగ గర్జించు టనదె?
రసము నిండారు పర్జన్యుఁడే యతఁడైన
లేక పోవునె నాకు కేకి సొబగు?

తేటికిం బుష్ప ముండియు దేటు లేక
సూనముల్ తేటి గల్గియు శోభలేక
శారదా చేతనత్వమ్ము సాగకుండ
దంచు నీ కార్యమున కుద్యమించి నాను. 20

ఆంధ్రసీమను గవి శాస్త్రగణ్యుల లోనఁ
దనదు తాంబూల మందని బుధుండు.
రాజకీయ జ్ఞాన రమ్య మంత్రుల లోన
దన పూల మాల లందని ఘనుండు.
"కర్మచంద్రుని" పేరి కాంగ్రెసీయుల లోన
దనదు నాతిథ్య మందని గులాము
పరపతి సంఘాల బావుటా కలచోట
దనదు సధ్యక్షత కనని తావు.

లేడు లేడు లేడు లేదను పొగడితల్
ప్రజల చెవులలో నివాస మైన
కన్నునిండు సోయగాడు; కన్యా దాన
భాగ్యమునకు నోచ వలప దటవె! 21

"దేవ విబుధ సుకవి దీన విద్యార్థి స
జ్జన సుమిత్ర ధర్మ సత్య" పక్ష
పాత నామధేయ బహుభద్ర సవ నిధా
నముల బెంచు చుండి నా డితండు. 22

మంగళము గూర్చి జీవిత
రంగమ్మున "ముద్దు చెలియలా! కొనుమీ యీ
సింగారపు లంగా" లన
రంగా రావతడు కృతికి భ్రాతయు చెలఁగెన్. 23

తన మాతృ దేవితో న
గ్రణి "వెంకటరామశాస్త్రి" ప్రాణేశ్వరితో
నన కావ్య సోదరికి దీ
వెన లిచ్చున్. పుణ్యలోక వీధులఁ గృతియై. 24

శ్రీ కృష్ణగీత నాంధ్రీకరించిన క్రైర
గృతిగొని కృతియైన పతి యితఁడు.
"జాషువా" మొదలైన శారదా భూషణ
మ్ముల కలంకారు డౌ లలితు డితడు.
ప్రౌఢ ప్రబంధమౌ వైదర్భి పెండ్లి న
చొత్తించి సత్కీర్తి నొడిసిపట్టె.
మిసిమి మించిన యనామిక కావ్యమున కీతఁ
డే యధినాథుడై యెసక మెసఁగె.
"తెలుగురాజ" కృతమ్ము వెలయు దపోభూమి
ననుఁగున కెప్పించె నంకితముగ.

గొప్ప నెచ్చెలి "బిచ్చలింగప్ప" సుకవి
కమ్మనౌ గౌరవాస్థాన కవియు కండు
అట్టి విన్నాణి పోషకుండై మదీయ
సుతకుఁ బోషక పిత యౌట యతి కుతుకము. 25

పంట వలఁతిని సవ్వించు పండితుండు
నార్య డన్న; వృద్ధచలా చార్యులకును
నాయకుడు తమ్ముఁ "దేలూరు" నగరమందు
నెంచి "సెంట్రలుబ్యాంకు" వరించె నిరని. 26

ఆస్తి నాస్తి యైన ఆస్తికుల్ నేస్తాల
ప్రస్తరించు వాస్తవంపు టాస్తి;
పస్తు కస్తి గూల్చు వస్తు వీతండని
హస్త మస్త కముఁ బ్రస్తుతింత్రు. 27

తన మూర్తిని శక్తిని స
క్తిని మీఱుచు భారతమున కీర్తి గొన దగన్
మనుమలు ముని మనుమలు హో
యిని గూర్పగ మను నతండు హేవాకమునన్. 28

ప్రాథమిక పాఠశాలలే కాదు మాధ్య
మికము లున్నతముల్ బడుల్ మెఱుఁగు వెట్టి
సరసపురిఁ గళాశాలకై నడుముగట్టి
కష్టపడు వీని దినచర్య గారవింతు 29

*   *   *   *

శత యోజనా యామ జలధి నెవ్వడు దాఁటె
    నసఁగ నెప్పటి కేని హనుమ యొకడె,
శతకంఠ యింతన స్వామి యెవ్వ డనంగ
    రుద్రపుత్రుండె యే రోజునకును,
ఆ నాటి కి నేటి కే నాటికిని గూడ
    బ్రహ్మాస్త్ర రోద్ధ యా వాయుసుతుఁడె,
రామ బాణమ్ము బలామూరుగా నౌట
    యెట సన ముక్కాల మితని కడనె,

రొమ్ముఁ జీల్చి ప్రభుం జూపు నెమ్మెలాడు
హనుమ సర్వ సమర్థుడం చాత్మ నెంచి
రఃమె రాతని వరుగా వరించి తెచ్చి
కృతిని దత్తత నాప్తున కిచ్చుచుంటి 30

నా రచించిన తన పోషణమున నున్న
"సౌరభేయిని" కృతిగా నొసంగి నట్టి
దానశౌండీరు గీర్తి కాంతా రిరంసు
"మూర్తి రాజును" మెచ్చి శ్రీ కార్తికేయు
"టోలు" రఘు నిచ్చినట్టి ప్రభుండు హనుమ, 31

కాశిదా సిచ్చె నిల్వు టద్దాల మేడ
పసిడి మేల్కట్లు రత్నాలు బాజు లుమియు
జాలరుల్ కూర్చి వైద్యుత మ్మెలఁ దగిన
పాన్పు సవరించి తనుభవింపంగ రండు. 32

పసిడి రత్నాలు వైద్యుత ప్రాభవములు
గుప దయా వీక్షణమ్మున గుదురుకొనును

మశక సమితి మత్కుణ కుటుంబమ్ము లెల్ల
నావి యని క్షమియింప వందన శతమ్ము 33

అలరుం గైదువు కేలి కీల్బొమ లసూర్యంపశ్య లౌ నన్య క
న్యల ఘోషా ధరియింప కాంధ్రి నిది పంచారించుచున్ కీర్తి వె
న్నెల లార్జించును నాప్త పోషకుల కంతే కాదు శ్రీ పార్వతీ
లలితుం డెప్పుడు లోన నుంచుకొని కైలాసాన నర్తించెడిన్. 34

పింగళి గురూత్తములయు దీవెనల మహిమ
వెంపరాల మహాకవి ప్రేమ ఫలము
మధునపంతుల వారి కమ్మని మనస్సు
ననుభవించిన కావ్య కన్యకు శుభమ్ము. 35

*　　*　　*　　*

శ్రీ గౌరీ జలజాసన ప్రణయినీ శృంగార భా వాబ్ధి స
ద్భోగారూఢము, సర్వ సృష్టిగత సంపూర్ణా ధికారమ్ములో
భాగస్వామ్యము, మూర్తిమ త్త్రితయ మీ వాగ్దేవి సంసారపున్
జాగీర్దారు "జవాది" వంశమణి లక్ష్మయ్యం గటాక్షించుతన్. 36

వీరావేశము విచ్చుకత్తిగమి జళిపింపుల్ విజృంభింపగా
గారా ల్మారి తెలుంగు శత్రువుల పాగాల్ కోసి శత్రుత్వపుం
గోరల్ తీసిన జాతిలో వెలిసి నిగ్గుల్ తేర వాగ్దేవి నో
రూరం బోషణ సేయు నేతకు శతాయుర్భాగ్య మర్థించెదన్ 37

ష ష్ఠ్యం త ము లు

ధాత్రీ జాతా హ్లాద చ
రిత్రునకున్, మంత్రవ ద్వరిష్ఠున కిలలోఁ
గుత్రచి దత్రస్తునకున్
సత్రీకృత హృదయునకు, ననాతంకునకున్. 38

స్కంధ స్థ క్రవ్యా త్పరి
పంథునకున్, కోటి సూర్య భాసికి, నరి ధా

ట్స్కంధావారపు గంధికి
మంథసునకున్, సమస్త మాయేశునకున్ 39

నిష్ప్రత్యూహ ప్రక్రియ
దుష్ప్రేక్ష్యా యోధనములు దుర్ధర్ష రుచుల్
దుష్ప్రాప్య దివ్య తేజము
పుష్పించిన దేవతావిభూత్తంసునకున్ 40

సాష్టాంగ వందన శత సహస్ర పురస్సరంబుగా నా రచించు కల్యాణ కావ్యమునకు గథా క్రమం బెట్టిదనిన. 41

హనుమా ! క్రవ్యాద్ధసనా
ఖనిక బకాయిత నఖాగ్ర కాంతి విభాసీ !
చనువున సంబాళింతును
వినుమా ! మన మాతృదేవి పెండిలి సొగసుల్. 42

లోక కల్యాణ శోభలు చౌకళింప
నోంకృతిన్ భక్తతతిఁ బిల్చుచున్న వారు.
దంపతుల నాశ్రయించు సద్వైత పాఠ
పాఠనమ్మున కాది దంపతులు వారు. 43

ప్రేమ మననేమి ? దానికి బీజ మేమి ?
దాని పుష్పాల ఘుమఘుమ లాను టేమి ?
దాని మధురత దాని సౌందర్య ఫణితు
లెట్టు లాస్వాద్యములు ! దాని కేరు దొరలు ? 44

కొండవిల్లు వాని పెండిలి పోషింప
పెద్ద కొండ పతి లభించి నపుడు
కొండపల్లె వాని పెండిలి నచ్చొత్త
కొండపల్లె పడుచు కుదురు టరుదె ! 45



"కృతి కర్త"

"సూరి"

కళ్యాణ కావ్యము

పూర్వరంగము

శ్రీ శాంతి కార్య చరితా!
వాలాగ్ర దహాంత సంక్షుబ్ధవానాస్రప! సీ
తా లలనా న్వేషణ శా
స్త్రాలోడిత భక్తిభావ! హనుమా! జేజే! 1

శ్రీ మహేశు జటాజూట శిఖరమెక్కి
జాబిలి హిమాని యందు జ్యోత్స్నా ప్రవాహ
మాడటన్ గ్రుమ్మరించు మహానగమ్ము
ఋషులకును వేల్పులకు విహారింపు మేడ. 2

ప్రాక్ప్రతీచీ సముద్రాల వరకు దాసె
యిలకుఁ గొలగట్టి గాఁగ సూచింపఁ బడియె
తారకల పైకి పెరిగిన తీరుఁ బట్టి
గోళ సమితికిఁ గొలబద్ద యేల కాదొ! 3

రత్నసానుని చెలిమిచే రాణకెక్కు
నా నగాధిప మౌళి పెండ్లాడినాఁడు.
పితరులకు మానసిక పుత్రి సతని ప్రాక్ప్ర
తిర విభూతికిఁ దగిన మేనకను నెమ్మి. 4

కలధౌతాచలదీప్తితో బసిఁడి రెక్కల్ విప్పి రాజిల్లి సం
ధ్యలకున్ మేటి సుతారముల్ పరియు మైనాకున్ సునాశీరు బా
హల వజ్రాహతి లక్ష్యపెట్టని యదృష్టాకారు శ్రీ నాగక
న్యల పాలిండ్ల కవోష్ణ సౌఖ్యభుజి మేనాదేవి కాంచెన్ సుతున్. 5

* * *

తెల్లని ముఖమ్ము. క్రిందుగా నల్లరేఖ.
ఎఱ్ఱ చిచ్చుఱ కన్ను రంజించు నుదుట
పులికళాసము పచ్చఁగా మొల నటింప
రంగు రంగుల మెఱయుఁ గైలాస భాసి. 6

పెద్దపెద్ద కల్లోలాలు వెల్లి విరిసి
అట్టహాస ప్రభా ప్రవాహమ్ము లొలసి,
చంద్రికలు కాసి పైనుండి శాంతి పఱప
చిచ్చు కన్మూఁతమై సదా శివుఁడు వెలుఁగు. 7

అతలమునకును నక్షత్ర హర్మ్యములకు
నడుమగా నెంత దూరమున్నది యెఱుంగ.
నాఁటికిని నేఁటికిని మధ్య నాటుకొన్న
కాల మింతని గణియింపఁగాదు, కాని, 8

పృథువు పాలనలోన పృథివి పాలను మంచు
కొండ దూడగ త్రాగి కులుకుటాయె,
పరమేష్ఠి ఘోర తపస్సుకై తారకా
సురునకు వరము లిచ్చుటయు నాయె

సుతను దా మోహింప సూన మేయఁగ నల్వ
యించు విల్కాని శపించు టాయె,
త్రిస్సప్త కృత్వః ప్రదీప్త తేజుఁడు పర
శ్వధమూర్తి తండ్రి సంభవము నాయె,
చట్టుపల్ చాఁచి డయనించి చదల కెగిరి
కొండలున్ పల్లకేల్ కొట్టుచుండు టాయె.
అల సతీదేవి యోగాగ్ని నాహుతియయి
మానినీత్వమునకు సునిష్ఠయైన నాఁడు. 9

ఈశానుండు విపక్ష దక్ష మఖ బంహిష్ఠారి, ప్రాణేశ్వరీ
నాశప్రాప్త వియోగ ఘోర దవ కాంతారాంతరాంత ర్మిళ
త్స్వాశాంతర్వశుఁడై సమాధి నడిఁ జింతన్ ద్రుంగ, సౌందర్య
వారాశిన్ శ్రీ హిమవన్నగాధిపుని కైలాసాగ్ర పీఠిం గనెన్. 10

పాలసంద్రము పొంగు వారించు మౌళి పైఁ
జందమామయు మహాసుందరుండు,
క్షీరాబ్ధి సహధర్మ చారిణి శిరముపై
సురనది గంగమ్మ సుందరాంగి,
జటలు సింగారించు సరసుఁడు తెల్ల వా
సుకియు గడుంగడు సోయగాఁడు,
తను "పసలే" తెల్పు. దానిపైని నలందు
కొను భస్మ మత్యంత కోమలమ్ము,
వెండికొండ శిరస్సుపై నుండ దగిన
యేడుగడ యంచు స్వాగత మిచ్చి యతిథి
పూజల నొనర్చి తృప్తిగా మోఁకరించె
నా నగాధిప మౌళి శ్రీ మేనఁ గూడి. 11

సాత్వికంబైన మహిత వర్చస్సు గనెనొ !
సఖి సతీదేవి నుసియాట జాలి గనెనొ !
పరమ శివుఁడు నష్టైశ్వర్యవంతుఁ డనియు!
హరున కోలగ మిడె తుషారాద్రి విభుఁడు. 12

కవిరాజ విరాజితము

తళతళలాడెడి తెల్లని పేరులు ధగధగ లాడెడి సర్పములన్
మిలమిల లాడెడి నల్లని కంఠము మే కొను సంజల నవ్వులనున్
పెళపెళ లాడెడి నెఱ్ఱని నేత్రము పెద్ద జటల్ పెన వైచిన శ్రీ
కళకళ లాడెడి గోధుమ వర్ణము గాంచి, వరించెఁ ఉదద్రి శివున్. 13

జగదాధార పరోపకార ధిషణా సర్వస్వ బాధాసి, యీ
నగరా జిచ్చిన స్వాగతాన కెవి యైనన్ స్వార్థ మిందుండు నో,
భగవంతుండను భక్తియో! అతిథి యన్ భావమ్మొ, తన్వొందె హా
యిగ, చిత్రమ్మగు కాల గర్భమున నేమేమి దాఁకొన్నవో. 14

* * *

హైమవతి

భర్తను నెదిర్చి వెడలిన పరువు సమయఁ
బితృ కృత వమాన మెడఁదను రేఁచి లేఁప
బతిఁ గనఁగ మోము చెల్లక సతి నశించి
మగుడ సర్వజ్ఞుఁ గొల్చు ప్రేమము చిగుర్ప. 15

ప్రాణపతి కొండడండఁ దపస్సు గనియు !
పసిఁడి తెక్కల మైనాకు డెసఁగె కాన
వాని కొక ముద్దు చెలియలై వలలు కొలకొ !
వెలిసె సతి మేనకా గర్భఫలము గాఁగ. 16

ఆర్యులను నార్య్యలెపుడు ఫలానుమేయ
మైన ప్రారంభమునకు నయ్యాలు గదయ్య!
లోకమాత సతీదేవిలోన వెలయు
భావ గాంభీర్య మెవరు పోల్పంగఁ గలరు. 17

అతఁడు చరాచర ప్రకృతి సంపను మోయు బలిష్ఠ సృష్టి. దే
వతలకు జీవితమ్ము నిడు పండుపొలం బ్మతఁ బట్టి దివ్యఁదే
పితయగు భాగ్యమున్ గనెడు వేడుక తీరగ, దాను మేనకా
సుతగ వరార మెత్తెను, వసుంధర పుణ్య మదెంతదో కదా! 18

మలయ వాయువు లెల్లెడ నలుము కొనియె
దేవతల శంఖ నాదాలు దెసల బలిసె
పూలవానయుఁ బైనుండి జాలువాఱె
ఆశయుఁ జిగిర్చె, జగదంబ యవతరింప. 19

ఇది మైనాకుని చెల్లెలేకథ. ఇదేమీ యింత యార్భాటమై
నది యౌరా! ఒక యాడుబిడ్డయె కదా! నానా సుఖోన్నేయ సం
పద లూఁగాడెనె నేఁడిలన్ దశ దిశా భాగాల, నేమో యిదే
చదలం రెచ్చెడి యే యుపప్లవము నేఁచం బుట్టెనో యీ గిరిన్. 20

దేవతలు కూడ చొక్కి మోదించినారె!
పృథివిపై రాక్షసాళి "పేట్రేఁగు" నపుడు
వారి నణగార్చు శక్తి సంభవముగాఁగ
నెల్లరకు సంతకన్న మదేమి వలయు. 21

పృథివి మెఱసెడి నా యాడుబిడ్డ కతన
నా తుషారాద్రి యుదయము మర్యాద మిగుల
మేర మీఱిన యట్లుబ్బి యూరె. నామె
యంతు లేనంత కాంతి రవ్వంత గాంచి. 22

ఎందులేని పరాకాష్ఠ నంది స్రష్ట
యింత సౌందర్యరాశి సృష్టించినాడె.
దీనికిం దగ్గ పురుషు గుర్తింపఁ బితకు
శక్తి చాలదు. సృష్టించు స్రష్ట కేమొ ! 23

హద్దులేని లోకాతీత హైమదీప్తి
కార్య సౌందర్యమే సరిహద్దు గాన
తగిన యల్లు గవేషింప, దగిన యట్టి
శ్రీ నగాధిపు దారదృష్టికి నమోస్తు. 24

మాలిని

జవ్వని రువ్వెడి నవ్వులె పువ్వులు
చాఁపెడి చూపులె కోపులుగా
చివ్వన దవ్వుల పల్కెడి పల్కులు
చిల్కల పల్కుల కుల్కులుగా
న వ్వని పవ్వపు రవ్వల బువ్వల
యాటలు, సాటికి దాఁటినవై
నివ్వెర కెవ్వన బ్రువ్వగ, నవ్వని
నివ్వటిలెన్ నెల జవ్వనమున్. 25

"అజుఁడు తనన్ సృజించు పరమాత్మను మున్నిడి యెన్ని వత్సరాల్
భజన యొనర్చి యుండు నొకొ ! భర్తను నీమెకు దగ్గ సౌష్ఠవాల్
సృజన మొనర్ప" నంచు వగచెన్ తన మేనకతో, ధరా ప్రజల్
నిజముగ నెంత యోర్తురొ కలిన్, తమ బిడ్డరుఁ దగ్గ వానికై. 26

అన్నిటం దగ్గ మగని నుత్పన్నుఁ జేయ
లేని సర్వేశుఁ డెట్టు లాలిని సృజించు.
లోకమున నెల్ల భారము లాకళించు
నా నియామకుఁడే సమాధాన కర్త. 27

మొదల సిద్ధాంతములు లేని పూర్వపక్ష
ములు సృజింతురె! గురుదేవ మూర్తు లెందు,
శ్రీయు వాణియు నతిలోక సృష్టి యయ్యు
కొఱంత లేనప్డు. గౌరికి కఱవె మగఁడు. 28

పొంగి వచ్చెడి యౌవనాంబురుహ సుధను
స్వాగతాహ్వాన మట్లు విద్య లవి యెల్ల
చనువునం జేయుకొనె వినివినిన యంత
మునుపు సర్వజ్ఞులోఁ బఠించినవి యెల్ల. 29

గంగావాహిని రాజహంసలు శరత్కాలమ్ములో వోతె, స
ర్వాంగీణమ్మగు పూర్వ జన్మగత లావణ్యమ్ముతోడన్ జగ
న్మాంగళ్యమ్ములు దివ్యవిద్యలు తమంతం దామె కై సేసి యా
సంగీతప్రియ నద్రిరాట్సుతకు నిచ్చల్ కూర్చు సింగారముల్. 30

తాతలు దేవతలు జగ
న్మాతకు, తనతండ్రి భారత ప్రభుఁడగు మా
యీ తల్లి వల్ల భారత
జాతికి దేవతలకుం బొసంగును వియ్యాల్. 31

భువనాతీత మపూర్వ
మ్మవనీధర రాట్కుమారి యందున తత్త్వ
త్ర్యవయవ గత లవ లవనుత
నవనవ మగు నవక మొకటి నాటెను మెఱపై 32

వీడు కోలిచ్చి పంపించె గుజ్జెన గూటి
సరకునకా నెఱా జవ్వనమ్ము
స్వస్తి పఠింపించె జాహ్నవీ సైకతా
యామకేళులకు దద్యౌవనమ్ము

భరతవాక్యము పాడె సురుచిర కందుక
క్రీడ కా ముద్దు లొల్కెడి వయస్సు
సెలవిచ్చి పంపించె చెలికత్తియల మధ్య
బొమ్మ పెండ్లిండ్ల కా కొమ్మ వయసు.
అంగవల్లికి సహజమైనట్టి సొమ్ము
పంచబాణుని యాఱవ బాణ మపుర!
కైపు గల్గించు మద్యము గాని రసము
యౌవనము వాణితో నామె కంకురించె. 33

దేవర్షి శివతపస్సు

కలఁడు గదా! పురాణముం గాంచి నెచ్చెలి వైచికుండు, న
వ్వలి కథ లివ్వలన్ వినిచి వైచును. నివ్వలి గాథ లవ్వలన్
తలఁచును తందనాల జడదారి. నెఱా ఘటనా తురుండునున్
కలహము విందు త్రెంచుచు జగమ్ములలో నడయాడు వాఁడునున్. 34

దివి వీణా నినదాన నా జగడపున్ దేవర్షి వేంచేయుచో
సవురా డాలు తళుక్కుమన్నది యవశ్యాయాద్రిపై నొక్క నా
డవురా! యంచు హఠాత్తుగా నిలిచె. గన్వ్యానైగనిగ్యమ్ము దా
వివశుండై మిఱు మిట్లు గొల్పు సుషమన్ వీక్షించె దిగ్భ్రాంతిమై. 35

కొండ మేఘములోఁ దళుక్కన నటించు
మెఱపుఁ దీవఁ బరీక్షించె సురతపస్వి
మూఁడు కాలమ్ము లాతని ముక్కు కొనఁ ద
గుల్కొని తపించు దృష్టిని పల్కరింప. 36

సుర వాహినీ జటా జూటుఁడు నిలువెల్ల
దాసో హ మను జగన్మాత యామె
మృత్యుంజయస్వామి మేనిలో సాఁబాలు
పారితోషికముగాఁ బరిణయించు

వ్యోమకేశుని తనూ రామణీయకమునన్
గామనీయక కళాకళిక యీమె
సంజల నటరాజు చౌకళించెడు నట్టి
హాసాల కీమె యేకైక పత్ని

తియ్యవిలుకాని మంత్రోపదేశములకు
శంకరస్వామి కీమె యాచార్యురాలు.
ఓ నగాధిప! ఆయాస మొందకయ్య!
పరమశివుఁడు జామాతయౌ భాగ్యమబ్బ. 37

సృష్టి తలక్రిందులైనను, చిచ్చుకన్ను
శివుడు మండించినను, నీ సుశీల కథవు
స్వత్వమందు భాగస్వామినీత్వ మబ్బ.
భవున కారాధ్య దేవిగా పరిఢవిల్లు." 38

అని యూఁది తిరోహితుఁడై
చనె నా దేవర్షి కొండ సానువు వెలిగా
మనసును బిగించుకొని పిత
గొనకొని సమయమ్ము కాచికొని కూర్చుండెన్ 39

కన్నె పిత యౌచు నల్లుని కడకు నేఁగి
"యీవు నా కన్యకన్ వరియింపు" మనుటొ:
"ఈ కుమారిక నిన్ను వరించె" ననుటొ!
తోఁపఁ లేదాయె మేనకా దీపకునకు. 40

వరుఁడే మామను కన్య నిమ్మనుచు సంప్రార్థించు నానాఁడు భూ
ధరరా జెట్టులు పిల్ల నిత్తు నని యొద్దంజేరి ప్రార్థించుటో!
హరుఁడీ నాఁడిట ముక్కుమూసికొని యాత్మాధీనుఁడై యుండి సుం
దరి తండ్రిన్ బతిమాలుటో! యన నసందర్భమ్ము లీ యూహముల్. 41

నాఁడు స్వాగత మిచ్చి యున్నాఁడు కానఁ
జనవు సేసికొనసందగుఁ దనకుఁ దానె.
"విధము చెడి వేడుచో నవ్వి వేయునేమొ!
అనుచుఁ దనలోనఁ దానె యుయ్యాల లూఁగె. 42

ఒకనాఁడు బొండుమల్లికల గుత్తులు పూజ
కీ సుతచేత నంపించు వాఁడు.
ఒకనాఁడు రంగపల్లికలు దీర్పఁగ శూలి
వేదిక దరికి నంపించుఁ దండ్రి.
పులితోలు దుప్పటీ దులిపి శుభ్రముచేసి
యాజవేయఁగఁ బంపు నామె నొకట.
తత్కుమండపమువెల్ల ధౌతమ్ము గావించి
పిలిచినఁ బలుక నంపించు సుతను.

వినయ భయ భక్తి సంభ్రమాల్ పెనఁగొనంగ
నొసపరి విభూతి సందింప నుంచు నచట
జలము దర్భాసనమ్ములు సంతరింప
ననుఁగుఁ గూఁతును బుత్తెంచు నద్రిరాజు. 43

విభుని వెన్నెల తన శ్రమ వీడు కొలుప
నేమఱని జాగరూకత నీశుదరిని
చెలుల నిచ్చి శుశ్రూషింపఁ జేర్చె సుతను
అతని మేధకు గలదె మర్యాద సుంత. 44

చుట్టునం బురణించు గస్తూరి సురభి.
గంగయట దేవదారు మొక్కలను దడుపు.
కిన్నరుల్ మంద్రముగ గానమెన్న నచటి
చరియ నెసలారుఁ గృత్తివాస స్సమాధి. 45

ప్రమథ గణములు సురపొన్న సుమములాని
మణిశిలం బూసి ఘూర్ణచర్మాలు దాల్చి
ఆ శిలాజి స్మయ శిలాత లాంచలములం
ఉపనిష ద్గోష్ఠిఁ గెరలి కూర్చుండు రెపుడు. 46

నందికేశుఁడు డెక్కలు క్రింద తన్ని
మంచుగడ్డలు త్రవ్వి గర్వించి యార్చు
గవయ మృగములు సకలి కంగారుపడఁగ
బొబ్బరించు "ఖణి" ల్లన సుముదుబంకె. 47

నిర్వికల్ప సమాధి లోఁ, బర్వి మునుఁగు
నట్టి కర్మంది కేల వయ్యాతిసేవ!
చేతిలో మల్లెగుత్తి వాసించు నపుడు
తేఱి చూదని ధీరుఁడే ధీరుఁ డనిన. 48

ప్రమథగణాలు దూరముగఁ బర్వత నిత్యము నందికేశుఁడా
సమయము నెల్ల గాచికొని శాంతికిఁ బుష్టినొసఁగ, శూలి సం
భ్రమములు వాయ నా చరియ పైఁ నెది కోరియొ దేని జూచియో
కమిలి తపించెడిన్ సకలకామ్యము లీ సధికారి యయ్యునున్ 49

దేవ దేవాధిదేవ దేదీప్యమాన
దేవత పరాత్పరుండును కేవలుండు.
శ్రీ సదాశివ మూర్తి ప్రార్థించునట్టి
దేవుఁ డెట్టిఁడొ. వాని యర్థించు టేమొ! 50

సు ర ని వే ద న ము

"స్థూలాయ కఠినాయ సూక్ష్మాయ లఘవే ద్ర
వస్వరూపాయ తుభ్యం నమోఽస్తు
కార్యాయ గురవే చ కారణరూపాయ
ధ్యేయాయ తే భవతే నమో స్తు

భోజ్యాయ హవ్యాయ భోక్త్రే నిరీశాయ
జ్ఞానాయ హోత్రేచ తే నమోస్తు
ధ్యాత్రే స్వతంత్రవేద్యాయ వేదిత్రే చ
పరమేశ్వరాయ తుభ్యం నమోస్తు.

నిర్వికారాయ పురుషాయ నిర్మలాయ
ప్రణవ రూపాయ మోక్ష ఫల ప్రదాయ
సచ్చిదానంద రూపాయ శాశ్వతాయ
నిత్యరూప మహాజ్ఞానినే నమోస్తు. 51

ఆది నొక్కండవై యలరి భాగింపఁగా
మూఁడైన నీకు మా మోఁకరింపు
నీరేయి ప్రళయమ్ము నిలయమ్ము. నీ పవల్
సృష్టి మేల్కొల్పు. జేజేలు నీకు.
సృష్టి సౌందర్య మాశించి స్త్రీపుంస రూ
పాల్ ధరించిన నీకు ప్రణతిశతము
పర పరాత్పరుఁడవై బ్రహ్మకు బ్రహ్మవౌ
ఓ దేవదేవ! నమోస్తు నీకు

జలమునందు నీబీజమ్ము సవదరించి
యీ చరాచర మెల్ల సృజించి మించు
నిన్ను మించిన విజ్ఞాన నిధులు లేర!
అందుకొనుమయ్య! సాష్టాంగ వందనములు. 52

శ్రీదేవి ముద్దుబిడ్డవు,
వేదజ్ఞ్వాసుఁడవు. సర్వబీజాధార
స్వాదుత వెలసెడి సృష్టికి
నీదే కద యాజమాన్య నియతి మహాత్మా! 53

మిథ్యా జగమున వైదిక
రథ్యలు పొలివోవ నీక రక్షించి భువిన్
విధ్యుక్తమ్ముగ నడుపుచు
పథ్యముగూర్చుటయు నీవ. పరమతపస్వీ ! 54

జిలిబిలి పలుకుల చిలుకల
కొలికికి గిలిగింతపెట్టి కులికించెడి నీ
పొలిమేర లేని కళలకు
సలువా ! వెలగట్టు మేటినలుప గలాఁడా ! 55

జగము సృష్టింపఁగా సర్వాధికారివి.
నీ యధికారి కాన్పింపఁ డెచట.
జగము లన్నిటిని నాశనము చేయుట నీవ.
నీవు మాత్రమ్ము నశింప వెపుడు
ప్రథమ సృష్టికిఁగూడఁ బ్ర ప్రథము మ్మీవు
నీకంటె మున్నేది నెగడలేద
స్వస్వరూపము స్వయంశక్తిచే నీయంద
తెలియుదు విద్ది ప్రత్యేక మహిమ

మీ వధిష్ఠానమై సృజియించుకొనుట
నీకు నీవేకదా ! నిన్ను నీవ లయము
నేసికొంటయు నీయంద, చిన్మయాత్మ !
చిత్ర చిత్రాతి చిత్రచరిత్ర సతులు.” 56

అని బిడౌజసు మున్నిడికొని నుతించె
రాజరాజును యాదసాంప్రభుఁడు సర్వ
కర్మసాక్షియు శ్రీ యమధర్మరాజు
గంధవాహుఁడు రుద్రు లేకముగ వచ్చి. 57

అవ్వి యష్ట శ్రవోరంధ్ర యాసములను
శ్రీ పరంజ్యోతి మేల్కొల్పె తెప్పవిప్పి.
సత్యలోకములో సరస్వతి విభుండు
కనుగొనం డిట్లు మున్ను దిక్పతుల నొకట. 58

శారదా పతి నయనాల జాలువాఱు
దృక్ప్రసారమ్ముతో నష్ట దిక్పతులును
ముఖము లంతింత లౌచు నుప్పొంగినారు.
బాలభానున కెదుటి పద్మాలు వోలె. 59

మాడిపోయిన ముఖముల గూడిమాడి
డిల్లవోయిన మదులతోఁ దెల్లవోయి
జీవకళ మాసి తనను దర్శింప వచ్చు
నొడయులం జూచి నివ్వెర పడియె నజుఁడు. 60

తాన యాకస్మికముగ నా దళదిశాధి
కారి దైన్యము దన మనసారఁ గాంచి
వెకిలి దేవిరిగొట్టు వాలకము లాని
కులిశపతి నిట్లు తహతహ కుశల మడిగె. 61

"వృత్రాసురుని జీల్చి వెలుఁగు నేలు వజీరు
వజ్రాయుధము దీప్తి బం`బడియె.
గారుడమంత్రమ్ము కట్టిన త్రాఁచుగా
వరుణపాశము తేజు సురిఁగిపోయె.
పెనుగొమ్మ నఱికిన వృక్షమై గదలేక
ధనపతి బాహువు వినుచు ముప్పు.
దక్షిణ దిక్స్వామి దండమేమో కాని
ఆఱిన కొఱవిగా మాఱె నదిగొ!

బొమ్మలై ద్వాదశార్కులు సొమ్మసిల్లి
మంచు ముద్దలుగా నేల మాటినారొ!
ఏడువాయువు లేరొకో! ఎగుడుదిగుడు
వీచికలతోడ నుక్కిరిబిక్కి రగుట. 62

వంగిన జటాళిలో వ్రేలబడి కృశించు
చందిరుని రేఖలో జాలి జాలువార
హుంకృతులు లేక రుద్రులు పంకిలారయి
దిక్కుమాలిన మొగములు తేర్చిరేల? 63

ఊర్జిత శక్తియుక్తులు. మహోన్నత దైవిక తైజస ప్రభా
మార్జిత ఘోరరాక్షసులు. మంగళదాయకులున్. తపోమహ
ద్గర్జిత పాపకర్మతులఁ దర్జన భర్జన సేసి యేలు నో
నిర్జరులార! మీ యురవడింపుల నెచ్చట డాలు డిందెనో! 64

ధోరణి రూపు మాసి నటు తోఁచెడి దేవతలార! మీ యధీ
కారము లొక్కటూరి యణఁగారినవా! నెఱిమూడ మంచులోఁ
నారక తైరి దేల! బహుదారుణ మారణ హోమహేతు ర
క్షో రిపురాజి మీ కెచట కక్కసమై మిము గాల్పదుం గదా! 65

భువనాతీత మహత్తర ప్రతిభ సంభోజాక్ష సాహాయ్య సం
భవ దత్యద్భుత సాంపరాయిక కళా పారీణతాజాను బా
హువులన్ పెత్తనమార్చి లోకమున కాయూ రక్షణల్ కూర్చు మీ
జవ జీవాలకు ముప్పు మూఁడదుకదా సర్వత్ర లోకమ్ములన్. 66

పాలనము మీది. సృష్టించు పంతు నాది.
నా యొనర్చెడి దెది చెపుఁడా!" యనంగ
ఒక్కసారిగ వేయికం డ్లొరగించి
ప్రాచ్య దిక్పతి ప్రాజ్య వాక్పతిని లేపె. 67

అల్లనం బిల్లగాలి కుయ్యాల లూఁగు
కమలముల శోభతో వేయి కన్నులూఁప
భవుని ముఖ్యా తిముఖ్య నేత్రమగు గురుఁడు
దొరకు మనవి చేసెను తమిన్ దోయిలించి. 68

"సర్వాంతర్యామి జగ
ద్ధూర్వహుఁడవు, సర్వకథల ధోరణుల లవాం
తర్వేదివి, రక్కసుఁడు మహా
గర్విష్ఠి యొకండు సృష్టిఁగాల్చుచు నుండెన్. 69

ఒకఁడుద్దండుఁడు గండరించెను, చిరాయుర్భాగ్య దాతా! భవ
న్నికటామోఘ సహస్ర దారుణ వరానీకమ్ము స్వీయాద్భుతై
హిక వాంఛా ఫల సిద్ధిదాయక తపోఽహీన క్రియన్ పొంది, కు
త్తుక కడ్డమ్మయి తార్కొనెన్, హరి బలాదూరయ్యె త చ్ఛక్తికిన్. 70

ఇతఁడే "తారక" మారకాసురుఁడు, నీదే త ద్వరానీక పు
ష్టి,తపస్సే యతిఘోర ఫక్కిని పొనర్చెంగాక. కానిండు. దే
వతలన్ చిత్రవధల్ పొనర్చి ధర కొంపంటించి వేధించు శా
శ్వత దుర్ధర్ష వరమ్ము లిచ్చితివి, దేవా! వాఁడు నీ కే మగున్. 71

రక్కసున్ మొక్కలించి ఊరక జగాన
విడిచినావు విలాసగా, పిలుకుమార్చు
పిడుగును సృజింప మఱచినా వేమి తాత!
గిట్ట వలదా! జగత్తులో పుట్టు వెల్ల. 72

జనకస్రష్ట! పితామహా! మన శచీసాధ్వీ మహాలక్ష్మలన్
కనక క్ష్మాధర వింధ్య భూధర గుహా గర్భమ్ములన్ దాఁచినా
మనఁగా నన్య సుపర్వ భామ లొక లెక్కా! వీని దౌర్జన్య దృ
ష్టి నిశాతార్చికి, వాఁడు మా సురల కంటెన్ మీఁకుఁ జుట్టమ్మఁటే! 73

వాని బావులలోని పద్మాలు వికసింపఁ
గాఁదగ్గ యెండయే కాయవలయు.
పక్షభేదము లేక వాని లోఁగిట సదా
నిండు జాబిల్లి నిల్చుండ వలయు,
కుసుమ తస్కరుఁడంచుఁ గుమ్మించు నని గాలి
విసనకఱ్ఱకు మించి వీవఁడచట
అటు సర్వకాల సర్వావస్థలం దాఱు
ఋతువు లాడుచును సేవింపవలయు.
కల్పవృక్షాల నగలు కాన్కలిడి వజ్రి
యితని దయ కోసరము నిరీక్షించు కొనును.
కౌస్తుభము వంటి భూషణాల్ కాన్కవెట్టి
ప్రాఁకులాడును వీనికై రత్నరాశి. 74

ఆలిగొను తెల్గుమీఱి దిక్పాలకులను
పృథు వరమ్ముల లాహిరీ బిమ్మిటి మెయి;
తాదృశా తతాయిని బట్టి త్రంపివెట్ట
నింతకన్నను కలుచ లింకేమి వలయు 75

వాసుకి మొదల్ గలట్టి దివ్య ప్రభువులు
ప్రడగలందు మాణిక్యాలు ప్రజ్వలింప
జీవ రత్నాల ధగధగల్ చిమ్మ వాని
వాఁకిటన్ రాత్రు లెల్ల నిల్పడఁగ వలయు 76

నందనమ్ము బృందారక సుందరీ ల
లామలకు ప్రాణపదము కదా ! మహాత్మ !
అంపముల్ బండకత్తులు రాచి రాచి
నందన వనమ్ము నఱకు చున్నాఁ డతండు. 77

చెఱల్ఁ బెట్టిన తెఱగంటి తెఱవ లచట
నడికిరే వెక్కుచున్ వాని పడక టింటి
గుబ్బు రొద మధ్య నెగయూర్పు కొసలపదును
గాఁగ వీతురు. కన్నీరు కార్తు రపుడె. 78

రత్నసానుని శిఖరమ్ము లుత్పాటించి
క్రీడా చలాలుగాఁ గెరలువాఁడు
గంగ దిగ్గజ మద కలుషమై తద్వాపి
పసిఁడి పద్మమ్ముల పంట యయ్యె
జయముపైఁ బుట్టి డాసను గూర్చు విష్ణు చ
క్రమ్ము తత్కంఠహారముగ మాఱె
ప్రళయ మేఘాలపై వాని వే దండముల్
రేఁచు వప్ర క్రీడ రేఁ బవళ్ళు
ద్యో పతికి "సహా" నోటిలో దుమ్ముకొట్టి
అతఁడె హవ్యము మెక్కు మాయావిమాయి
చెనఁటియై ప్రుచ్చిలించె నుచ్చైశ్శ్రవమును
బిక్కనన్ భీతిమై సురల్ నక్కి రెటనొ! 79

రేయిపగలుగ నెండచంద్రికయుఁ గాగ,
రాజును గులాముగా బంటు ప్రభుఁడు గాఁగ
తాఱుమార్చేయు నీ దొరతనము వాఁడు
పట్టపగ్గాలు లేనట్లు బరిదెగించి. 80

పోతరించిన భూతమై మూతి బిగిచి
యార్చు నాతఁడు; త దనుగ్రహమ్ము కొఱకు
నిట్లు దిక్పాలు రెంత సేవింత్రుగాక
ఘెటుకురక్కసి తన బుద్ధి విడువఁడాయె. 81

సన్నిపాతమ్ముననన్ మహౌషధము లట్లు
మాయమౌ సర్వమీ యాకతాయిపట్లు
కడిఁది పదవాలు సురల కొక్కని సృజించి
రక్కసుని ద్రుంప ద్రెంప బ్రార్థనము తాత !" 82

అని వాక్పతి సాలించిన
వెనువెంటనె తాతగారు వినిపించి రిటుల్
ఘనుఁ డుటిమిన యా వెను వెం
టనె వర్షము పడినటుల్ మిటారము కురిసెన్. 83

"శాంతింప న్వనిఁ గొంతకాంమ్ము తురాషా డాదు లేనింక ని
శ్చింతన్ సంతస మందు కాల మది వచ్చెన్. దాఁపురించెన్ సుదు
ర్దాంతున్ రక్కసు వ్రక్కలించెడు మహారౌద్రమ్ము. నావల్ల మీ
సంతాపమ్ము లణంగ రా దయిన నాశాసింతు వేదోక్తులన్. 84

నేనే పెంచిన రక్షకుం డతని నేనే సంపఁ గా రాద. యెం
దేనిం బెంచిన కాలకూట తరు నేనిం దానె ఖండింప లే
దే ! నాఁడాతఁడిదే వర మ్మడిగి సిద్ధిం బొందె. చల్లారె స
ద్దానన్ వాని జగ ద్వినాశన తపో దావాగ్ని సర్వస్వమున్ 85

యోధుం డెవ్వఁడు నోర్వఁడా పటు మహాయోధాతి యోధున్ జగ
ద్బాధా ధ్వంసక ధూర్జటి ప్రళయ రౌద్ర వ్యక్తిమ ద్బీజ ధా
రా ధౌరేయ మహావతార మొకఁడా రక్షః క్రుదా మాపక
ప్రాధాన్యా ద్భుతశక్తి యుక్తుఁడగు. మీరల్పొందు. సాధింపుఁడా ! 86

చూపుల్ మీటి తమస్సు దాఁటిన పరంజ్యోతిః ప్రకాశమ్ము కా
దా ! పారమ్య విహీన తైజస కళా ధావళ్య పుంజమ్ము త
ద్రూప వ్యాపృత రోదసీ గత లస ద్రోచి ర్మహైశ్వర్య ము
ద్దీపింపం గన లే, నెఱుంగ నది. నేనే కాదు వెన్నుండునున్. 87

వర్షాకాల సమీర మంబుదము నాహ్వానించు నట్లిందు నా
కర్షించుం గద, లోహదండము నయస్కాంత మ్మటుల్, దివ్య దు
ర్ధర్షోదార సమాధి మగ్నుఁడగు నుగ్ర స్వామినే పార్వతీ
హర్షోత్ఫుల్ల విలోచనా త్మరుచి వ ర్షాకార సౌందర్యముల్. 88

మసల కిద్ది వినాకరించిన మఱొక్క
యాశ లేదాయె; యత్నింపు డందు కొఱకు;
నన్ను జలమును వాని నా నాతి తక్క
నితరు లెవ్వరు మమ్ము భరింప లేర. 89

స్ఫటిక భాసి ముక్కంటి యొక్కటి సుతుండు
పౌఁజు దళవాయిగా వాని ప్రాణ మార్చి
చెఱ సుర పురంధ్రులకు జటల్ చిక్కుఁ తీసి
వీర్య సంపదతో విజృంభింప గలఁడు.” 90

ధాత యిట్లని తాఁ దిరోధాన మందె.
క్షణము పోరాద సంయమీశ్వరుల. కజుని
సెలవు శిరసావహించి లేచిరి; దిశాధి
నాథు లెల్లరు. గార్య సంధాన పరత. 91

ముజ్జగమ్ముల దొర లోక మోహనుఁడగు
పుష్ప ధన్వుని వే తలపోసికొనియె
తలఁచు కొంటయె తడవుగా దరిసె మరుఁడు
సకల లోకాల కది శుభ శకున మటవె. 92

అప్సరో భ్రూకుటి నతకరించెడి కోటి
తేటి శింజానమ్ము దీటు కొల్పె,
నెయ్యుని బుజమూని, తియ్యమామిడి మొగ్గ
లలరారు తూణీరఁ మందె కేలు,

రతి కంకణము లొత్తి రక్తి కట్టిన బాహు
దండమా నిల్వెత్తు ధనువు దాల్చె,
"కృష్ణకృష్ణా" యంచు రేకిసల్ తొడి రామ
చిలుకలు రణభేరి చిల్కరించె.
చంద్రసచివుఁడు జ్యోత్స్నతో సందడింప
పింపిసలు గూడి మలయాద్రి పిల్లగాలి
లోఁగించెను ఘుమఘుమ. తేలుకొనుచు
చెఱకువిల్కాఁడు తన దొర దరిసి మ్రొక్కె. 93

* * *

అటని రాజ్యమ్ములో నాదిత్య దేఁవుడే
యారోగ్యమునకు సర్వాధికారి.
ఒక చరాచర పరాయుః పేటికకును తా
ళమ్ము తాతయ్య కేలనె మెలంగె.
పట్టాభిషిక్తుఁడై పరిఢవిల్లును కదా !
కైవల్య మిడఁగ శ్రీకాంతుఁడొకఁడె.
ఆది భిషఁడె సమస్తైశ్వర్య సంధాన
సింహాసనమున నాసీనుఁడగుట.
మహి ఫలింపఁ బెత్తనదారు మబ్బు రౌతు
ప్రణయరసమను జిగురుతో రంగరించి
దంపతి పదార్థహార్ద మద్వైతపఱచు
నున్నతోద్యోగి ఆ సుమాయుధ మహాస్వి. 94

సేవ్యసేవకులు

"రా రమ్మా! లలనా కటాక్ష శిత నారాచాధిపా! నీ యధీ
కార ప్రాభవ తప్త కాంచన శలాకా రత్న సింహాసన
మ్మిద రంజిల్లెడి దిద్ది, నీకయి నిరీక్షించుచున్, అధిష్ఠించుమీ
మారా!" యంచు మహేంద్రుఁడాదరము ప్రేమన్ గ్రుచ్చి రెందరిన్. 95

దేవతల వైపు ప్రసరించు దృష్టి తిరిగి
వెసన దాటుగ దనవైపు విసరివైచు
వేయి కన్నుల సొగసు కుబ్బిన వచస్వి
పుష్పచాపుఁడు దొరఁగాంచి మోకరించి. 96

"ఓ లోకత్రయ పాలకా! కరుణ నాహూతుండనైనాను, నా
కీ లోకమ్ములలో నసాధ్య మను మాటే లేదు, కర్తవ్య వాం
ఛా లక్ష్యమ్మను గుర్తు దెచ్చికొని యాజ్ఞాపించి యాశీర్వచో
జాలమ్మం గురిపించి దాస మద దృష్టమ్ములఁ బండింపుడా? 97

ముల్లోకమ్ముల నెవ్వఁ డేనియుఁ సరే మున్ముందు నీ ముందు
జిల్లంగా వలెఁ బ్రాంజలించుకొని పుంజీభూత సౌందర్య రు
క్కల్లోలాయిత దీప్తిమై నెవతె ని న్నైసేయఁగా నెంతువో!
కొల్లంగొట్ట గలాడ నామెమతి, నాకుం జెప్పి దీవింపుఁడా. 98

భవ దుద్యోగము గోరి ఘోరముగఁ గ్రవ్యాదుం డెవండేని యీ
భువనాల్కాల్చు తపస్సుమై వెలిసెనా! మోమోట మేలొక్కొ! ఆ
చవుటిన్ వెంటనే నాఁచికోఁగలుగు పుష్ప మ్మొండు సంధింతు నే
లవముం గ్లేశము లేద నాకు, నవలా లావణ్య రాశీ పతిన్. 99

ధూర్తుఁ డెవ్వండు ముక్తుండు కాఁగోరెనా!
నష్టేటముంతు నా నరుని తపసు
శుక్ర శిష్యుండేని వక్రించెనా! తమి
నంగ లార్పంగఁజేయంగలాడ
దనకుఁ దానొచుఁ గ్రొత్తడి యైననున్ నిన్ను
గాఁగిలింపఁగఁ జేయఁగలఁడు వీఁడు
చుప్పనాతితనమ్ము చూలాలుగా నిన్ను
జూఁకించువానికి శోక మిడుదు.
హరహరా! యంచు నెంత మహా సమాధి
నిష్ఠమున్గు గరిష్ఠునిన్ భ్రష్టుఁజేతు,
ఒక మహాప్రవాహ మ్మేటి యొడ్డు నట్లు
గూల్తు నీకయి యెంత మ్ముంగోపినైన. 100

వజ్ర మొక మూలగా భద్రపఱుపు మయ్య
ఒక వసంతుఁడు తోడుగా నున్నఁ జాలు,
పూలతో రుద్రునేని బెంబేలు పఱుతు,
నితర యోధుల శక్తి లేక్కేమిఁ నాకు. 101

కంచుకౌపీన మేర్చి శరించు హరుని
కంట చిచ్చున్ననున్ సరే, కంఠమందు
హాలహల కీల లున్న సరే! లతాంగి
యమ్ము సంధించి నీ జాగిలమ్ము నేతు. 102

హరి జగన్మోహిని యై వెట్టె మీకింత
బోనమ్ము, నన్ను నమ్ముకొని గాదె,
వాణి గుబాళింపు లాను దేవయ్యకు
నాటకట్టును నా సహాయ మేది,

అతిలోక సౌందర్య మాని మహేశుఁడే
హరిఁ దగుల్కొంటి నా చెలువు కతన
నాఁడహల్యా దేవి నైగనిగ్యమ్ము మీ
రా స్వదించుటకు నే నాత్మ కాద,
హరి హర హిరణ్యగర్భుల కన్న మిన్న
యౌ బలిష్ఠుం డెవండు నిన్నదిమినాఁడు,
కైవసమ్ము వాఁడుత్తర క్షణము నీకు,
నాజ్ఞమై మూఁదలింపు మయ్యా! బిడౌజ! 103

అధిపతికి సేవకుల్ ప్రాణమైన నొడ్డి
యాపదల కడ్డుచోఁ జరితార్థులగుట
బంటులకు ముక్తి ప్రభుభక్తి పరతనుండు
ప్రభు మహాశయు ఋణము దీర్పంగ వశమె! 104

ఆజ్ఞ

"నిర్వక్రా ద్భుత శక్తి యుక్తుఁడవ. యేణీలోచనా పాంగ సా
త్సర్వజ్ఞుం డతి సాహసుండవును: విశ్వాసమ్ము నీయూర్పు. గం
ధర్వాదుల్ నను నీవిభుండనుచు స్తోత్రాల్ సేయ గర్వింతుఁ గిం
కుర్వాణీకృత శత్రుమండలునిన్ గుర్తించి నారీ సురల్. 105

జంభ జృంభణ దంభ సంరంభమార్చు
హాొయల దంభోళి, నీవు, నాకున్న సరకు.
మునుల దరి మొక్కవోవు దంభోళి ధార,
యెల్ల సాధింప నాకు నీవే శరమ్ము. 106

సాక్షా దష్ట దిగీశు లర్ధు లిట యాఛ్ఛాదైన్య సంతాపన
ప్రక్షుభ్య న్మతులై రి, కార్య మిది యావత్సృష్టి సంక్షేమ కృ
న్నిక్షేపమ్ము త్వ దేక సాధ్య మని వాణీజాని వాక్రుచ్చె. దా
ర్ఢ్యేక్షు స్ఫార కృషత్క మిమ్ము; తెగనూఱింతున్ ఘృతాచీ కటిన్. 107

సకల దేవత లిందు యాచకులు నీకు;
ముజ్జగమ్ముల దీకార్యమును; సరాళ
కుసుమ శర సాధ్యమున్; హింసగొడవ లేని
సమర విజయ మ్మిదెంత యాశ్చర్య మప్ప. 108

భక్తియు యుక్తియు రక్తియు
శక్తియు నాసక్తి నీ కసాధారణముల్
ముక్తిప్రమదా మధు సం
సిక్తులు నీ మిత్రు లనుచు చెల్లు తెఱుఁగుదున్. 109

పూ లకోరిలు ముక్కంటి మోహరించి
పార్వతీ దాసునిగ మార్ప వలయు నిపుడు
పార్వతీ పరమేశ్వర ప్రణయఫలము
రాక్షసా ధ్యక్ష సర్వ మారణ చణమ్ము. 110

పనులు సాధింప నన్నించు వాఁడ వనుచు
నీ పస నెఱుంగుదును. కాననే స్మరించి
నాఁడనిన్. భూమి మోయుచుంటను గ్రహించి
శేషునే తల్పముగ హరి చీరి నాఁడు. 111

శివుని నైనను లొంగ దీసెద నటంచు
చెప్పనేచెప్పి తిది మాకు గొప్ప శుభము.
రక్కసుల కక్కసమ్ము తీర్పంగ సురలు
గుప్వకరికౌని నిను కోరుకొంట యిదియ 112

పూల బాణాల శిఖిశిఖా కీల లందు
పరసమాధి శిలాయిత హరమనస్సు
వెన్నపూసగఁ గరఁగించివేసి దాన
పడయవలె మాకుఁ జిచ్చుఁబి పిడుగు నొకఁడు. 113

"హర పూజా రతి సర్వమంగళ యవశ్యాయాద్రిపై నున్న దా
తరుణీరత్నము తక్క వేఱొకతె లేదయ్యెం ద్రిలోకాన నా
హరబీజమ్ము వహింపఁగాఁ దగిన" దంచా స్రష్ట వాక్రుచ్చె; వే
గిరమే విల్లు పరిష్కరింపు; మిది నీకే చెల్లు సాధింపఁగన్. 114

ఇది గిరిజా తపస్విని వహించెడు కార్యమ. యైనగాని నీ
పదును వినా, యసాధ్యము నభావ్యము సుమ్మిది నిశ్చయమ్ముగా.
ఉదకము లేక బీజ మొకఁ డున్ననె యంకుర ముద్భవిల్లునా!
మదన! యెడంద కేల యనుమానము కేగిర మేగి రమ్మిఁకన్. 115

అనలునకు సాయ మొనరింప ననిల దేవు
నెవ్వ రడ్డేనియున్ హెచ్చరింప వలెనె
ఒక్క రెవ్వరు బతిమాల కుండఁగానె
అల వసంతుఁడు నీకు సహాయుఁ" డనఁగఁ. 116

"చిత్తము చిత్త"మంచు దన చిత్తముతో శిరసావహించి యె
త్తి "మహాప్రసాదము సరే" సెలవంచు ప్రయాణమౌ వెసన్
హత్తిన ప్రేమ హెచ్చరికకై తెలి యేన్గును తట్టునట్టి కే
లెత్తి చపేట మార్చె హరి. యామరు వీఁపున బుజ్జవమ్ముగా. 117

మఘవ దమోఘ వాక్యములు మై మదపింపఁగ నాతఁడిచ్చు సా
రఘ చషకమ్ము నందుకొని త్రాగె సతం డొక రెండు గ్రుక్క లా
జఘనవతీ లలామల పసందు వసంతుని సోయగమ్ము మే
టి ఘుమఘుమల్ వెలార్చెను 'పటీర కుటీరము లో' మిటారముల్. 118

"చచ్చిననున్ సరే" యని వసంతుఁడు ప్రాణసఖుండు తోడుగా
నెచ్చెలి గుండెలో నెదియొ నెవ్వగ బ్రుంగుడు బెంగటిల్లి న
ట్లుచ్చిన బడ్డయట్లు రతియుం బయస మ్మయి కూడ ర్యాగ నా
చిచ్చుఱకంటి తాపు దరిఁ జేరె; రతీశుఁ డధిజ్య టంకృతిన్. 119

సమాశ్రయము

తపమునకు దారుణారి. కందర్ప దర్ప
సర్వ సాధకుఁడైన వసంతరాజు
మలయ వాయువు చెలిమిమైఁ బులకరించి
విశ్వరూప ముబ్బించి యావిర్భవించె. 120

స్త్రీపాద తాడనమే లేక పుష్పించె
నల యశోకము మొదలంట విరిసి
నెలవంక మోదుగుల్ చెలఁగెఁ గట్టెఱ్ఱఁగా
లతకన్నియల నఖ క్షతము లట్లు

బ్రహ్మఁ దిట్టించు నిర్గంధమ్ములై కొండ
గోఁగులు నెఱ్ఱ రంగుల నటించె
తేటి కాటుకఁ దీర్చెః తిలకాన దిద్దెఁ గి
సాల యోష్ఠమును వసంతి లక్ష్మి
చిగురుటాకు తెక్కలు నిగనిగలు గురియ
పూలశరములతో మావి డాలువాతె
చెఱకువిల్కాని పేరందుఁ జెక్కినట్లు
బంధ రాశరముల్ విజృంభణము సలిపె. 121

పుష్పొడి పడి కన్ను విప్పకే పెంటితో
నెదురు గాలికిఁ బరువెత్తె లేడి
చిగురుమామిడి జీర శ్రీ కోకిలయ్యచేఁ
బొలయల్కకత్తెలఁ బిలిచె మరుఁడు
సిద్ధ నవోఢల చెక్కుటద్దాలపై
మకరికా లతలు చెమర్పఁ దొడఁగె
పువ్వులఁ జిఱుగాలి, నవ్వి సయ్యాటించి
యివమేది దెసల సర్తింపఁ దొడఁగె
పనస పుష్పాల ఘుమఘుమల్ పల్లవించి
రసిక రసనల నగలించి యెసక మెసఁగె
ఇటు హఠాత్సిద్ధమై విరాజిల్లు చుండ
వెలయు విడ్డూరముల బుషుల్ వెఱఁగు పడిరి 122

కలఁకంబాఱెడు నెమ్మనమ్ములను జిక్కం బట్టు కొన్నారెటో
బలవంతమ్ముగ శంకరాశ్రమ మునుల్; భార్యా ద్వితీయుండుగా
లలనాచాపుఁ డధిజ్య ధన్వుఁడయి, చేరంగానె స్త్రీపుంస జా
తుల కన్యోన్యము ప్రేమ బైటపడి హద్దుల్ మీఱ సాఁగెన్ వనిన్.123

విజయమంగళరగడ

కొదమతేటి త్రాగసాఁగె, కోమలాంగి తోడగూడి
కొని సుధా మరంద మింత కుసుమ పాత్రమందు వ్రాలి,
కొదరి లేడి తన నెఱంత గోఁకసాఁగె ప్రేమ రెచ్చి
కొమ్ముకొసలు తగులఁగానె కొమ్మ కన్ను కొసలు వ్రాలె,
సొగసి యేన్గు గున్న యొకతె సోలి ప్రాణ పతికిఁ దమ్మి
సుమము ఘుమఘుమించు నీరు జోగియిచ్చెఁ బుక్కిలించి
సగము కొఱికి మగువ కొఱకు సరసమైన తమ్మితూఁడు
చక్రవాక మొక్కఁడిచ్చి సంతసింపఁ జేసి మించె. 124

లయగ్రాహి

కమ్మనగు గానము ర సమ్మునకు మైమఱచి
బొమ్మచెలు వ మ్మగుచుఁ గిమ్మనక వించున్
సొమ్మసిలి చెమ్మటలు చిమ్మి శిధి లమ్మయిన
యమ్మకరి కా లతలు గ్రమ్ముకొనఁగా మ
ద్యమ్ము తెగఁ ద్రాగగను బొమ్మలు నటించు దన
కొమ్మకొక కింపురుషుఁ డమ్మ బలు సుద్దుల్
రమ్మనుచు ముద్దులిడి పొమ్మనుచు నవ్వులిడి
యమ్మగువ గువ్వసుర తమ్మునకు లాగన్. 125

కమల విలసితము

సొగసగు గుచములు సుమముల గుత్తుల్
చిగురులు పెదవులు చెలిమిని గుల్కన్
మగువలు లతికలు మరులిడు చెట్లన్
బుగబుగఁ గవుఁగిటఁ బొదువఁగ సాగెన్ 126

స్రగ్విణి

అచ్చరల్ గానముల్ హాసముల్ విన్ననున్
చిచ్చుక న్నిష్ఠకే చేటు లే దింతయున్
అచ్చమౌ బుద్ధి కే యంత విఘ్నమ్ములున్
మచ్చు మాయింపఁగా నాఁచికో లే వెటన్ 127

మత్తకోకిలము

సందికేశుఁడు తర్జనిం దస నాసపై నిడి డా కర
మ్మందు బంగరు బెత్త మూఁపుచు నా లతా గృహ దేహళిన్
క్రిందు గుమ్మము నెక్కి శంకర కింకరాళి గణమ్ములన్
ముందు వెచ్చఁగ హెచ్చరించుచు పొంగ వద్దన సాఁగెడిన్. 128

సరసిజము

నందీశానుం డుం దసకేలన్
నసుపుల నణఁపఁగ నమితుల యగుచున్
వందారుల్గా సందఱు భృత్యుల్
భయపడి గజగజ వణఁకిరి వనిలో
అందందే నిం దిందిర వృక్షా
లరచెడి పులుఁగులు నణఁగెను త్రుటిలో
క్రందుల్ సందుల్ చిందుల జంతుల్
కదలక శమముగ కలుదుగ మెలఁగెన్ 129

నందీశ్వర శాసనమున
నిందిందిర పక్షి జంతు వృక్షాదికముల్
చిందుల్ చెందవు. క్రందుల్
పొందవు. వన మెల్ల నొక్క బొమ్మగ మాఱెన్. 130

స్వాగతము

అందఱున్ పయన మందున శుక్రున్
ముందు పెట్టుకొని పోని విధానన్
సుందరీ నిశిత శూలుఁడు ముందా
నంది దృష్టిఁబడ నాశన మెంచెన్ 131

నందియాన నిఱు సందుల ప్రక్కన్
పొంది క్రందు సురపొన్నల లోసన్,
ఇందు శేఖరు వసించిన తావున్
చెందె నందిని నిషేధము సేఁతన్. 132

ఉత్సాహ

రే వెలుంగు తాల్చు పుండరీక చర్మ పీఠికన్
చావు బార నున్న పుష్ప సాయకునకు నా దెసన్
దేవదారు మొదట నరుగు దిమ్మపై మహాతప
శ్శ్రీ విభాసి మూఁడు కనుల సిద్ధుఁడై కనంబడెన్. 133

గీసి నట్లు నిల్పెఁ దనువు పెద్ద విచ్చు పద్మమున్
వేసి నట్లు తొడలమధ్య విప్పెఁ గేలుదోయి వీ
రాసనమున నంసయుగము నదిమి నప్పి ధ్యానమున్
చేసికొనుచు నీలగళుఁడు చేవమైఁ గనంబడెన్. 134

పంచచామరము

జటా కలాపమున్ ముడించె సర్పరాజుతో నట
న్నటః జ్జపాక్ష మాల చెవికి నప్పె రెండు పేట లా
కుటీర మందు కంఠకాంతి గ్రుచ్చుకొన్న తెమ్మెరల్
పటాణిచర్మ మూని వహ్నిఫాలుఁడే కనంబడెన్. 135

మంజుభాషిణి

తన ప్రాణ మెల్ల జడతన్ ముడుంగఁగా
చిను కేమి లేని ఘనులెన్నుతో, సలల్
కనరాని వార్ధివలె, గాలిలేని తా
వునఁ గాఁగడాకు సరి మోక్ష రాజటన్. 1:6

మంగళమహాశ్రీ

మొక్కలము మెక్కినవి, ముక్కలయి కిక్కురని
పొక్కనివి భ్రూకుటి మయమ్ముల్
దిక్కులకు రెక్కొనవు, దీధితికిఁ జిక్కనివి,
తెక్కుగల యుక్కుగను గ్రుడ్లన్,
దృక్కులవి ముక్కుకొన కెక్కినవి, చక్కనివి
యెక్కటివి లక్కిమికి నిక్కల్,
స్రుక్కుఁ గను ఠెక్కలవి సొక్కినవి, జక్కవల
చుక్కెదురు దారి కపు డచ్చోఁ. 137

భాస్కరవిలసితము

ఆ ముని తపమున కచ్చెరు వౌన,
ట్లంబర మగిలెడి సెగ లుదయించెన్
తామర నవకపు దారము కంటెన్
సన్నని నునుపగు తల నెలవంకన్
ప్రాముచుఁ గమలజు రంధ్రము వెంటన్
పైఁబడి యది నెలసిరి వడలిన్
కాముని కనుగవ బడ్డవి యిట్లా
ఖండపరశు నెఱి తపమున మంటల్. 138

ఉత్సాహ

తనువు లోని నవక మాఁచి దారి పూడ్చి సిద్ధుఁడై
మనసు నెల్ల హృదయ పీఠి మల్చుచున్ సమాధి మై
తనది నేసికొనుచు శాశ్వతమ్ముగా సుఖించు నా
తనకులోని తన్నుగాంచు ధన్యుఁడే కనంబడెన్. 139

ఆరు బూరు మంచు నాలీఢపాదుఁడై
పూలనారి కర్ణమునకు లాగి,
అలరువిల్తుఁడా "త్రియంబక" స్వామిని
చేరినాఁడు చావు జేసఁ గలఁడు. 140

మనసుతోననైన మానసింపఁగ వీలు
గాని ఫాలనేత్రు నాని చూచె.
సరము పట్టువీడి కర ధను శ్శరములు
జాఱుటెఱుఁగఁ డయ్యె చక్కనయ్య. 141

అంగజాస్త్రము

తీవియు చేవల్ డీల్పుడు తా నా
వీవన యో నా వెల్గు నవోషన్
సావాసుల్ సఖి జాడ నుండ స
ద్భావం జూచెను బర్వతాత్మజన్. 142

పూవు లశోకాల్ ముగ్గిన కెంపుల్
వావిలి ముక్తా ప్రాభవ భూషల్
కోవల్ బంగరు కొండగోఁగులన్
దేవిన్ జూచెను తియ్య బాణముల్. 143

కొంచెము వంచెన్ కొమ్మగుబ్బచ్ఛాల్
సంచు "గులాబీ" శాటిధరించెన్
అంచుల్ మించినదై పువుగుత్తుల్
వంచన్ సాఁగెడి వల్లిని చూచెన్. 144

శ్రీరమణము

ఇంచుశరుండా యింకొక మౌర్విన్
పొంచిక దాఁచిన పోలిక తోఁపన్
మించుఁ బిఱుందుల మే బవడంపుం
గాం చెగయించెడి గౌరిని గాంచెన్. 145

క్రౌంచపదము

విచ్చిన పద్మాల్ గ్రుచ్చిన యూర్పుల్
పెనురతి బెనుపఁగ, బిరబిర తేటుల్
మచ్చిక దొండన్ మెచ్చని కెంపై
మలఁచిన పెదవిని మఱిమఱి వ్రాలన్
అచ్చలమై మే ల్పచ్చని కేలన్
హరువగు గమలము నటునిటు లూఁపన్
హెచ్చు బెడంగుల్ హెచ్చిలఁ జూచెన్
గిరగిర కనుఁగవ హిమగిరి కన్యన్. 146

మణిగణనికరము

రతికిని బిడియము ప్రతిలవ మొలయన్
అతి లలితత నవయవముల మెఱయన్
కుతుకిత గనుఁగొని కుసుమ శరుఁడు నా
జిత సకలుని శివుఁ జెనఁకఁగ దొడఁగెన్. 147

పూఁబోఁడి చేరు కొన్నది
కాఁబోయెడి ప్రాణనాథు గడపను శివుఁడున్
లోఁబడు నాత్మ జ్యోతిని
లోఁబఱచుక చూచి యోగరూఢత లేచెన్. 148

మెల్లగ పంచ ప్రాణాల్
వేల్ల ద్గతి సడల విప్పె వీరాసన మా
తెల్లదొర శేష పడగలు
నిల్లిగ్గులు వాఱి భూమి నెటులో మోసెన్. 149

మనవి నేసెను నంది నమస్కరించి
"ప్రభుని సేవించుకొన గౌరి వచ్చిన"దని
ప్రభుని సమ్మతి గనుబొమ్మ వలన నెఱిఁగి
నందికేశుఁ డాపెను దొరముందు నిలిపె. 150

జోహారుల్ కయిసేయుచున్ చివురు విచ్చుం బూల గుత్తుల్ సఖుల్
మాహేశానుని పాద మూలముల జల్లం జొచ్చి రత్యాదృతిన్
సౌహిత్యమ్మన గౌరి, ముంగురులలో జాల్వారు బంగారు పూల్,
సాహిత్యమ్మన గర్ణ పల్లవములున్ జాఱంగ మోఁకారిల్లెన్. 151

హరుఁ "డనన్య భాజం పతి మాప్నుహి" యని
సర్వమంగళ కాశీస్సు నిర్వచించె.
వెలయుఁగాదె మహానుభావుల వచస్సు
లెట్టి గండమ్ములను కటాఱించి యైన. 152

శ్రీకమనీయలసద్దివ్యకారా! విబుధ కవి కులాలంకార
ప్రాకట చిరాయు రారోగ్యాకల నా వశవిభావ! హనుమా! జేజే! 153

పరాభూతపాంస్ని

ద్వితీయాశ్వాసము

శ్రీ కల్యాణాస్పద బాహూ! కైవల్యేశ! వాఙ్మయోద్ధారకులన్
సాఁకుచుఁ దేజుం గూర్చెడి; లోకారాధ్యా మహేశ్వరుని గారామా! 1

చిలుక పటాణి రౌ తదను చేరిక జీరుచు చిచ్చుదూఁకు నా
శలభము వోలె గౌరిదెస జాపిన దృష్టికిఁ జంద్రమౌళి, చూ
డ్కులు గుఱిచేసి విల్లుదెసఁ బొంచి గుణమ్మును సాఁగదీసి ని
ష్ఠలబడి మాటిమాటికిని టంకృతి సేయఁదొడంగె తేఁకువన్. 2

మెల్లఁగ నెబ్బడా ల్కురము మీఁదికి మేవడి సాఁచి భక్తి నా
తల్లి సురాపగన్ వెలయు తామరపూసల తావళమ్ము నా
తెల్ల వటారిదేవు గుఱితించి సమర్పణసేసె; నెండ శో
షిల్లి పసందుగా తళతళించెడి మాలికమీఁది మక్కువన్. 3

పదయత స్వీకరించుటకు శంక రుఁడా వలకేలు సాఁపఁగా
“నద నదియే” యటంచు గుణమందు లగింపఁగ మోహనాస్త్రమున్
మదనుఁడు పైకి లాగి కొనినాఁడు నిషంగమునుండి యిప్పుడా
పదును నతిక్రమింప మఱి వమ్మగునో సకల ప్రయత్నముల్. 4

హరుఁడౌ గావుత చందమామ గను దుగ్ధాబ్ధిన్ విడంబించుచున్
గెరటాల్ కేకిసలాడ ధైర్యరమ లోఁ గించిత్తు లోపింప నా
సరసీజానన దొండపండుపెదవిన్ సౌందర్య వారాశి మో
ము రమం బ్రేముడిఁ బుల్కుఁబుల్కురని యామోదింపసాగెన్ దమిన్.5

పులుకుంబుల్కునఁ జంద్రమౌళి తనమోముంజూడ గుర్తించి సి
గ్గిలి రోమాంచితయై జగాకడిమి ర గ్రేఖల్ పిసాళించు మం

గళ దేవీ సువిలాస నేత్రములఁ గంగారెత్తి యాకేకరో
త్కళికల్ చిమ్ముచు మోము నడ్డముగఁ జొక్కంబ్రదిప్పె సింగారియై. 6

పులకాంకూరిత గాత్రుఁడై లలన చూపుం గోపు తూపుల్ ప్రసా
రిలి శృంగారిత భావముల్ పఱుప సర్వేశానుఁ డాలోననే
కలఁతం బాటిన యింద్రియ క్రియలు చిక్కంబట్టు కొన్నాఁడెటో
బలవంతమ్మన నా జితేంద్రియుఁ డటన్ స్వాధీనుఁడై మేల్కొనెన్. 7

ఈ ఘోరమ్మన కేమిహేతు వని యిందేలా ! మదంటస్సు కీ
వ్యాఘాతమ్మని ఫాలనేత్రుఁడట ది గ్భాగాల్ సమీక్షించుడున్,
ద్రాఘిష్ఠ ప్రణయార్భటిన్ కుసుమ నారాచమ్ము సంధించి వే
వ్యాఘాతింపఁగ నున్న యాత్మభవు రూప మ్మానె జొంపమ్ములన్. 8

కుడి యపాంగము మీఱి సాఁగునది ముష్టి,
యెడమకా ల్వంచినాఁడు కుంచించె బుజము
ఇషుధను వోరఁగా మందలించినాఁడ
యెన్ని గుండెలు కలవో ధర్షింప హరుని, 9

ఆమని మిటారముల దణాయండు లతిక
లింపు సొంపారు సురపొన్న జొంపములకు
మధ్య జిక్కెను చుఱచుఱ మంట లెగయ
నాత్మభవుఁ మాడ్చె శ్రీపరమాత్మ; హరుఁడు. 10

సాచీకారిత భంగిత భ్రువుని యాస్య క్షోణి దుర్ప్రేక్ష్యుఁడై
రోచిష్కేశుఁడు నాశుశుక్షణి జ్వల ద్రుద్రాక్షి నుద్భూతుఁడై
లేచెన్ మ్రింగెను మార మండలిత శారీరమ్ము వాచాలురై
ఖే చారుల్ బతిమాలు చుండగనె సంక్షేపించె భస్మమ్ముగా. 11

గరళకంఠుఁడు సెగలు గ్రక్కఁగ నపుడె
కంటిమంటి "పడీపడ"గానె మరుఁడు
మాడి నీఱయ్యె మరుని పూఁబోఁడి వగపు
తట్టుకొనలేక మూర్ఛిల్లి బిట్టు బిగిసె. 12

గుండె పగిలి చైతన్యము కొయ్యబాఱి
మూర్ఛ కప్పడు; నుపకారముగ సుఖించె
భర్త నుసియగు దృశ్య మాహామ కంటఁ
బడఁగనే లేద, కడు పతివ్రత కతాన. 13

పిడుగు భూజమ్ముపై వలె బడి శివుండు
తపము జెఱచిన యోధు దగ్ధ మ్మొనర్చె;
స్త్రీ యెడాటము తపము భంజించు ననుచు
సేవకులతోడ సంతర్ధి సెందె ఝడితి. 14

తండ్రి యభిలాష తనదు సౌందర్యరాశి
విఫల మౌటయు నిది తన పెద్ద చెలుల
యెదుట జరుగుట మిగుల లజ్జించు గౌరి
తెల్లవోవుచు దానింటి తెన్నుఁబట్టె. 15

మృడుని యార్భాటమున జాల జడిసి బిక్కు
బిక్కు రంచు కనుల్మూసి పొక్కి పొక్కి
కనికరింపఁగ దగి జాలి గన్న కూఁతు
నెత్తుకొని వచ్చె; పిత తూటి నేస్గు వోలె. 16

మరుఁడు నుసి రూపముగ త్రుటి మారి నాఁడు
హరుఁడు గణములతో మాయ మయ్యె నెటకొ
ఇంతి జనకుని తోడఁ బుట్టింటి కేఁగ
నెంచెను వసంతుఁ డేమయ్యె నే నెఱుంగ, 17

రతివైక్లబ్యము

దిక్కుమాలిన దిట రతిదేవి ఒరగి
లేవనే లేద, యట నొంటరిగనె విద్రిచి
అడుగు పడకుండె ముందున కద్రిపతికి
పెద్దవాఁ డాతఁ డొక ఆడుబిడ్డ తండ్రి. 18

భావనాకాశ మందున భావునకు
శీత భానుఁడు తిగ్మ రశ్మియును సమమె
సుకము దుఃఖము సుకవి తూచుకొనుపట్ల,
ముల్లును లవంత నేవైపు మ్రొగ్గనీఁడు, 19

ద్విపద.

ఓ జీవితేశ్వరా ! ఓ రతినాథ !
పూ లకోరీ దొరా మోహనా కార !
సోయగాండ్రకు నీదు సుకుమార తనువె
యుపమింపఁ దగినట్టి యొయ్యారి సరుకు.
అతిలోకమైన యా యందాల నిధియు
భస్మ మయ్యెను తెప్పపాటులో నిట్లు,
గుండె బ్రద్దలు గాక కూర్చుంటి నేల
ఉవిదల హృదయమ్ము లుక్కు రా లేమొ ! 20

హా ! రతి దీపమా ! ఆఱిపోయితివ !
హారతి నీకెవ్వ రందింతు రచట !
చిటికెలో నా మైత్రి చించి చెండాడి
దిక్కు నీవే యైన తెఱవ నన్నేచట
స్రుక్కు మంచే దారి చూచు కొన్నావు ? 21

గట్టు కొట్టిన పెద్ద కట్టేటి రయము
కొట్టెడి పద్మమ్ము గొడవ నాకిచ్చి
యెటు పాఱిపోతి వోయీ! ప్రాణనాథ!
థావాలలో గాని పనులలో గాని
యే కోశమున భేద మింతేని లేక
మనలోన మనమైన మన నన్ను నింత
యేడ్చు చున్నను చూడ నీవేమి! యెంత
అంకె వేసిన గాన రావేమి! నాథ! 22

ఒకనాఁట ని కొక్క యువిద పే రెత్తి
న న్నేడిపింపఁగా నను బిల్చి తపుడు
మొలనూలి దారమ్ము ముప్పేట నిన్ను
కట్టి పెట్టితి జ్ఞాప కమ్మౌనె నాఁడు
కర్ణమ్ములో సల్లకల్వతో నిన్ను
కొట్ట పుప్పొడి రేఁగి కొలికిలో డూటి
చిట్టుము ఱ్ఱుయితి వా చెలిమి గుర్తున్నె
ఆ గుర్తు లీ జ్ఞప్తు లన్ని నా కిటులు
కొంప ముంచిన వేమొ కుసుమాతియోధ! 23

ఎల్లప్డు నీలోన నేయుందు నంచు
ముద్దులాడుట లెల్ల మొగ మిచ్చకములె!
కానిచో నీవిట్లు కాలి పోవంగ
చెలఁగు నేరతి చెక్కు చెదర యిట్లు. 24

నేను నీ బాట నీ నీడ నే కాన
పరలోకమున కిదే వత్తునే కాని

నిను నమ్ముకొన్న ప్రాణి సహస్ర సుఖము
విధి యొకేసారిగా పిలుకుమార్చె నిటె.
ప్రియలోకమును నిటుల్ విధి కన్నుమొఱఁగె
భవ దధీనముగదా ! ప్రాణి లోకమ్ము. 25

పురిని రే యిఱుములఁ బరవశలను నింక
నే సామి ప్రియుల కందింపఁ గలఁడు
కన్నెఱ్ఱ గిరగిరల్ స్ఖలితోక్తులును టూలు
తరుణుల కేల మద్యమ్ము లింక
చెలి దుర్భరపుఁ జావు తెలిసి తా వ్యర్థమం
చింక గ్రుంగుచు నెల యెట్లు వెళ్లు
నెవనిదో యిఁకఁ బచ్చ నెఱ్ఱని తొడిమలఁ
గోవెలయ్య నుతించు మావి యలుఁగు.
వింటి నారిగ బలుమాఱు పేరు గన్న
తేటి కూటువ ఝుంకృతి దీటుకొల్పి
న న్ననుసరించి యేమ్చు చున్నట్టు లదిగో !
రొద మొదల్పెట్టె స్వరము తొట్రుపడ! నాథ ! 26

ముద్దు లొలికించు మఱియొక బొంది పొంది
ప్రౌఢభాషల సహజ విద్వాంసురాలు
కోకిలమ్మను మనమధ్య గూడుకట్టి
ఆమతించుమి సురత దూత్యా ధికృతికి 27

ద్విపద

సాష్టాంగముగ నన్ను యాచించుటలును
నవయవాల్ గరుపాఱు నంకపాళులును
పురుషాయితమ్ములు ప్రౌఢ బంధాలు

సురత రహస్యాలు చూడ్కి వీడవుర;
స్మృతిదట్టి మురిపించి యేడ్పించు సతము. 28

రతిపండితా! నన్ను లాలించి యపుడె
ఘ్రాణోత్సవమ్ముగాఁ గనువిందు సేయ
నామని కుసుమమ్ము లన్నిన్ని విలిచి
స్వయముగాఁ బ్రత్యంగ సౌందర్య మొలయ
"ముస్తాబు" చేయుదే మొనగాఁడ వౌర! 29

చేతులారఁగ నీవు చేసిన దెల్ల
లవ మేని చెదరక రాజిల్లుఁ గాని
నిగనిగల్ మెఱపించు నీరూపు మాత్ర
నీరూప మయ్యె నే నింగి పుట్టినదొ! 30

పరమ పాపిష్ఠులై స్వార్థమ్ము నింప
వేల్పులు తెకతేర బిల్పింప నాకు
పారాణి దిద్దు చా పని పూర్తి గాక
గబగబ పర్వితే కంగారు పడుచు;

వేవేగ రమ్మోయి ప్రియ! వచ్చి యెడమ
పాదమ్మునకుఁ బూర్తి పారాణి యిడుము.
నేను రా నందువా! నీ చిచ్చుబాట
తురతుర వచ్చి నీ తొడ నెక్కి యుందు. 31

నెఱజాణ లచ్చరల్ నేత్రాలు చాపి
బిరబిర బుట్టలోఁ బెట్టి కొందు రట
వలపన్ని యుచ్చులోఁ బడవేతు రంట
మచ్చు మందిచ్చి నిన్ మరలించు లోన
నాకు నేనై వచ్చి ననముద్దు లిడుదు. 32

వత్తువేమో యంచు భ్రమ సాఁగి యింక
రావంచు నే వచ్చి వ్రాలు నంతటనె
"సాధ్వియౌ రతిదేవి క్షణము ప్రాణేశు
పతిదేవు విడిచి తా బ్రదికిన" దంచు
నెఱనింద యొకటినా నెత్తెక్కె నింక. 33

జీవమ్ము విడువఁగాఁ జిచ్చు వెంటాడి
శవమును బుగ్గిగాఁ జంపి కాల్చినది
తుది యలంకారమ్ము తొడిమ పూవేసి
పరలోక మేఁగు నా ప్రాణేశ్వరునకు
నలరించు కొను పెట్టు లయ్యొ రతీశ! 34

జ్యా సుట్టి బాణమ్ము సాఁగించి విల్లు
తోడ బెట్టి చిఱునవ్వు తోఁడ వసంతు
గుసగుసల్ కొసరించు కొంచుఁ గ్రీఁగంట
సాఁగి నన్నూతుల్! స్మరియించు కొందు. 35

పోయెను జీవమ్ము పోయె శవమ్ము
మన గాథనే చిచ్చు మండింప లేద!
కథలకు నేనుంటి కథలు నాకుండె
నీపైని కథల కిం కెవ్వరో నాథ; 36

మనసార ప్రేమించి మదిఁగొన్న సఖుఁడు
వింటికై పచ్చని విచ్చుఁబువ్వులను
సృష్టించి పతి కిచ్చు చెలికాఁ డతండు
నెందేఁగె; గాన రాఁడే వసంతుండు
పరమ కోపాంధుఁడీ ఫాలాక్షుఁ డిచట
మా వసంతుని గూడ మాడ్చలేదు కద! 37

గొల్లుగొల్లున రతి యిట్లు కుళ్ళి యేడ్వ
నా వసంతుఁడు విని హృదయమ్ము సందు
విసపు బాణాలు గ్రుచ్చిన విధము కుమిలి
ఊఱడింపఁగ వచ్చి నిల్చుండె నెదుట. 38

అతని గనినంతనే హృదయమ్ము పగుల
వలవలని యేడ్చె గుండెలు బాదుకొనుచు,
స్వజన మెదురైన దుఃఖ ప్రవాహ మిటులు
పొరలి వచ్చును తల్పులు తెఱచి నట్లు. 39

ద్విపద. "ఓ వసంతా! చూడు మో ప్రాణమిత్ర!
గుమిగూడినను నెంత కొంప మున్గినదొ!
పుష్పబాణుని మేను పొడిపొడి యయ్యె
శ్రీ రతి హృదయమ్ము చీఁకురించినది.
పావుర మ్మలరించు పలురంగు లెత్తి
ఎగిరి పోవుచు నుండెనే గాలి ధూళి
ప్రాణమిత్రుని కంటివా! తుదిసారి"
"కలిమి కల్కిందేల్చు గారాల బిడ్డ! 40
పురుషోత్తముం డెత్తి ముద్దాడు కుఱ్ఱ,
పృథివిలో భార్యపై ప్రేమ చంచలము
నెఱమిత్రు ప్రేమమ్ము నిత్యమ్ము కాన
ప్రాణమిత్రుం డిదే వచ్చె నీ కొఱకు,
దర్శన మిమ్మునాథా! వాని కేసి. 41

తామరదారమ్మె ధనువు సూత్రముగ
పువ్వుల కీలాలె పోటు ముల్కులుగ
ముజ్జగమ్ములు నీకు మోఁకరిల్లుటకు
హేతువు సహచరుం డీ వసంతుండె!

ఇతని నేనియు జూడ నిమ్మోయి నిన్ను
ఇతనికి దర్శన మీఁకుంట తగదు" 42

"గాలిలో దీపమ్ముగా నాఱిపోయె,
రాఁడు సఖుండింక రాలేఁడు కాని
సహింపరాని విషాదమ్ము పొగం
మాడిన పత్తినై మసుదునో యింక. 43

విధి పచ్చనేఁడింటు, బ్రియుఁ జంపినాఁడు
ప్రియుఁడును ప్రియురాలు వెరసి యొక్కటియు
సగము చంపఁ గొలంత సావదా ! యింక
ఆధార మని నమ్మి నట్టి వృక్షమ్ము
భద్ర గజమ్మొండు పడగొట్టి నపుడు
ప్రాఁకిన తీఁగమాత్రము రాలిపోదె ! 44

పాదాలు పట్టుక ప్రార్థింతు నిన్ను
దిక్కులేదు; దింక నేదియు లేదు నాకు,
నీవొక్క సుట్టమే నిలిచినా వింక,
ఉపకరింపుమి యున్న యొక బంధు వగుట.
చిచ్చు కాల్చిన భర్త చెంత సేవింప
చిచ్చు బాటనె నన్ను చెలికి పంపు" మని. 45

నిశ్శ్రేయస శ్రేయసి
స శ్రోత్రియ మైన బ్రతుకు నా కేల యటం
చాశ్రయభోక్తను దుందుచు
నాశ్రమముం జూచ శ్రమమునహోవడిఁ బెంపన. 46

"చందిరు తోడిదే శార్వరీ దేవి
మేఘుని తోడిదే మెఱపు నాశనము,

పెనిమిటి తోడిదే పెండ్లాము బ్రతుకు
అవివేకులును నైత మరసినా రిద్ది. 47

అందమ్ము లొలయించు ప్రాణేశు బుగ్గఁ
బొరలి బూడిద వన్నె పొక్కి వెక్కించి
పైఁట పిట్టలతోడ ప్రభ లీసు మేన
చితి మధ్య దూఁకుచే నేమమ్ము నారు,
పల్లవమ్ముల నెట్టి పాన్పు మెత్తనిది,
హంసతూలిక తల్ప మగుఁ జిచ్చు హాయి. 48

పతితూలి గతిమాలి బతిమాలు కొందు
పలుమాఱు ప్రణమిల్లి ప్రార్థింతు నిన్ను
వేమాఱు మాకు నీవే కదా పూఁ
పాన్పు సృష్టించెడి పరమ బంధుఁడవు,
వెచ్చని చిచ్చులో విసము పూరించి
నేఁడొక పాన్పట్టె నిర్మించు మయ్య : 49

చితిపేర్చి నన్నందు చేర్చి వెన్వెంట
మలయ వాయువు వీచి మండింతు గాక,
నిముస మేనియు నొంటి నిలువ లేఁ డతఁడు
రతిభర్త రతిలేక బ్రతుక లేడిపుఁడు
ఎఱుఁగుదువే కదో యీ రహస్యమ్ము. 50

నీటితో నంజలి నించి ప్రేమార
నిర్వుర కొక్కటే యిచ్చు కొ మ్మయ్య !
కలిసి యొకేసారిగా మేము త్రాగి
సరస మాడుదు మద్ది సఖునకు సుఖము. 51

పిండమ్ము పెట్టెడి వేళ గుర్తించి
మావి పూఁజషకమ్ము మా కిమ్ము మిత్ర!
మన చెలికాని కా మావి పువ్వనిన
నుడిరాని గుటకల నోరూరు గాదె" 52

అనుచు మతిమాసి నిశ్వాస లణఁగి పణఁగ
నగ్ని పర్వతములు బ్రద్దలైన యట్లు
కంట "లావా" ద్రవాల్ తరంగాలు పొంగి
"యుప్పెన" గ ముంచె నా వయస్యని జరీన. 53

సరస నోదార్ప వచ్చు వసంతు మదికి
గుండె గ్రుద్దులు రతినుండి గ్రుచ్చుకొనియె.
ఆమె మొఱ్ఱలఁ దన హృదయమ్ము కరిగి
కంటి గుంటలు పాథోధి కాఁగ నేడ్చె. 54

ఇంత వాపోవు రతి పలవంతఁ గనఁగ
బెదరు జాలియు కంగారు పెనఁగొనంగ
నొక వితాకున నోరు నొక్కుకొని పోయె
నిట్ట నిలుచుండెఁ గొయబొమ్మ యట్టు లంత. 55

"పుండరీకాక్షుని పుత్రుం డతండు
లక్ష్మికి నేను గారాబు కోడలను
బ్రహ్మ నాకొక పెద్ద బావగా రగును
పరమేష్ఠికిని ముద్దు మరదలన్ నేను
తోడుకోడలు సృష్టిదొరసాని నాకు
హరి హర స్వాముల కద్వైత మాత్మ
హరునకునుం గోడ లౌదును నేను
కొమరునే నుసి నేసి కొన్నాడు హరుఁడు.

వైధవ్య మిచ్చెఁ గపర్ది కోడలికి
మామయ్యగారు సమాధి వీడ రఁడెె
అత్తకు నా వార్త నందింప రెవరు
సత్య లోకముదాఁకఁ జనదు నా మొఱ్ఱ
గుర్తింపఁ డా మందకొడిబావగారు 56

బందుగు లింతమంది కల భామినికిన్ గ్రహచార మింతగా
గుందులు కొందలమ్ములును కోటలుగట్టి నివాసమున్నచో
నెం దెవ రింక సౌఖ్యము ఘటింతురు; నెవ్వరు హాయిహాయిగా
నుందురు; సంయమీశ్వరుల కొప్పునె యిట్టి క్రుధా స్ఫులింగముల్. 57

వైధవ్య మ్మిటు మాదృశాబలకు సంభావించి నీ వే క్రియన్
సాధింపన్ సమకట్టితో పశుపతీ! జంభారి కర్తృత్వ మా
రాధింపన్ ననముల్కి సాధనముగాఁ ద్రైలోక్య జీవాతువుల్
ప్రాధేయంపడి దేవులాడ నిది సంప్రాప్తించెఁ దప్పేరిదో! 58

త్రైలోక్యేశుఁడు లోక కంటకుల జీల్పన్ బ్రహ్మకున్ మ్రొక్కె నా
నాళీకాసను మాట బట్టుకొని యీ నా నాథు నుచ్చింప నీ
కైలాసాధిపుఁ జేరినాఁడు పతి. ఈ గాథన్ సమీక్షింప నా
లాలాటాక్షుఁడు నేవ కానుగత మర్యాదా నభిజ్ఞుం డగున్. 59

జలజాతాసనుఁ డైన బ్రహ్మకును నాజ్ఞాకారి జంభారికిన్
భళి యంచుం దలలూఁచు బెద్దలకు నెన్నందగ్గ దీ శాస్తి నా
లలితుం డింతటి శిక్ష సందుటకు బేలా! సాధ్వి నర్ధాంగినై
మెలఁగంగా రతి కొంప కూల్చితివి సామీ! నీకు బాగున్నదా! 60

తేరఁగాఁ గంటిమంట వీతేర మరుని
దుడుకు దుడుకున దుమ్ముగా దులిపినావు,
మమ్మువిడ గొట్టి నీ వెటో మాయ మైతి
పిచుక పైని బ్రహ్మాస్త్రము విడుతు రటవె! 61

ఒకిటే యేడు "పలో పొలో" మనుచు "మొత్తో" యంచు నాకేది
క్కిక నే నేగతిఁ బోవఁగా వలెనొ ! సర్వేశాన ! నా కేలొకో
మొకమోట మ్మిఁకనంచు ధీర వచనమ్మున్ సాచి కేలెత్తి యా
ర్తికి లోనై తన భారతీయ ధరణీ దీప్తుల్ పురాణింపఁ గన్. 62

"తనదు ప్రియురాలు తనకు వ్యధన్ సృజించె
తాను నా కిచ్చినాడు వైధవ్య మింత
రుచి నెఱింగియు దాను నోర్చుకొన లేని
యిట్టి చిచ్చు నాకిచ్చె నే నబల ననియొ ! 63

స్వామిభక్తి పరాకాష్ఠ ప్రబలి యున్న
తీవిగల డింగరీఁడు కడింది మగఁడు
ప్రాణపతి వాని యాదర్శ పాలనమ్మ
ధర్మపత్నికిఁ బ్రథమ కర్తవ్య మనుచు. 64

"నేనే శ్రీ పురుషోత్తమ స్నుషన యేనీ ! బల్ మహా సాధ్వినై
నేనే మన్మథ జీవితేశ్వరిన యేనీ ! భర్తృ పూజా రతిన్
నేనే తత్సహధర్మ చారిణిన యేనీ ! యీ ప్రపంచార్ధ మీ
శానుండింక దనంతఁ దానె గిరిజా సౌరభ్య మర్థించుతన్ 65

అంతియే కాద తనదు దేహమ్మునందు
ప్రేమమై సగపా ల్సమర్పించుగాక
భార్యకు భవాని భర్తకుఁ బరమశివుఁడు
లోక దృష్టాంత భూతులౌ గాక వీరు. 66

గంగాధార తురాయి వీచు దలపాఁగా నాఁగ రేఁగంగ సా
రంగాంకోరగముల్ జటా వితతిపై లాస్యమ్ము లుబ్బింప, ఖ
ట్వాంగా లంకృత పాణియే జగముకల్యాణాలు పండింప మే
ల్మాంగళ్యమ్ములు నేకరించి గవరమ్మన్ సాఁకి పే ర్కొందుతన్. 67

ఆహా! పాపము బిక్కు బిక్కురని కొయ్యం బాఱి మూర్ఛిల్లి యే
దో హైన్యమ్ముగ బిచ్చి తల్లి యయి కంతు ప్రాభవ స్ఫీతమై
సాహంకారత వెక్కుచున్న దల పశ్యత్ఫాల ఘోర జ్వల
త్స్వాహాజానియె యీ యనంగశర సౌభాగ్యమ్ము సృష్టించుతన్. 68

కిశురింతల్ నకలీనయమ్ములను సంక్షేపించి లాలాటికా
గ్నికణాల్ నా విధవాత్వమున్ ఝుటితి బుగ్గిం జేసి పేరందుటో!
ఒక సాధ్వీ విధవాంత్వమే హరుని నాహూతించి చిచ్చొటయో
యిక తేలన్వలె, ఘోర దుర్భరము బంహిష్ఠమ్ము వైధవ్యమే 69

న్యాయమును కన్మొఱంగి తొందరకు లోఁగి
హరుఁడు సుమచాపు మాడ్చిన యప్రతిష్ఠ
స్వయముగా వచ్చి గౌరిని సరసమాడి
పాపుకొనుగాక! హరుఁ డేమి పాపమునకు! 70

హరునకై యడలిన హైమవతీదేవి
సౌభాగ్యమునకు నాశాస్య మిద్ది
వందారు బృందార సందోహ మునకిద్ది
యొక పతివ్రత యిచ్చుచున్న వరము
అవిమృశ్యకారియై యంతర్ధియై యేఁగు
పరమేశు కృతికి సంస్కరణ మిద్ది
స్వామియౌ నా శచీజానికి, దేవతా
పతికిఁ గృతజ్ఞతా వందన మిది
ప్రాణపతి పుష్పబాణున కాత్మశాంతి
భారతీయ ధాత్రీ ప్రతిభా వచస్సు
క్రొత్తదీ తనమ్ము పొలిమేరలో మహస్సు
పలుకమారి పతిభక్తిభర మనస్సు. 71

మృడుని పసు చిచ్చు వెన్నుని కడుపు కోఁత
గా మొఖాయించి యిటు పరిణామ మందె
హరి హరాద్వైత బుద్ధికి నంజలింతు
గాక నే నెట్లు సైతు నీ కడుపు మంట 72

దాంపత్యార్థము విస్మరించి సతి దగ్ధమ్మౌటచే నిట్లు నా
కొంపం జిచ్చు రగిల్చినావు పరమోగ్రుం డౌట నా కుక్షిలో
అంపంపుం గసికోఁత వెట్టితివి రౌద్ర క్రౌర్య ముబ్బించుచున్
చాంపేయాస్త్రుని రాణివాసపువిషశ్వాసాగ్ని నీవోపుదే ! 73

పౌలోమీ పతి యీ మదీయ విధవాత్వ మ్మెట్లు సైరించునో
నైలింపాళి యెటుల్ సహింపదు శివా న్యాయ ప్రభావమ్ము; నే
తాళన్ లేనిఁక నా కెవండిట సమాభాసమ్ము వాక్రుచ్చు నే
కాలాతీతుఁడు పుట్టి యే గతిని వ్యాఖ్యాసించునో నాగతిన్ 74

ఇది సునాసీరు రాణి భరింపఁ దగిన
ప్రాణహరము మర్మ స్పృశమైన దెబ్బ;
ఎట్టి పాప మ్మెఱుంగని యీ సుమాస్త్రు
రాణివాసము భరియింప లేని పిడుగు: 75

జాయయున్ పతి శబ్దాల సాగింపు
దంపతి పదమ్ము సృజియింప నింపు లొలికె;
విడి వడగరాని నెమ్మి ముప్పేట పేని
చూఱగొందురు మంగళ సూత్ర మిచట. 76

ద్వైత మిడిన యద్వైత భావ పదము
లేక శేషము లౌచు భాసిల్లు గాక
శత్రువున కేని వలదు శ్మశాన దేవ !
తాళిఁ ద్రెంచెడి సంస్కృతి గోల లెపుడు. 77

పాణి న్యాచార్యుల మేల్
వాణిని స్మరియింంతు మేని ధ్వంస్వమునన్ స్త్రీ
ప్రాణియె లోపింపన్ వలె
కానీ! యన్యము నేలఁ గాల్చితి విచటన్. 78

లేలిహానాలో! గరళమో! శూలమో! మ
దీయ వైధవ్యమును బుగ్గి సేయకున్న
విశ్వసృష్టికి గొడ్డలిపెట్టు గాదె
భారతీయ ధరా శాప వహ్ని దంష్ట్ర. 79

సూనశరుఁడు సుఖాస లేచుటయు సతికి
నిటలవహ్నియ తాళి గట్టుటయు, లేక
ప్రాణపతిపైని నే భస్మమౌట యనెడి
మూఁట నొకటేని వెలయుట మోద మగుట. 80

అని గ్రుడ్లెఱ్ఱఁగ బొబ్బరించుకొని యాస్య మ్మెల్ల రక్తచ్ఛవుల్
తొణఁకం జూచు పతివ్రతన్ సయన కల్లోలాగ్నులన్ నైఁప లే
నని చేరెన్ శచి; తాఁ బతివ్రతల మాహాత్మ్యమ్ము ముక్కాల మం
దున నద్దాని పునాదు లందు గల లోఁతుల్ దా నెఱుంగుం గదా! 81

"తల్లీ! నేను శచీ పతివ్రతను క్షంతవ్యమ్ము దోషమ్ము; నీ
యుల్లమ్మెల్లను వల్లకాఁడగుట కీ యుగ్రుండు బాధ్యుండు కా
దెల్ల న్నీ పలుకుల్ నిజమ్ములు విమర్శింపంగ నస్మాదృశల్
కొల్లంగొట్టుట ధర్మమా! హరుని ముంగోపిన్ సతీత్వమ్మునన్. 82

అగ్నిహోత్రుని చేతితో నార్ప రాద;
తెమ్మెరన్ నిట్ట నిలిచి కుందింప రాద;
దైవము నెదుర్కొనం బ్రసాదమ్ము రాద;
తగిన బాట గమించుచో ధన్య లగుట. 83

పరమేష్ఠులకు గూడఁ బరమేష్ఠియై యిలన్
పాలకుం డయిన సర్వజ్ఞుఁ డితఁడు
ముక్కోటి దేవతల్ మ్రొక్కఁగా వారికిఁ
బ్రాభవ మ్మిడుట కపాలధారి
కమల జాదిక ప్రసంఖ్యా నానుభూయమా
నాతి తై జస పరంజ్యోతి యితఁడు,
చః చరాచర సృష్టి రాచఱిక మ్మందుఁ
బ్రతిచోట నితని డాఘ్వర్యవమ్ము,
అన్ని ధర్మాల కితఁడు సింహాసనమ్ము:
అట్టహాసమ్మ వెల్గుమై సఖిల జగము
దేజుసన యేలుకొను నటరా జితండు,
శంకర స్వామిలో దోష శంక తగదు. 84

శంకరుఁ డెంత కోపి యని శప్తుఁడఁ జేయఁ దలంచి యింతగా
నంకిలి తొచ్చులోఁ బడితి మంతకుఁ గోటికిఁ గోటిరెట్లుగా;
న్యంకు ధరార్ధమౌళి కరుణా వరుణాలయ సార్వభౌముఁ; దే
ణాంక కిరీటి కింకరుఁడునై సుఖియించును భక్త రాజిలో. 85

ఫాలనేత్రుని హృదయ కవాట మెంత
నల్ల పాషాణ మంచు భీతిల్లు చుంద్రొ
అమృతకర మౌళి మానన మంతకన్న
పెద్దగా ఘుమఘుమించు తావికి గొటారు. 86

భక్తికే లొంగి తనుఁగాల్చు వరము లిచ్చి
మాఱు మాటాడలేని యమాయికుండు,
ఛృష్టికిం బొడగట్టదో! దుష్టుని గని
ముద్దిడఁగ, కాటువడ, మూరె బొట్లకాయ. 87

ఆ జగన్మాతృ కాంతి శంపాబ్ధి లోని
జీవ కళకు భ్రాంతిల్లి మూర్ఛిల్లె నేమొ,
మనసు దుర్బల మౌచు ప్రమాద పడెనొ !
బ్రహ్మకే దిక్కులేద జాపకపుటాంక. 88

గరళ కంఠుని గరళమ్మె కలువ ఱేకు:
నొసటి చిచ్చును బొగడ పూ పసఁడు పదును,
శూల మిక్షువు; పునుకలు పూల సరులు,
ఎల్ల భక్తులకును నమాయికుఁడు శివుఁడు. 89

ముల్లోకమ్ముల నేలు దైవము సుడిన్ పుష్పాస్త్రుఁ డేతెంచి తా
విల్లెత్తంగనె భస్మమ్మై యెగుర నీ విడ్డూర మేర్పడ్డ దో
చెల్లీ ! నీవిఁక నింద్రునానతి శచీ జీవ ప్రియాత్వమ్మునన్
చెల్లంగావలె; రాజధర్మమిది, ముందేమేమి కానున్నదో ! 90

నేనున్ సాధ్విని, నీ సఖీత్వమున రాణింతున్ మహా సాధ్వినై
సూనాస్త్రున్ బ్రదికించు కొందము, శివున్ శోధించి సాధింతమున్.
నే నెప్పుడును నీ యెడాటమున నేణీలోచనా ! ఈ శచీ
ప్రాణాల్ నీవియు; నీవి నా, యవిగఁ గర్తవ్య మ్ముపాసింతమున్. 91

తారకా సుర విజయి జంభారి కాఁగ
బ్రతికి శంకర జేత నీ భర్తగాఁగ
శాప శాంత పరీతాప రూప మేదొ
కదిపి సాధ్వీత్వ శక్తి నూపుదము రమ్మ.
శంకరుఁడు చిచ్చు దటిసెనా ! సతి నశింప,
లలనలకు మాత్ర హృదయ దౌర్బల్య మేల ? 92

సతికి సహగమనమ్మె సద్గతికి రాచ
బాటకావచ్చు; మన సేయు వలయు పనికి

నీపయిం గర్త లెవరు తల్లీ ! అనన్య
సాధ్య సాధనకై లెమ్ము సఖిరో" అంచు. 93

ఆర్పలేని దుఃఖమున కోదార్పు గాఁగ
జయము నగ్గించి బతిమాలు సరణి గాఁగ
కార్య శూరత కుత్సాహ కారకముగ
సూక్తులూఁచు శచీదేవి కూఁత గాఁగ. 94

"మసగొని ధాత నా డొడలు మండి శపించిన కారణమ్ముగా
కుసుమ శరుండు బుగ్గియయి కోమలికి గతి పట్టె; నైసది
గ్వసనుఁడు పార్వతీకరము గట్టిగ పట్టుట తప్పదప్పు సం
తసముగ శ్రీరతీశుఁడు నసల్గొని లేవక తప్ప దేవుమై." 95

కోప మీమ్మగిన నాఁడె యా నలువ యుద్ఘోషించె శ్రీ ధార్మికా
లాపాల్ మెచ్చి యిటుల్, కత మ్మిదియ లాలాటాగ్ని కింధానమై
మీ పుష్పాస్త్రుఁడు బుగ్గి యౌట కిఁక గాంభీర్యమ్ము చేపట్టుఁడీ !
తాపా లేపటి శాప కోపన వృథా తంకాలు చల్లారుతన్. 96

నొసలి చిచ్చును మిడుతగా విసిరి, యపుడె
సాకతము జూపె శారదా జాని యిటులు
ఎసగదా ! అంబుధరుఁడు జితేంద్రియుండు
పిడుగు నమృతమ్మున నట బయ ల్వెడలు కతన. 97

ఓ యనంత సౌభాగ్యవతీ పతివ్ర
తా శిరోమణి ! ఇనుఁడింక నాఁకఁబెట్టు
నదికి గ్రీష్మము సురిఁగి వానలు చిగిర్చి
వెల్లువలు పూసి పుడమి శోభిల్ల దటవె ! 98

దండశూక పరిష్కార పంచసములై
మిమ్ము సోఁకు శచీసూక్తి మేలు మేలు;
భావి కాలము మీకు శుభావహమ్ము"
టంచు నాకాశ వాణి వీతెంచె నంత. 99

మండుటెండకుఁ దల్లడం పడుచు మాడు
నాఁడు బేడిసఁ దొలకరినాఁడు వోలె
ఆశమైఁ బ్రాణ మిచ్చె నాకాశవాణి
రతికి; ప్రత్యాశ ప్రాణికి బ్రదుకుబాట 100

అంతలోఁ బుష్పబాణున కాత్మ బంధుఁ
డగు వసంతుఁడు లేచి యిట్లనుచు పలికె;
"పలుక తత్తడి యాశ్లేష మెలయ బోవుఁ
దనువు నిలబెట్టి శచిదండ మనుము తల్లి! 101

ధర్మశాస్త్రము నమ్మి నీ తనువు గాల్చు
కొందువా నేఁడు! ఱేపు మా కుసుమ శరుఁడు
లేచుచో నేఁటి నీ గతి యేఁమి దనను;
శాశ్వత బ్రహ్మచారిగా సమయ గలఁడె?
ధర్మసూక్ష్మలు గుర్తించి ధన్యవగుము. 103

మావి కిసలయముల గూయు కోవెలకును
నీవు నిల్చిననే యింక జీవముండు
విశ్వసింతము వినువాణి యాశ్వసనము"
టంచు నూఱట బల్కి శ్వాసించి నిల్వ. 104

ఆర్యం గూఁతును బుజ్జగించుచును ధైర్య స్థైర్య బుద్ధిన్ హిమా
హార్యుం డా నసఁ దర్జని న్నిలిపి "కట్టా" యంచు "శ్రీ శారదా

భార్యాభర్తలు హాయిహాయిగ సుఖింపంగా, రతి ద్వంద్వ మా
ధుర్యం బీగతి మందిపోయె; నిఁక నెందుంగద్దు ధర్మ మ్మిలన్, 104

పాతివ్రత్యవతీ శిరోమణివి, దివ్యప్రజ్ఞ సౌమ్య, నా
కూఁతుం గూరిచి నీ మనఃప్రియుఁడు బొగ్గుం బుగ్గి యయ్యెం; బరం
జ్యోతిస్స్ఫుర పరాత్పరున్ వశ మొనర్పన్ సత్తప మ్మొక్కఁడే
హేతుల్ యుద్ధము లస్త్రముల్ హరుని సాధింపన్ సమర్థమ్ములా! 105

లీలాదిత హాలాహల
లాలిత కోలాహలాచల ప్రియ సుతుఁడన్,
మేలెంచి యాలపించు శ
చీ లలనా సూక్తి శిరము జేర్పుము తల్లీ! 106

అంతో యింతయు దైవత ప్రకృతి నా యందుం బిసాళించె. వా
సంత ప్రాణసఖుండు నీ ప్రియుఁడు నా చంద్రా శ్మ వాః క్షాళిత
ప్రాంత ప్రేరిత కేతకీ సురభి హర్మ్యంబందు శర్వాణి నీ
మంత ప్రాంత నిరంత లగ్న సుషమా మంజిష్ఠ మగ్గించుతన్." 107

పుష్పసాయక జీవాత్మ మోహరించి
ఇవము తెఱలాట నడుమ దాండవ మొనర్ప
సతము శర్వాణి లావణ్య జలధి యైన
గిరిగుహం జొచ్చి కాలము గెంటుగాక." 108

అనఁగ; శచి యాదిదంపతీ ప్రణయ ఫలము
దివ్య కళ్యాణ మందు దిదృక్ష నేఁగె,
గిరిపతిన్ భక్తితోన మ్రొక్కఁన వసంతు
తో "సహా" శచీపదము లందుకొనె రతియు. 109

ఆకాశవాణి వాక్ప్రాచుర్యమున రతి
ప్రాణ పంచకము పేరాస నిలిచె,
కులపర్వత స్వామి వెలయించు నూఱట
సహగమ నాభిలాషను మరల్చె,
హరిరాణి సురతాణి వరవాణి యైరాణ
రాకాసి వధకు నుద్రేకపఱచె.
ఆత్మబంధువు వసంతాభిరా మాలాప
సరణి జీవితపు టాసను సృజించె,
హైమవతి జాలికార్చు నుష్ణాశ్రు ధార
శంకరు జయించు కాంక్షను జాలుకొల్ప
రాత్రికై వేచు పగటి చంద్రకళ వోలె
చిక్కి రతియు తపస్సు చేసినది దివిని. 110

"హాలాహలి కోలాహలు
హాలాహాలలకు మధ్య నార్యగళమునన్
తాళి గ్రథించుత ధ్రువముగ
పౌలోమీ రమణ విజయ పణవము మ్రోఁగన్. 111

ఊఱడింపఁగ రతిపజ్జ నోరు రాద
మార మారుని టాఱగా మనసు రాద
సర్వమంగళకై మనశ్శాంతి లేద"
అనుచు నగరాజుఁ గూఁతుతో నరిగె నెటకొ! 112

శ్రీశైలు నీవి. సంసృతి
నీరాశి లిలంఘయిషు సు నిశ్చప్రచ ధీ
వారమునకు పారము నిడు
భారము తల గల మహోను భావా! హనుమా!

కళ్యాణ కావ్యము

తార్తీయీకము

శ్రీమ త్సార్వపధీన
క్షేమంకర రోమరోమ కీలిత శ్రీరా
మా మూర్ధన్య మంత్ర రాజ
స్వామీ! ఉచ్చావచ ప్రభావా! వినుమా!

పరిష్కృత స్త్రైణో

ఇలువేల్పుల్ గల రిచ్చ మెచ్చెదరు పూజింపంగ రాదా! తప
మ్ములకీ నీ సుకుమార గాత్ర మెటు నప్పున్ పిచ్చితల్లీ! సుగం
ధిల సూనమ్ములు తేటి వ్రాలుటనె కానీ; పెద్ద రాబందు ప
క్షులు వ్రాలన్ సహించునో; శిత తపః క్షోభల్ కఠోర క్రియల్.

ఇంద్రియాశ్వాల తరటు బంధింప వలయు
పంచ భూతాల ధాటి నోపంగ వలయు
ఉగ్రమూర్తిని బంధింప నుక్కు పిడుగు
లేని తగ వన నీవెంత దాన" వనఁగ 3

అమ్మా! శంకరుఁ జంద్ర శేఖరుని యర్ధాంగిత్వ మాశించి ప్రా
ణమ్ముల్ వానికి మీఁదు గట్టితిని. సౌందర్య మ్మనన్య మ్మల
భ్యమ్మున్ దీనికి దేటు గూర్తు పర మైకాగ్ర్యత్వముం బూని శా
ర్యమ్మున్ వీడుమి. దీనికై పెరటి బాటల్ లేవు వేఱేమియున్ 4

గిట్టె వలదిట్టి; యట్టు మా యెట్ట మెదుట
కన్నులారఁగ జూచిరి నాన్న గారు
ఇంత సౌందర్య మేల తల్లీ! కపర్ది
నాథుగా గొంట యిట్టి సౌందర్యఫలము.

అసి ధారా వ్రత నిష్ఠురమ్ము తపమే యౌగాక. మోక్ష ప్రభా
రసికున్ శంకరుఁ గౌఁగిలించుటకు సర్వజ్ఞ ప్రియ ప్రేమకున్
కుసుమా రాధన మాటలా ! ఎటులు దక్కున్ వాని తాదృక్సుఖా
శ్వసనమ్ముల్ నను వీడు మంబరో! మహేశానున్ వరింపన్ వలెన్. 6

గరళ కంఠుఁడు శివుఁ డగుం గాక; వాని
నుదుటి కంట నెటా చిచ్చు ప్రిదులు గాక.
విష్ణు పాథో ధ్భవ ర్ఝురీ వేల్లనములు
పాల్కడలి వెన్నయున్ తలపై వెలుఁగు

అల్ల మృత్యుంజయుఁడు ప్రియ వల్లభుండు
కాఁదగు దపమ్ముఁ గూఁతురు కాంక్ష సేయ
ఆశిష మ్మిడి పంపుదు రంతె కాని
పిఱికి మందు బెట్టుదు రఁటే వెఱ్ఱితల్లి ! 8

అపు "తపస్య ఫాజం పతి మాప్నుహి" యను
ఆశిషము నిర్వచించె సుమా ! సమాధి
లేవ, నే భక్తితో దోయిలించి నపుడు
కల్ల గారాదు చంద్రశేఖరుని పల్కు"

అనఁగనే కౌఁగిలించి తా మ్మదిమి కూఁతు
మిగుల బతిమాలు మేనకాంబిక కుమార్తె
వజ్ర సంకల్పమున్ మరల్పంగ లేక
పల్లమున కేఁగు నీరని వదలి వైచె. 10

ప్రియముగఁ దండ్రితో సభినివేశము దెల్పె సఖీ ముఖానఁ; ద
స్మయుఁడయి తండ్రియున్ సుతకుఁదగ్గ కుటీర మరణ్య మందు బల్
నియమము లానుకూల్య సరణిం గొనసాగఁగ నేర్పరించుచున్
"జయము తథాస్తు" టంచు దన సమ్మతి నాశిష మిచ్చి పంపుడున్. 11

తలి దండ్రుల యాన, నిటీ
వల "గౌరీశిఖర" మంచు బ్రజ తనపేరన్
బిలిచెడి, నెమళ్ళ నర్తన
ములు సలిపెడి శిఖర మెక్కి మురిసె దపమునన్. 12

తొమ్మపై మంచి గంధమ్ము పేటుల రాచు
ముత్యాల హారాలు బుజికి వైచె,
పాలిండ్ల రాయిడి బలుచనై లేంత సూ
ర్యనిబాజు నార చీరను ధరించె.
శయ్యపై పూల్సెంకి కుయ్యి పెట్టెడి మేను
రానేల నే కే త్తులాడ పొరలు.
ధరియించు మొల నొడల్ గరుపాఱంగ నింపుగా
ముప్పేట పేనిన ముంజె త్రాడు.

పూలతో సత్తరుల నెట్లు భూషితమయి
పాంపటన్ గౌరి మోము గుబాళి మీసు
నట్టులే జడల్ కట్టియు నలరు చుండె.
తుమ్మెదలె కాక నాంచును దమ్మి కింపు. 13

అధరమునకు లాక్షా రస మద్దు వ్రేలు
పైంటపిట్టల మైపూంతం బడుట నెజ్జి
గా నగుం గంపక మ్మెత్తు కరము కటకు
దర్బలం ద్రుంపు. త్రిప్పు రుద్రాక్ష సరము. 14

సన్న తీవెంలో విలాస క్రియలును
లోల దృష్టులు హరిణాల లోన దాంచె.
కాని తపించెను జగదంబ; ఘోర తపసు
సిద్ధి బొందిన పిదప దీసికొను కాంక్ష. 15

పూలమొక్కల బండ్లవృక్షాల నామె
కుండపాలింట్లు చేసి నిగ్గులుగఁ బెంచె,
స్కందుఁ డీఁక ముందు పుట్టినఁ గాని కడుపు
తీఁపి సొక్కదు మొక్కల త్రోపు లందు 16

బుజ్జవమ్మున మేఁతతో బొజ్జ నింపు
నమ్మకమ్మునఁ బ్రేమము ననలు సాఁగ
గౌరి నయనాల ఁదమరసు కన్నుదోయి
కొలుచు కొనుచుండు వేళ్ళ బెత్తలు ఘటించి. 17

స్నాన మధ్యయ నాదులు నారచీర
ధారణమ్ము హోమాది, యథావిధిం బొ
నర్చు గౌరిని గని మునుల్ నతు లొసర్చి.
లేఁత ప్రాయము లేదు ధార్మికత పట్ల. 18

సహజ విరోధి జంతువులు సైతము తాము పరస్పరా దృతిన్
తహతహతో సుఖించును. వనమ్మున బుష్ప ఫలాల కల్మిఁ న
స్వహ మతిథి ప్రపంచము సపర్య నొనర్చు దరుల్ పరీమళా
వహు సట నాహుతింత్రు భయ భక్తులతో నుమ పర్ణశాలలన్. 19

ఇట్టి జంతు సముచ్చయ మిట్టి తరులు
ఇట్టి హోమ జటా జ్వాల లెందు గలవు!
పావ నాతిపావనము సౌభాగ్య సురుచి
రా తిరుచిరమ్ము, నిది గిరి జాశ్రమమ్ము. 20

ఆర్య కొరనాఁటి మునిమాపు నందు పొడమె.
నల్ప మీ తప మని సందిహాన ఫలము.
ఉమ మృదుత్వమ ప్రక్కల కొత్తిగించి
నడుము కట్టె దారుణ జపోన్నతికి లేచి. 21

పూల చెండ్లాటకున్ శ్రమమ్మును గ్రసించు
నబల ఘోర తపమ్ముతో నతిశయించె.
మృదుతయు గలాదుఁ కఠినత మేవడించె
పసిఁడి పద్మాల నిర్మింపఁబడునొ యామె! 22

నలువైపు మంటల నడుమ గ్రీష్మాదిత్యు
తెప్పవేయక చూచి ధృతి జపించు
మండు టెండకు మోము పండి పద్మమ్మయ్యెఁ
గాని నల్పెక్కెఁ గ్రీఁగన్ను మాత్ర.
పంచాగ్నులకు మాడి వాడి తొల్కరి తాఁక
యావిరి చిమ్మె భూదేవి తోడ.
పక్ష్మ ధరస్తన త్రివళిఁ బైఁబడి జ్రేలి
బొడ్డు వాపిని నింపె మొదటి చినుకు,
గాలి వానలలో నల్లరాల పైని
బట్ట బయటఁ బన్నుండి తాఁ బడిన శ్రమకు
మెఱపుఁ గన్నులు విచ్చి లేమెఱుఁగుఁ బోఁడి
సాక్ష్యమనఁ జూడ నామె స్వేచ్ఛగ జపించె. 23

కోరకమె లభ్యమైన మేఘుని జలమ్ము
నమృత దేహుని కిరణమ్ము లనెడు రెండు
భుక్తిగా నొక్క వృక్షము బోలి మెసఁగి
నిట్ట నిలుచుండి జపియించు గట్టు బొట్టె. 24

మంచుఁ జిమ్మెడి గాలి మధ్యఁ జన్నీటిలో
మరలించె నటఁ బుష్యమాస నిశలు.
ఎడబాటుచే బంధబడి యార్చు కొను చున్న
జక్కవ కవఁ జూచి జాలిగాంచు,

హేమంతమున రేల దామరల్ ముకుళింప
గజగజ కొలనులో గౌరి నిల్చు,
హిమ సరస్సున నాస్యకమల వాసనఁ జొన్పి
పెదవి రేకార్చి నవ్వించు నామె.

రాలు టాకులు తించు లీనన్ జపించు
టవధి తపమున; కుత్కర్ష యదియ యంద్రు.
ఇవ్వియుం గూడ తినక జపించు నుమను
పండితులు పిల్చు చుందు "రపర్ణ" యనుచు. 25

తన శరీరము సర్వదా తమ్మితూటి
కన్ననున్ సుకుమారమే యౌను గాక.
అగ్ని జలములలో సెరలాట మాడు
వ్రతములఁ గృశింపఁ జేయుచు ప్రథితి కెక్కె. 26

దుష్కర తపస్సు సేయు వృద్ధులగు ఋషుల
కడిఁది తపమును దా దిగదుడుపు సేసె
నెంతటి తపస్వి యేని లజ్జించు చుండె
రే బవ ళ్ళహ రహమ్ము గౌరిని తలంచి. 27

కుహనాబ్రహ్మచారి

ప్రణిధాన రస సమాస్వాదన లోలుభుల్
యోగాసనముల నిరూఢు లైరి.
ప్రత్యూష కింజల్క భాగ్య భాగ స్వామి
గంధవాహుఁడు మెల్లఁగా ద్రవించె.
వేఁగుఁ జుక్కను లేప సాఁగెను "కొక్కొరో
కో" రవాళిని తొలి కోఁడిపుంజు.
కుంటి సారథి యుషః కోమలాంగి జటన్
సొగియుట సూచింపఁ జుక్క వాడిచె
అట్టహాసాల దొర మదిన్ కట్టివైచి
సృష్టి మరచి సుఖమ్ముగా రేఁబవళ్ళు
ప్రణవ నిధ్యాసమున మున్గు బాల కౌకటఁ
జివ్వసం గ్రొత్త సొగసు వీచిన దదేమొ! 28

ప్రేలార్చె వీఁపుపై లేడి చర్మము సుట్ట
పాలాశ దండమ్ము గేల నిల్పె
ఆలపించెడి నుదాత్తా నుదాత్తాదుల
మాధుర్య మొలుక సామ స్వరమ్ము.
ఆలోకనము నందు నాభాషణము నందుఁ
బ్రజ్వలించెడి బ్రహ్మ వర్చసమ్ము.
"ఆకారము వహించి యరుదేఱు బ్రహ్మచ
ర్యాశ్రమమ్మొ!" యన నవతరించు
ధీరుఁడ స్ఖలిత బ్రహ్మచారి యితఁడు
జటలు ధరియించి యంబికాశ్రమము చేరి
చెలులలో నున్న పార్వతి వల నెఱింగి
వడివడిన్ వచ్చె బుడిబుడి నడల తోడ. 29

"దయ సేయుండు మహానుభావులు పవిత్రమ్మయ్యె మా తా వెదో
జయముం గూడిన యట్లు సంతసము నుత్సాహ మ్ము రేకెత్తెఁ; ద
న్మయతన్ మిమ్ము గనంగఁ గోరు నెద. యీ దర్భాసన మ్మెక్కి మా
భయ భక్తిప్రచురా తిథేయతఁ గొనం బ్రార్థింతు" మంచార్యయై. 30

స్వాగత మంచెదుర్కొని సమర్పణ సేసెను కొండమల్లె లా
యోగిని. ధీరచిత్తుల కొకొక్కరి జూచిన సంతులేని వే
వో గురుతా నుభావములు పుట్టుక వచ్చుట సాజ మేమొ; బై
రాగి సమాన యోగి గదరా! ఉమ కెందుల కింత వీనిపై. 31

శాస్త్రోక్తమ్ముగ గౌరి సేసిన సపర్యం గాంచి మార్గ వ్యథన్
శస్త్రించెన్ క్షణ కాల మావటువు. విజ్ఞా నాక్త ధారాశతన్
నిస్త్రింశాయిత దృష్టితో నతఁడు వాణిం గల్పఁగా నెంచి మి
త్ర స్త్రీతో వలె మాటలాడె, నిటు పూర్వ స్నేహ మున్నట్లుగా. 32

"కుశలు దర్భాదికము దొరకును గదమ్మ!
స్నానమునకు లభించునా! స్వాదు జలము.
శక్తి మీఱి సల్పవు గదా! జప తపములు
ధర్మ సాధన మొక్కటే తనువు తన్వి! 33

జోతిం బోలిన నీదు చూపభినయించున్ లేడి చెల్లాయి. నీ
చేతంబట్టిన లేత దర్భ పరకల్ స్నేహమ్ముమై లాగి కొం
చూతం బర్విడు నప్డు నీ కనులలో హోమమ్ము గావింప కా
జాతిన్ చల్లఁగ జూతువా; క్రుథ తప స్సర్వస్వ దావాగ్ని సూ! 34

సౌందర్యమ్మున బుణ్య మబ్బునఁట. విశ్వాస్యము కాదేని నీ
యందమ్ముం దిలకించుచున్ భవ దుపాధ్యాయిత్వ మర్థింతురా
వందారుల్ సురమౌని చంద్రులును; భావ త్కాతి సౌశీల్యతా
సంధానత్వము పుష్టిగూర్చెను ఋషీశాన ప్రపంచమ్మునున్. 35

సప్త ఋషుల పూజా పుష్ప సమితి కతన
నవ్వు చున్నట్లు పైనుండి నర్తనమున
గంగ ప్రవహించుటన్ కాదు కాని నీదు
తండ్రియు బితాళ్ళు నీ వల్ల ధన్యు లైరి. 36

ధర్మార్థ కామములలో
మర్మ స్థల మొక్క ధర్మ మార్గమె యను నీ
"తీర్మాన" మర్మిలింతా
కర్మానుష్ఠాన సిద్ధి గను నీ సీమన్ 37

ఇంత గౌరవించి హృదయ మిచ్చిన మీకు
వటుఁడ నా ప రాయివాఁడ గాను
సప్త పదము లాడ సాప్తపదీనమ్ము
చెలిమి. అద్ది మనకుఁ జెల్ల దటవె! 38

కానన్ నిన్నొక చిన్న ప్రశ్నమున సింగారింపఁగా నెంతు నో
చానా! నేను బడుంగు బాపఁడను పో; చాదస్తముం జాస్తి: అ
జ్ఞానమ్మే యగుగాక నీ కిట రహస్య మ్మేమి లేదా: సమా
ధానమ్మున్ మెఱపించి నా హృదయ సౌధ మ్మెల్ల దీప్తింపుమా. 39

ప్రప్రథమ ప్రజాపతి వంగడము నందు
సంతరించితివి సౌజన్య జన్మ
మెం దెవ్వ రెల్లెంత నీక్షించుగాక స
ర్వాధి కైశ్వర్య భాగ్యమ్ము నీది
లోక త్రయా తీత సౌకుమార్య ప్రభా
శృంగార రాశి శరీర మబ్బె
భోగ సౌఖ్యంపు బువ్వులు తేనె లొల్కు వ
సంతమౌ వయసు నీ సొంత గలదు,

హృదయ దార్ఢ్యమ్ము నందు నీ కేమి కొఱత
సాటి గానని ధీ కింత లోటు లేద.
వజ్ర సంకల్పములు మనః ప్రాభవమ్ము
గుప్పిట నెసంగుఁ; దప మేలొకో ! లతాంగి ! 40

వాచా తీతము నీ తపో మధురిమ ప్రాయో చితాకార, మే
యే చింతల్ నిను తండ్రిగారి గృహ మం దేడ్పింప లే వెప్పు; డే
నీచుండున్ నినుఁ జేరి కోరఁ డవమానింపంగ, నెవ్వండు కే
ల్చాఁచున్ బుస్సల కోఁడె త్రాఁచు తలపై రత్నమ్మునం గాంక్షమై. 41

చందమామయు జుక్కలు సందడించు
నిశ కనూరుఁడు రుచియింప నేరఁ డెపుడు
నగల మోజున్న తొలి యౌవనమ్ము నీది
ముసలి వగ్గుల నారలు మోయ నేల ? 42

భుజంగ ప్రయాతము

సురా వాసముం గోరుచో నింత యేలా !
సురల్ నీదు పుట్టింటి సుట్టాలు కాగా !
వరుం గోరి శుష్కింతువా ? రత్న మెప్డున్ !
వరుం గోరునా ! వాఁడె ప్రార్థించి చేరున్. 43

వరుఁడ న్నంతనె నీ స్ఫులింగ మయ నిశ్వాసమ్ము వీతెంచి నా
కెఱఁగించెన్ భవదీయ కాంక్షితముఁ కానీ ! నమ్మ లేకుంటి, నీ
వరణీయుండు త్రిలోక మందెచట కన్పట్టండుఁ; నీ వెన్నుచో
వరుఁడై దక్కక యందరాని ఫలమౌ పాపిష్ఠి యెందుం డెడిన్ 44

సొంపు గలువలతో గుబాళింపఁ దగిన
నీ కపోలమ్ము లెల్లఁ జీకాకు పఱచి

పచ్చబాఱి జటల్ ప్రేలి వాడి యుండ
స్థాణువై చూచు వరుఁడు వజ్రంపు రాయి 45

పెక్కు నేమమ్ములకుఁ దెగఁ జిక్కినావు
ఎండలకు వాడె నీ నగలుండు తనువు
పట్ట పగలిటి నెలవంక వంటి నిన్ను
కనిన మొద్దునకే రాద కంటి చెమ్మ! 46

భ్రుకుటి ధనువున దేటి చూపుల యలుంగు
బిగిచి హాసులు గుల్కు నీ మొగము గనక
తెఱ మఱుంగున దోఁబూచు ఉరవణించు
మోహనుండు సౌందర్యపుఁ బొగరు బలిసి
నష్టపడు చుండె నందు నందాల రాణి. 47

శృంగార ప్రమదా శిరోమణివి; యిం కెం తెంత కాల మ్మిటుల్
స్వాంగమ్ముల్ కృశియింపఁ జేయుదువు బాలా! బ్రహ్మచర్యాంగనా
సంగోపార్జిత మత్తప స్సుకృతి నీ సంగోరునన్ వాని నీ
కొంగుం బంగరు జేసి; కొమ్మలని నాకుం దెల్పి కీర్తింపవా! 48

చదువుకొన్నావు బోలెఁడు శాస్త్ర మెల్ల
నిన్ను వైదుష్యమున బోల నేరఁ డెవఁడు.
నిన్ను మించిన వాఁడు కాన్పింపఁ, డేమి
కలిసి వచ్చును పో పెండ్లి వలన నీకు 49

“అసలు” గృహస్థ జీవితము నందున సర్వము నగ్ని గుండముఁ
సని యగు సౌఖ్యముల్ కసిమసంగిన గర్తలు; లేలిహానముల్
బుసలు వెలార్చు భీకరపు బుట్టలు సంస్కృతి కోర నేల! ఓ
కిసలయ మంజు కోమల! శుకీ కలభాషిణి! ఓ తపస్వినీ. 50

పరమాసహ్యాము మర్త్యలోక నరకార్భటాతిభీ హేతు సం
సరణ మ్మెవ్వరు నీకు లెస్స యని నచ్చం జెప్పిరో ! కాని గ
గ్గురుపాశై యెద విహ్వాలించెడి భవా కూపారముం గన్న, సుం
దరి ! ఓ వక్రకచా ! యమాయిక పుం బుంతం బోక పర్ధిల్లుమా ! 51

మరచితి మొన్నమొన్ననెపుమా, గుసు మాయుధు మాడ్చి నాడఁటే.
పరమ శివుండ టంచు వినబడ్డది. యిం "కసలే" సుఖమ్మె సం
సరణము సందు నాస్తి. ఇట సంశయమే లోకా ! యింక మీఁద నీ
చరితము సర్వ సన్న్యసన సౌఖ్యము సందును గాక నావలెన్. 52

దంపతులకుఁ బరస్పరా దర్శ మొకటి
యౌచు సద్వైత మదికిన సదియె దివము.
కాని నా డంతకన్న కక్కసపు నరక
బాధ మఱియొక టేదియు లేదు కాద ! 53

వేలువేలుగ పుట్టి వేర్వేఱ పెరిగి
కాము కతమున దనువులు గలుపు కొనెడు
నంతలో నెట్లు పొసఁగు నైక్య ప్రపత్తి.
పరమ శాశ్వతమౌ జీవ భావమునకు. 54

చదువు లేక పోషించుకో శక్తి యుడిగి
గచ్చకాయలఁ గాలము గడుపు కొనెడు
నాఁడువారలు సంసార మభిలషింత్రు "
యోగి వంద్యవు. నీ కట్టి యోగ మేల ! 55

భర్త యని వానికై తెగఁబ్రాఁకు వార
లెల్లరును సౌఖ్య మొక్కటే నొల్లు కొనరు.
స్త్రీలు పనికత్తె లని, పతి తేఁ డటంచు
భ్రాంతి పడు భర్త లుంద్రు ప్రపంచమందు. 56

మనసు నరికట్టు కొనలేక మగలు తఱచు
బైటఁ బడుచుంద్రు పడఁతుల నీటు లరసి,
హృదయ పాతాళమును పెల్లగించి వైచు
శివుని తెఱచిన సెగకన్ను స్త్రీలకు నది. 57

గోముఖ వ్యాఘ్రములు సుమీ ! ప్రేమ లన్న
తేనె పూసిన కత్తి ధాత్రీ తలమ్ము,
ముచ్చి బంగారమును చూచి మోసపడిన
వేదనలు యాతనలు దక్కు పిచ్చిపిల్ల ! 58

సంసారమ్ము సుఖప్రద మ్మనుట ని స్సందిగ్ధమా : కా దటన్
శంసా మార్గము లేదు; దక్కుదువ యే "కచ్చోటి" కో, వాఁడు నిన్
హింసించున్, సహింప లేమది లతాంగి! పోని యెట్లేని నీ
హంసీయానము మెచ్చి నేనె నిను పెండ్లాడంగ, మేలే మొకో ! 59

పోనీ ! నీ హృదయస్థునిన్ వినిచి నన్ పోనిమ్ము. నా కేల యై
రాణల్; కన్యల లేని పోని గొడవల్. ప్రారబ్ధ మెట్లుండెనో !
ఏణీలోచన ! ఏమొ గాని నిను దర్శింపంగ నీతో నిటుల్
వాణింగల్ప, ననూహ్యమైన దెదియో భావమ్ము ప్రేరేఁచెడిన్. 60

ప్రణయమో, భక్తియో ! లేక, వత్సలతయొ,
దయయొ, స్నేహమ్మొ కాముకత్వమొ, మతేమొ !
గుర్తు పట్టఁగ లేకుంటి కుందరదన !
పోల్కి తెలియుట లే దిదే పూర్వకృతమొ. 61

తరుణీ ! రమ్ము పరస్పరమ్ము మన కద్వైతమ్ము సిద్ధించు; సౌ
ఖ్య రమా శాశ్వత రాజ్య మేలుదము. పో ! కాదందువా ! నీ మనో
హర బుద్ధిన్ విలసిల్లు శంకరుని పేరైనం బయ ల్వెట్టుమా !
చిర కాలమ్మున కేని యా స్ఫటిక రాశిన్ నీకు నార్జించెదన్." 62

అనుచు నుపన్యసించు వటు నందము వాటము చూచి చూచి యో
గిని గిరిజా మతల్లియు సఖిం దిలకించుచుఁ గన్ను సన్న సే
సిన యది, భర్తృ నామమును చెప్పఁగ సిబ్బితి ప్రబ్బె నేమొ ! ఆ
చనువునఁ జూచు సౌఖ్య సర సామిత భాషి నవీనుఁడున్ కదా ! 63

జ్ఞాన మను నగ్నితో గర్మ కాష్ఠ రాజి
తగులఁబెట్టులతాంగి కా తరుణి తేజు
చూచు మధ్యన నేదియోఁ జొక్కు తగిలి
వాని యేహ్యావు నుడి వినఁబడఁగ లేద. 64

చెలి వర్ణిం దిలకించి యిట్లను "మహాశీలా ! వినంగా గుతూ
హలముం గల్గిన యేని యీమె మృదు దేహమ్ముం దప స్సిద్ధికై
జలజాతమ్మును నాతపత్రముగ నాచ్ఛాదించుటం బోలెఁదా
బలమౌ సాధన మేల సేసెనో మహాభావా ! వధానింపుమా ! 65

అతి దయా సాంద్ర హృదయ ! మా యాశి కొఱకు
బ్రహ్మచర్యా శ్రమమ్మును బలియొసంగ
దాము మా పట్ల జూపెడి త్యాగమునకు
నంజలింపులు శత సహ స్రార్పదములు. 66

ఈమె శచీ కళా విభవ మేత్తైర కావలిగట్టు మెట్టఁగా
గామన గల్గి నర్ధి గధికారుల నైతము లక్ష్యపెట్టకే
కోమల రామణీయకము క్రొందలఁగొట్టి మరున్ దృశాగ్నిలో
హోమము సేయు శంకర మహోదయు కౌఁగిలి కాంక్ష సేసెడిన్. 67

అల్ల రతిదేవి పగపు అంపిల్ల గాంచి
నది మొదల్ సఖి మృత్యుంజయ ప్రభునకు
నర్మిలిం జేసికొనియె నాత్మార్పణమ్ము.
అర్హతలు తారతమ్య మంత ర్హితముగ. 68

నారి లాగి బాణమ్ము మన్మథుడు వేయ
గరళ కంఠ కఠోర హుంకారమునకు
సడలి వెనుకకు వచ్చి యా యలరు చెలికె
గుండెఁ బాతాళమున దాఁక గ్రుచ్చుకొనియె. 69

అది మొదల్ తండ్రియింట నున్మదన వశత
ముదురు గందపుఁ బొట్టుపైఁ బొరలు కురుల
గరడు గట్టిన నెఱమంచు పఱుపులందు
సైత మేమాత్ర మీమెకు శాంతిలేదు. 70

నిద్ర పట్టకపట్టక నిశను గొసను
పట్టినన్ వెంటనె యుల్కిపడెడి దీమె.
ఏ యెదకుఁ బోదు "నీలకంఠా" యటంచు
గౌఁగిలించును కలలోన గల్ల శివుని. 71

చంద్రశేఖరు ప్రతికృతి సవదరించి
"ఎల్లెడల నిండి యుందువఁటే ! వరించి
నీకయి తపించు న గ్గన నేర నేల !
శంకరా" యని మాఱును చాటు చోట. 72

భవుడు పాటను వినంబడ నేడ్చు సఖిఁ జూచి
యిచటఁ గిన్నర కన్య లేడ్చు చుంద్రు.
పతిదేవు ధావించి ధావించి రేఁబవల్
జెప్ప వేయుటకు విస్మృతి ఘటిల్లు.
"నా వరించిన భర్త నా సొమ్ము మీ కంటఁ
బడియెనా" యని సిగ్గు విడిచి యార్చు.
తనగోల లతికల దరి జెప్పుకొని యొక
ప్పుడు మతి పోయి వా పోవుచుండు.

గౌరి దురదృష్ట పట్టు పగ్గాలు లేక
ప్రేక్షకుల మైన మమ్మె మూర్ఛిల్ల జేయు.
ననఁగ నీమెను హతమార్చు టబ్బురంబె
ఇంత టంతట నదియు గావించుఁ గర్మ 73

మన్మథుని మాడ్చివేసిన మహితు మనము
లొంగునా! పాంచ భౌతిక రూపములకు
దేవదేవుని శివు లొంగ దీసికొనఁగ
తపము దక్కిన వేఱొక దారి లేద. 74

శివుఁడు పతిగా లభింప మా చిట్టితల్లి
కింక వేఱొక్క దిక్కు కాన్పింప లేప
తల్లిదండ్రుల నొప్పించి తపము సలుప
వనము సేరిన దప్డు మే మనుసరింప.

వ్రతమునకు మున్న బీజముల్ పాఁతి పెనుప
సఖి తప స్సాక్ష్య మైన యాశ్రమ తరువులు
పండినవి గాని యామె తపస్సు మాత్ర
గొడ్డు వాఱెను కల్గ దంకురమ యేని. 75

దుక్కి యయ్యు ననావృష్టితోఁ గృశించు
పొలము నింద్రుడు వోలె మా చెలికి నెప్పు
డెంత ప్రార్థింపఁ బడియు లభింప నట్టి
వరుఁడు దయఁజూచునో బోధపడుట లేదు 76

అని చెలికత్తె యా వటు నెడాటమునన్ హృదయమ్ము విప్పి యో
గిని చరితమ్ము సర్వ మెఱిగింపఁగ నా నిగమాంత తేజముల్
పెనఁగొను వన్నెలాఁడు "భళరే! నిజమా! పరిహాసమా! కనుం
గొనవలె" నంచుఁ బార్వతి ననున్ తన సంతస మెల్ల దాఁచుచున్ 77

స్ఫటిక మాల ముంజేతికి సౌరు లొలయ
కలువ మొగ్గల తీరు వ్రేళుల ముడిచి
పార్వతి విదిర్చె జాల నేపటికి సిగ్గు
తెఱ మఱుంగున సిటు పల్కె తేనె బొట్టు. 78

ఉత్సాహ

"వేదవి ద్వరిష్ఠ! నీవు విన్న దెల్ల సత్యమే
నాదు కోర్కె పరమ పదము నాయకున్ వరించుటే
పేద తపము చాల దద్ది విలిచి కొనఁగ నైననున్
లేదు కాద కోర్కె లేఁగ లేని తావ దెచ్చుటన్ 79

తా మెవ్వారలొ మే మెఱుంగము మహాత్మా! వచ్చి నిర్హేతుక
ప్రేమాదామము కోరకించినటు నిర్భీక ప్రబోధమ్ముతో
మీ మైత్రిం గరుణించి నార లిటు మీ మేధా విశేషానకున్
స్వామీ! పల్మఱు మోఁకరించెద క్షమింపం జెల్లు నా వాక్యముల్. 80

రత్నము పదాఱువన్నె హొరంగు మీఱు
పసిఁడిని పరిష్కరించుట పాఁడి యైన
పసిఁడికి గవేషణా శక్తి వట్టువడమి
నిరువురును స్వర్ణకారు భజింపవలయు. 81

అందరాని ఫలమ్ముకై నట్టుసాచు
బోటి నబలను ఇది యెంతపాటి తపము
హృదయ నాథుఁడు సాక్షాత్కరించు వఱకు
వ్రతము విడను విడన్లేని పట్టునాది. 82

అవిరతమ్ముగ నా మహాశివుని నాకు
నెంత జపియించు కొందుమో యంతకన్న
వేఱొక యదృష్ట మేమి వివేకవతికి!
ఏటి కెదురీఁదు బోధ నా కేల నేతొ! 83

పొల్లు కల్లలు సెప్పి నా యుల్ల మెల్ల
గుల్ల సేతుమే మెదడెల్ల కొల్లఁగొట్టి!
అతి సనాతన మత మెల్ల నంతరంగ
మం.దెఱింగిన విద్వాంసురాల నేను. 84

సంసారమ్మను తూల నాడెదు, వశిష్ఠ ప్రష్ఠులున్ విష్ణుఁడున్
హంసాస్థానియు జ్ఞానహీనులని వ్యాఖ్యానింతురే! పుష్ప బా
ణాంస మెమ్మెండు వినాకరింప భవ సౌఖ్య మ్మెంతయుత్కృష్టమో
శంసింపం దరమౌనె! ఎంతటి మనీషా నాథ విద్వత్తనున్ 85

క్రొత్తదన మొత్తిగించి వాకొనిన మీఁద
యా విశేషమ్ము పల్కెఁచె హద్దు మీఱి
తెలుఁగుమీఱిన నాదు భక్తి ప్రపత్తి
తేఱుకొని అద్ది సైచె అదృష్ట మిద్ది. 86

పతికిఁ బత్నికి భేదము పలుకు పట్ల
పత్నిలోని సకారమే బదులు సెప్పు
పురుష పరుషత్వమును సైచి సరళ గతిని
దిద్దుకొనఁదగు పో భారతీయ ధాత్రి, 87

మంచియు చెడ్డయున్ సరిసమానముగాఁ గల లోకమందు నీ
వెంచిన యట్లు సంసరణమే యొక పాపపుఁ గూప మౌనె, యీ
వంచన నేఁత నీకుఁ దగవా! భవవార్ధి మథించు కొన్న జ
న్మించు నటన్ సుధాకలశ మీవి మహీరుహ కామ ధేనువుల్, 88

మారుని చంపెనన్ పిఱికి మందులు పెట్టకు రుద్రు చిచ్చుతోఁ
బో రొనరించుచున్ విజయముం గను నాథు సమాధి బల్మి నా
మారుఁడు లేచి శంకరుని మంగళ సూత్రము ముట్టి దీవెనల్
గూఱిచి నేసఁబాల నొలుకున్ రతితో రతి మా శిరస్సునన్, 89

భవ మన నేమియో యనుభవమ్ము కలట్లు ప్రబోధసేయు నీ
జవమున కొక్క వందనము సర్వ సమర్థుఁడ వన్న నమ్మిగన్
తవిలితి పల్కులన్ తెలివి తక్కువ కూతలు వించు నిన్ను నే
నవలకు గెంటివేయ వలె నైన నదేలొకొ జంకు పుట్టెడిన్. 90

పతియును పత్నియున్ వెను భవమ్మున శేషము నేటి వారి జీ
వితము మయమ్మునన్ కలిపి ప్రేమము పెంచుక యారగింతు రా
జత యతుకంగ రాఁనుట సార్వజనీనము గాద దెందొ ! నా
కతగతి శంకరుం డెఱుఁగుఁ గాక ! యతండన నింత యేలొకో ! 91

ఇల్లా లంచును జీవితేశి యని దేవీయంచు నర్ధాంగి యం
చెల్లల్ మీఱు పసందు కల్గు పతి మాతృ క్షేత్ర మత్యంత ము
త్కల్లో లాశ్రయుడైన నాధునకు సౌఖ్య మ్మొల్కు లావణ్య సం
ప ల్లాస్యమ్ముల కాటపట్టయిన సౌభాగ్యమ్ము చేఁదొ నఁటే 92

శాంతమ్ముం జిలికించి సంసృతిని విజ్ఞానమ్ము కుప్పించి యా
చాంతా పార పయోధియైన ఋషి సంసారంపుఁ జేయూఁత ని
శ్చింతా సంత మహా విచిత్ర సుఖ రాశిం జూఱ గొన్నాడఁటే
కంతుం గొంతయు జీరికిం గొనని సౌఖ్యమ్మె మహాభాగ్యమొ 93

కోటి యెలుంగు లెత్తి ఋషికూటము సృష్టికి గూటికోసమై
యీ టకటొంకు లోకముప కేడ్గడ గమ్యము సూప ధర్మ శృం
గాటకముల్ శ్రుతుల్ తరచి కాంచి ప్రవృత్తి నివృత్తియన్ జగా
బాటలు రెండు సాటెను కృపాళురు వార లతీత లోకులున్. 94

ఆ శ్రుతిరథ్యలన్ దొరకి నట్టి యమోఘపు రెండు బాటలం
దశ్రమ సాధ్యమైనది మహా సుఖ దాయియు నైన దీ గృహ
స్థాశ్రమ మొక్కటే సుమి జయ మ్మగు నియ్యెద పుణ్య లోక ఘం
టా శ్రవణా స్పదమ్మగు గడాని భవంతియు ప్రేక్షకాళివై ! 95

ఈ భవంతికి జంటయే మంచి ముత్యాల
రంగవల్లిక లమర్పంగ వలయు
ఆ లోఁగిలే విల్వ టద్దమ్ముగా నందు
విష్ణు లోకమ్ము సూపింప వలయు
అభ్రంలిహా గ్రమౌ నా హర్మ్య మందెక్కి
యొక సత్య లోక మందుకొని వలయు
ఆ హజారమ్ములో నా హౌసు మువ్వన్నె
బావుటాంశ లమర్పంగ బడును

అతి దయారస మజ్జిత మ్మైన సత్య
శాంత్య హింసా పరీతాప పాదబమ్ము
ధార్మిక రసాయన మ్మన్న దది పునాది
గాఁ బ్రవర్తిల్లుఁ గావుత కాఁపురమన. 96

దారి టోయెడు వారికి ధర్మశాల
బాట లెఱుఁగని వారికి పాఠశాల
పరమ రోగులకును ధర్మ వైద్యశాల
గా భవంతిని మెఱయించుఁ గాక జంట. 97

ఉభయ వంశస్థుల నుద్ధరింపగఁ దగ్గ
భాగధేయత చానకే గల దిట
సౌశీల్య వతుల సంసార మాముష్మిక
నిశ్రేణి యగు మహదాశ్రమమ్ము
వీతిహోత్రుండు దీవించు గల్యాణమ్ము
ఘంటాపథమ్ము మోక్ష ప్రవృత్తి
వైవాహికీ మంత్ర భావ కళాతి పా
లనము పో ముక్తికి రాచబాట.

దేవు మృత్యుంజయుం బతిగా వరించి
భారతీయ పురంధ్రీ ప్రభావమునకు

మెఱుగు వెట్టెద నా దర్శ తరుణి నౌచు
ధర్మనిష్ఠకు భీతిల్లు కర్మ మేల? 98
ఒడి దుడుకుల పట్లఁ గుడి యెడమలు లేక
గృహము శోధించి సేవించుటకును
సంసార సామ్రాజ్య సార్వభౌముం డైన
పతి కుత్తమాంగమై వఱలు కొఱకు
పతికి గారమ్ముగా నతి ధార్మికము లైన
నెనరు భోగ్యాలు తిన్పించుటకును
హృదయమ్ముపై మృగీ మదము సింగారించి
యధరా ర్పణాపసరా దులకును.
దాసియై మంత్రి యౌచును తల్లి యగుచు
పతి కొఱకు మీఁదుగట్టిన బ్రదుకు వెలయు
మహిషి వెలయు గృహస్థాశ్రమము నివృత్తి
నెక్కఁగా ముందు మెట్టంపు నెంత్రు బుద్ధులు. 99
తపము మెచ్చుచు ధాత దౌర్భాగ్యులకు జగాల్
దుమ్ములో గలియు వరమ్ము లిచ్చు
అర్హతా నర్హత లరయక దేవేంద్రుఁ
డాజ్ఞాపనలు సేవ కాళి కిడును
మంచి చెడ్డలు విమర్శించక ముక్కంటి
ఎదుటి మొవ్వులనె దహింపఁ జేయు
కచ చూచుకము లందు కిచకిచల్ చిలికించి
గొల్ల కన్నెల యొడల్ గిల్లును హరి.
ప్రేమ వైచితి నీవు గుర్తింతె! అద్ది
లైంగికా లైంగికమ్ముల బ్రబలు రెంట
లైంగికము పాశవిక మానుషంగిక మట
భంగ మెఱుగని శుభమ హోరంగు లేదు. 100

లైంగికము గాని రెండవ ప్రణయ మందు
చేతనా చేతనాంతర చింత లేదు
కోఁడె త్రాఁచును ముద్దిడికొను శివుండు;
మేఘుఁగని పురి విప్పు నెమిళ్ళు లేవె! 101

ప్రణయ తత్వార్థమునకు నిర్వచనముగను
దంపతి పదార్థమునకు నాదర్శముగను
జ్ఞాన సంస్కృతి కేను వ్యాఖ్యానముగను
సర్వ మాంగళ్య జన్మము సంతరింతు

అంద్రు "కార్యేషు దాసీ" యటంచు, కాని
మదిని తలఁపరె " కరణేషు మంత్రి " యనుట
బాధ్యతలు గౌరవాల్ కల భార్య లేక
మంత్రి లేని రాజ్యమ్ము సంసార మనిన. 102

వెన్ను ఱొమ్మాని భార్య నవ్వించు, నలువ
రసనపై కెక్కి వాణి గారాలు కుడుచు
చంద్ర శేఖరునకు మాత్ర సరసముంకు
ప్రేయసీమణి వందటే వెట్టికుట్టి.' 103

అన నసు బ్రహ్మచారి వహావా ! శివు నెవ్వ రెఱుంగ రిఁదు ; నే
ననుకొని నంతయైనది సుమా ! పరిభావిత వయ్యు వానికై
పెనఁగుట సిగ్గు సిగ్గతఁడు పెద్ద యమంగళ మూర్తి యిద్ది నీ
జనకుఁ డెఱుంగునా ! తన దెసన్ శివుఁ డల్లుఁడుగా రుచించునా ! 104

వేసము నివాసమున్ సహ
వాసులును వసాన మట్టె వారువమున్ సే
బాసు బలే, వరు సిరి. పరి
హాస రసాభాసములకు నైక్యము ప్రబ్బెన్. 105

మర్త్య లోకమునందు పుట్టి ముద్దుల మధ్య
పుట్టుటయే మొట్ట మొదటి తప్పు
పుట్టెనో ! కష్టాల పుట్టయౌ స్త్రీ జాతి
ప్రభవించుటనఁ దరువాతి తప్పు
ప్రభవించుచో ! మహా పాతకములు గంతు
భవ వార్ధి కాంక్ష యా పైని తప్పు
పోషింపఁ బడుగాక గర్భ దరిద్రుని
ముద్దు లాసించుట పెద్ద తప్పు

ప్రియపు చేరాలి రెండవ పెండ్లి కొడుకు
తాళిపై నాస తప్పుపైఁ దప్పు తన్వి
హేషమాణ జుహూరాణ దృశ్యమాన
జీవిత మ్మభిలషింపుమా చిగురుఁబోడి. 106

కాంతి వెదజల్లు జంద్ర రేఖయును లోక
మోహనమ్మైన నీ జగా ముద్దు మోము,
ఈ దరిద్ర ముఖ మ్మాశ్రయించు టరయ.
జాలి పొరలాడు నెంత కసాయి కేని 107

చలువ రా పూశయ్య చరియించు బారాణి
పదములు కాఁటిలో మెదలఁ దగవు
కలహంస చిత్రాలు కల పట్టు జీరను
రక్తపు గజచర్మ రాయ తగదు
పెండ్లిఁ గంకణములు వెలయు పాణికి పాప
కడియాల కే ల్పొందు వెడఁగుఁ దనము.
శ్రీచందనము గుబాళించు బాలిండ్లపై
కాఁటి పీనుఁగు బూదె కాదు పూయ

దిగ్గజమ్ము నధిష్ఠింపఁ దగ్గ నీవు
గంగిరెద్దెక్కి బాట నేఁగంగ జూచి
సవ్వరా ! లజ్జ యింత కన్నన్ మతేమి !
పిచ్చి యెత్తెనె ! ఏల యీ వెఱ్ఱితనము 108

నే నన్నా; నని కోపగింపకుము ! దేవీ; కట్టుకోఁ దగ్గ బ
ట్టైనన్ లేని దిగంబరుం డనుదురే హాస్యోక్తి కా దద్ది నీ
నీనుల్ విన్నవా లేదొ ! తిండి యెటకున్ బిచ్చమ్ముకై పోసిచో
లేనే లేదట; పుట్టె పాత్రము "కపాలీ !" యందు రద్దాననే ! 109

నిదుర పోవుచునుండు నుదుటి వంకర కన్ను
ముఖమున కేహ్యాత్వమును ఘటించు
జననీ జనకు లేరొ జన్మ స్థల మ్మేదొ
ఎప్పు డెచ్చట పుట్టె నేరికెఱుక,
బికిరాల మారియై పెనఁగు లాగుట గాని
యక్షరా భ్యాస మ్మై సట్లు లేదు.
గోఁచిపాతయుఁ బూరి కొంపయు లేని ది
గంబరిత్వము చాటు సతని సిరిని.

తల్లి వాంఛించు ధన మేని, తండ్రి కోరు
విద్య యేనియో, కన్య గర్వింపఁ దగిన
రూపమేనియో, బంధుగుల్ కోరు కొలమ
యేని, కలదొక్కొ; నీవు వరించు దొరకు. 110

కాఁటి బూడెద బుస్సన్న కౌఁగిటికిని
మంగళ ప్రదమైన నీ యంగములకు
పోల్కెయే లేదు. తగద టు మ్ముటికిబుద్ధి
కైకొనరు హోమసమిధగా గాఁటికొఱవి, 111

కరభోరూ! నవ యౌవనార్భటము భాగ్య మ్మెల్ల సన్టేటిలో
బురదన్ త్రొచ్చిన నూతిలో దిగఁబడం బోవం గనుల్ కట్టి యీ
నెరసుల్ నీపయి రుప్పితిన్. చిగురుఁబోఁణీ! కీరవాణీ! నెఱా
దురుసుల్ నా నుడు లైన నీ కెటులు నా త్రోవే తువం దిక్కగున్. 112

పదిపదిం దిట్టి పట్టి కొట్టుదువు గాక
అజ్ఞురాలవు నీవు. సర్వజ్ఞుఁ డేను.
శలభ మగ్నిని బడఁ జూచి సైపనట్లు
భవ దవమ్మునఁబడు నిన్ సహింపన నవోఢ. 113

జగ దాధారుఁడు నిత్య సౌఖ్య లహరీ సర్వస్వ నాథుండు శ్రీ
నిగమాంత ప్రతిపాద్యమాన సుషమా నేతృండు ముక్కంటి కీ
నగలున్ నాణెములున్ నవోఢలు జనానా లందులావణ్యముల్
సొగటాల్ హౌసులు దబ్బరల్; సొగసు వాల్చూపుల్ నెఱా సెబ్బరల్ 114

నేఁ దప మ్మెల్ల వెచ్చించి నిన్నుఁ గాఁచు
పెద్దగాఁ జేతుఁ బ్రాయోప వేశ మేని
అవసరమ్మైన నేన పెండ్లాడ వలయు;
లేదు కాద పరోపకా రాధికమన 115

వణఁకు బెదవిని తాండవించినది కనుక.
కుటిల కుంచిత మయ్యె భ్రూకసంస లతిక
చింత బిచ్చగు గన్దోయి చెంగలించి
వక్రిత మ్మయ్యె; గౌరి కా వడుఁగు కతన. 116

బుడిబుడి బడుఁగు లెడంగా
గడబిడ దడ బడెడె నూసుఁ గారించుటకా!
వడివడిఁ గొంప మునింగిన
నడువున జేరుకొని నావు శ్వాసము లణఁగన్. 117

మతిరరి మెతక వడుంగా
బ్రతుకున కుద్ధారకుండు పరమేశ్వరుఁడే
మతిఁ జెఱచు జెడగరమ్ములు
కతికి యతికి కుతుక వతుఁ కల మార్చెదవా ! 118

పురహరు చరిత మెఱుంగఁగ
దిరమా ! కుఱువాని కిందుధరు వృత్తాంత
మ్మఱచేతి యమృతఫలమా
పురాకృతము పల్కుమారి మురియుట రాదే 119

ఎవ్వ రీవృక్షమలందు తాదృశలు నేరి
కోరి వరియింపఁ దగిన శృంగార వీర
లాభముల్ వక్కణింపు ! కల్యాణి ; ఇంక
మెదడు రెచ్చించ కీవు నా పదము వినుము, 120

అత్యావశ్యక నశ్వరమ్ము లిల దృశ్యాల్ పంచ భూతాత్మకాల్
సత్యాభాస విషాద పుచ్ఛములు. సంసారమ్ము నిశ్రేణి త
త్సత్యానంద మహా జగ జ్జిగమిషా సౌందర్య జీవాళికి
ప్రత్యేకాశయ వల్లి మాదృశల భావ మ్మందు బుష్పించెడిన్ 121

నన యొండు లోపైన నయన కహ్లార ము
త్పాటించి పూజించె భవుని హరియు
శివనాట్యమున జాఱు చితి భస్మ ముక్కోటి
దేవతలున్ శిరసా వహింత్రు
చౌదంతిపై వచ్చి సాష్టాంగపడు నింద్రుఁ
డెద్దెక్కి పోవు మహేశ్వరునకు
ఆత్మ భూజన్మకునైన హేతువు శివుం
డన్నచో శివు జన్మ నరయు టెట్లు !

వాదముల బనిలేదు; నా భావ భర్త
శివుడె నీవెంత కంఠము చించు కొనిన;
శివుని సింగారమొండె రుచించు నాకు
జగమునకు జంకు నొక్కొ- స్వేచ్ఛా ప్రవృత్తి. 122

ఈశుం డెంత దరిద్రుఁడైనను సతండే సర్వ సంపత్ప్రభుం
డీశుం డెల్ల జగత్ప్రభుండు మనసంబే కొంపయౌ గాక; త
త్ప్రాశస్త్యాశిష మొక్కఁడే జగముకల్యాణాలు పండించు; స
ర్వేశుండెందు నమంగళుం డనుట వింటే పాప మెవ్వారికిన్. 123

అక్షరాభ్యాస మైన లేదందు గాని
ఇతఁడె సర్వజ్ఞుఁడంట విన్పింప ఉపమె
అవ్యయుఁ డనంతుఁ డజుఁడు ననాది వాని
కక్షరాభ్యాసమున కిందు దక్షుఁ డెవఁడు! 124

శివ యథార్థ్యము తత్స్వరూపమును వర్ణింపంగ శక్యమ్మె? ప
ట్టు వసానాల్ గజ చర్మ మట్లు కనుపట్టున్ త్రాఁచుపాముల్ మహా
ధవళా లంకరణమ్ము లొక్కటిగనే తారాడు, తాన్చున్ కపా
ల వరిష్ఠమ్మును కంచమ; ట్లయినసుం బ్రాధన్య మవ్వానిదే. 125

ప్రేమ గ్రుడ్డిది యంచు వర్ణింత్రు గాని
దాని యెడలెల్ల కలవు నేత్రములు వేయి;
అట్టి ప్రణయాన శివున కర్ధాంగి నౌచుఁ
బెంచు కొందు బాలిచ్చి విరించి సృష్టి. 126

గజ చర్మ ముడిపి బంగారు పుట్టమ్ములు
కట్టింపఁ గలఁ గళకంఠ చేత
వల్లకాఁటిని దాఁటి ప్రభుఁడు నా సౌరుచేఁ
గైలాస సౌధాల గాఁపురించు

నతిరోక సౌందర్య మైన యర్ధాంగి కా
త్రాఁచులు మంచి ముత్యాల సరులు
ముష్టి కపాలంపు ముద్ద నాదు సుమాళ
మునకు సుధా ధార ప్రోపు వెట్టు

ఆత్మభూ భస్మముం గన్నులార గాంచి
నది మొదల్ వ్రజి తపమువఁ బదిలపడుట
వ్యర్ధమా! శచీ వాక్కు నిరర్ధకమ్మొ!
బూటక మ్మొనె! ఆకాశమున వచస్సు 127

"ఓసీ! చెలీ! వటుం డిట నెదో మఱి నా కొఱకూసు లాడఁగా
బో సధరోష్ఠ మెల్లఁ గదుపున్; మెడఁ బట్టి జరీన గెంటు మీ
కూసును; పెద్దలం గుఱిచి కూసెడు కూఁతలు విన్న వారికిన్
దోసము, పోనిగెంట కతిథుల్; మనమే యిటనుండి పోదమున్" 128

అనుచు బాలిండ్ల జాఱు పైఁటను సడల్చి
మొగముఁ ద్రిప్పించు కొనుచుఁ బోఁబోవు చుండ
నుమకు సాక్షాత్కరించె నా వ్యోమకేశుఁ
డత్యధిక దివ్య సౌందర్య మధిగమించి. 129

"త్రాహి క్రోధం ప్రభో సంహర" యని నాడు
గోలఁబెట్టిన పెద్ద కంఠాల వారు
పారిజాత ప్రసూన మందార గుచ్ఛ
మాలికా వర్షులై నేఁడు తేలినారు. 130

మత్తకోకిల.

సుందరాంగిని సిగ్గుసుందరి చూఱగొన్నది; కావుటన్
ముందు కేఁగఁగ లేక వెన్కకు బోవ లేకయు నక్కజ
మ్మంది పర్వత మడ్డగించు మహాపగా గతి నాగె నా
యిందు శేఖరు చంద్రికా స్మిత యే పదమ్ములఁ జూచుచున్ 131

నేఁటి నుండియు నిశ్చయమ్ముగ నీకు దాసుఁడ సుందరీ !
మేటి నిష్ఫల కమ్ముకొంటిని మెచ్చి యిచ్చితి మేను. ము
క్కోటిదేవత లెల్లరున్ గుమిగూడి మ్రొక్కెదు రెప్పు మి
న్నేటి కన్నె కిరీట మౌనిఁక నీ కటం చపుఁ డాడఁగా 132

చెఱకు విల్కాని భస్మీభూతమౌ నాటి
బాధ నేటికిఁ బటాపంచ లయ్యె
రతి విలాపమ్ములో హుతమైన యువ మతి
నగ్నిహోత్రమ్ము చల్లారె నేఁడు
మండు టెండలలోన జండ భానుని తోడ
రాపాడి తపియించు శ్రమము సనుెె,
గజగజగా మంచు కారు కాలాన ద
పించిన వెత యెల్ల పిలుకుమాఱె.

తల్లిదండ్రుల మాట కాదని లతాంగి
యేఱువార్చు కష్టమ్ము గట్టెక్కి పోయె.
గోర్కె ఫలియించుచో నగ్ని గుండ మందు
మాడిన శ్రమమ్ములున్ మటుమాయ మగును 133

శ్రీ గౌరవ పాత్రాతి
ప్రాగల్భ్య ! ముముక్షు కవి జవాది పరిమళ
శ్రీగుణ కల్పజనీ !" "వం
దే" గోవిందాపదాన నికష గ్రావా ! 134

ఓం

తురీయాశ్వాసము

శ్రీ స్మేరాస్య సవిస్మయ
సస్మిత దృగ్ద్రశ్య సంసిషాధయిషువు నా
కస్మిక సిద్ధు నొసర్చు మ
హా స్మృతి పథ దేవ! హనుమయా! వినుమయ్యా!

ధర్మపాలనము :

"తల్లి దండ్రుల కెట్టి సంతతి కతాన
సుకము కల్గదో యద్ది పశు క్రియమ్మ
కూడ కాదని నాకు బల్కుటకుఁ దగిన
యాజ్ఞ గైసేయ శంకరా ప్రాంజలింపు! 2

నను నావారలు ముద్దుఁజూపు పదిసంధ్యల్ దాటి పోగా నటే
చనియెన్ రోజులు నాల్గు వారు నను శిక్షా వ్యాపృతిం బెంప నెం
చను నీ మీఁదట నా మనమ్ము "[illegible]రోజున్" వారి పాదాల గుం
దనపుం బూవుల పూజ సల్పఁగ మహా ధర్మమ్మదే కాదటే. 3

మలదుర్గంధము మూత్రకశ్మలత శ్లేష్మమ్మం దసహ్యమ్ములున్
జలుబుల్ రోఁతయు వాంతు లేహ్యమును నిచ్చల్ సైచి ముద్దాడుచున్
పలు బాధల్ పడి జీవితమ్మునకు విజ్ఞానార్జ నార్థమ్ము వి
ద్యల నేర్పింపఁగ నష్ట కష్టముల లోనౌ వారు సామాన్యులా? 4

గ్రహ బాధాళియు దృష్టి దోషములు కార్కశ్యమ్ములున్ మృత్యు వో
ర హఠా ద్రౌద్ర విజృంభణమ్ములు రుజార్భాటమ్ములున్ లీలఁగా
సహియింపన్ సుసుతా విధానమును వాత్సల్యాగ్ని మంత్రమ్ములున్,
వహియించుం గద, అట్టి జంట ఋణ మార్పన్ శక్యమే యేరికిన్. 5

ప్రాణమునకుఁ బ్రాణముగా జ్ఞానమ్మిడి పెంచి తా మొకానొక ధిషణా
మాణిక్యమునకు సుత నొక రాణిగ నమకూర్చు వారు లాతుల తులయే.

తల్లి దండ్రుల పట్ల గృతజ్ఞ బుద్ధి
నిలిపి న న్నుద్ధరింపఁగాఁ గొలుతు నిన్ను
నిత్య మగు నిద్ది సార్వజనీన నీతి
తల్లిదండ్రుల చరిత క్రొత్తయె మహాత్మ. 7

కుడి యెడమల్ తలంపకతికోమల పేశల మైన శైలి నొ
త్తిడి సడి సుంత చూపక ప్రతిక్షణముం గనిపెట్టుకొంచు నే
ర్పడిఁ దడబాటులేక యువరాజువలెం గనుఱెప్పఁ రీతిఁ బ్రే
ముడి ముడివైచి ప్రోచిన విభుల్ తలిదండ్రు లనంగ మాటలా! 8

ఇరువురి యందుఁ దల్లి కడు హెచ్చు; గురుత్వము దాల్చు; నామె దు
ర్భర చరిత మ్మనూహ్య మపురా! నవ మాసము లొక్క జన్మ; మా
పురుటి కథా తిబాధ కలపుల్ కడు ఘోరము; వాని సైచి నన్
ధరణిని వైచినట్టి నెఱదైవము సాక్షిగఁ దాళిఁ గట్టుఁడీ. 9

పెంచుకొందురు పో ఫలాపేక్ష లేక
చచ్చిచెడి తల్లిదండ్రు లీ సంతు నెల్ల,
నీవు సర్వజ్ఞుఁడవు కాని దేవదేవ!
తల్లిపాలు నెఱుంగని దైవ మీవు. 10

"అమ్మ" పదమునఁ గల్గు తియ్యం దనమ్ము
"అమ్మ" యందలి మాధుర్య మరయ లేఁడు,
పెంపఁ బడలేదు! జగ మెల్లఁ బెంచుకొనును;
బాల్య మెఱుఁగని విభుఁడు మా బావగారు. 11

నను గన్నట్టి మహానుభావు లనుసంధానింపఁ బాణౌకృతిన్
నెనరాసం గన ధర్మ. మిర్వు రను సంధింపంగ వారర్హు లీ
మనలం గూరిచి వారు ధన్యులయి సంబాళింత్రు వంశమ్ము; కా
నన నందియ్యెడ మాఱుమూల మన కానందమ్ము రాణించునా! 12

అన్యోన్య మ్మొకటై ధరిత్రి కొక ప్రేమాదర్శ పాఠమ్ముగా
ధన్యత్వమ్ము గడించికొందము, మహాదాంపత్య ధౌరేయ మూ
ర్ధన్యత్వమ్ము వహింత; మార్యుఁడగు మా తండ్రిన్ జొహారించి యీ
కన్యాదాన ఫలమ్ము నాతని కనుగ్రాహ్యమ్ము సర్వేశ్వరా ! 13

అతని కాన యిచ్చి యలకాధిపతి తోడఁ
దరలి రండు; మీకుఁ దగిన రీతి
సర్వ పాలకునకు పర్వతేశానుండు
కన్య నిచ్చుకొనును కాళ్ళు కడిగి. 14

మంచి చెడ్డ లెఱుఁగు మర్యాద లెఱుఁగును,
తారతమ్య మెఱుఁగు తండ్రి యతఁడు,
తనయఁ దనియఁజేయ దక్షుండు మా తండ్రి
దక్షు నట్లు గర్వ పక్షి గాఁడు." 15

అనుచుఁ జెలికత్తె నోట మాటాడె గౌరి
తహతహ కతానఁ దన పరాత్పరుని తోడ
ఆమనిం గొమ్మ కోకి లాస్యమున పలికి
కులికి విలసిల్లు సామ్యము వెలయు నట్లు. 16

సంఘాతలు :

అదితి ప్రాణ సఖుండు, శ్రీమ దనసూయా ప్రేయసుండున్, సుశీ
ల ధవుం, డల్ల కుముద్వతీ ప్రియుఁ, డహల్యాజాని, శ్రీ రేణుకా
హృదయాధీశుఁ, డరుంధతీ పతి, మహర్షి శ్రేణి విన్వీథి నుం
డి దిగెన్ మంజుల సామగాన లహరీ డిండీర భాండారమై. 17

కశ్య పాత్రి భరద్వాజ కౌశికులును
గౌతముఁడు గంగ్రగొడ్డలితాత తండ్రి,
శ్రీ వశిష్ఠుఁడు నను సప్తఋషులు దిగిరి
ప్రథిత గమకాల సప్త స్వరమ్ము లట్లు
శంకర స్వామి లోలోన సంస్మరింప. 18

కొదమ దిగ్గజ మద ఘుమంఘుమల జిమ్మ
కల్పపుష్పాలు హాల్లీసకమ్ము లాడు
గగన గంగానదీ తరంగాల మునుఁగు
ఋషులు ప్రత్యక్ష మైరి మహేశ్వరునకు. 19

ద్విపద:

ముత్తెంపు జన్నిదమ్ములు దాల్చినారు.
పుత్తడి సాలువుల్ మొలఁ గప్పుకొనిరి.
రతనాల జపమాలలను గేల నంది
అచ్చ వానప్రస్థ మాశ్రయించు కొని
ఇచ్చ వచ్చిన కల్ప వృక్షమ్ము లైరి. 20

సవిత గుఱ్ఱాలఁ గ్రిందుగా సాఁగ నిచ్చి
రథము కుంచించి జెండా మలంచి వంచి
అఱ్ఱు పైకెత్తి మ్రొక్కి తారాధ వలయు?
ఋషులు ప్రత్యక్ష మైరి మహేశ్వరునకు. 21

ద్విపద:

ప్రళయమ్ము నందేని వసుధ చెంగటనె
అల మహాక్రోడ దంష్ట్రాంతర మ్మందు
విశ్రమించెడి ఋషుల్ వెలిసి నారెదుట
విశ్రుతుల్ భావిలోఁ బెద్ద స్రష్ట లఁటె.

శ్రీచిందు తప మెంత సిద్ధించుఁ గాక,
పూచి కాచి ఫలించి మోడెక్కు గాక!
తనివి తీరక సదా తప మొనరించు
మునులు విచ్చేసి రా ప్రోడ సన్నిధికి. 23

నభము మెఱయించి వచ్చు చున్నట్టి వారి
మధ్యఁగా నొక్క సాధ్వి చమత్కరించె,
కన్నుకమలాలు పతి పాద కమలములను
కౌఁగిలించు నరుంధతీ కాంత యామె. 24

స్త్రీ పుంసాది విభేద దృష్టి రహితుల్ శ్రేష్ఠుల్, మహేశానుఁడా
యాపెన్ మౌనులతో సమానమగు మర్యాదన్ సమీక్షించె, ను
ద్దీపించెన్ ఋషి మధ్య నామె గనఁ బత్నీ వాంఛ భస్మీకృత
శ్రీ పుష్పాస్త్రునకున్, సుపత్ని పురుష శ్రీ హేతు సర్వస్వమౌ. 25

"మా వేద జప హోమ కేవలత్వమ్ములు
నేఁడు గదా ఫలించినవి కనుట,
లోకేశు లందక శోకించు నీ మనః
పీఠాస మమ్ము నిల్పితివి భళిర!
ఎతనిలో నీవుందు వతనిది గొప్ప, నీ
కోరుట గొప్పపై గొప్ప మాకు,
తప నాములకు మించు తా "వసల్" మాది నేఁ
డున్నతో న్నతము నీ యూహ కతన
నీవు మమ్మిట్లు తలఁచిన నెమ్మి కల్మి
మా మహిమ లోఁతు మే మానలే మయితిమి,
పెద్దలకు నచ్చుటయె తన పెద్దతనము
కోటి కెక్కిన దనుటకు గీఁటురాయి. 26

ద్విపద:

నీ దర్శనమున మా మోద మెంతటిదొ!
మనవి చేయుట లేల! మన సంత నీదె,
ని న్నెంత చూచిన ని న్నెఱుంగ మయ!
తెలుపుము నిను నీవ ధీ విమానుఁడవు. 27
మూర్తి త్రయాత్మిక మూర్తి వీవు గద
కర్తదో భర్తదో హర్తదో మాకు
ప్రత్యక్ష మైన యీ భాగమ్ము నేఁడు
సత్యమ్ము నెఱుఁగ మో జాహ్నవీ శీర్ష. 28

ఎంత కెంతేని గ్రహింపఁగా రాని
దింతలో మా మతి కెల్లెక్కఁ గాన
ఈ ప్రశ్న వదలి మ మ్మేల రావింతొ
కార్యమ్ము నెలవిచ్చి శిక్షింపుఁ "డనఁగ. 29

"నిర్లిప్తుండవ నిరాశ్రయుండవ ననుసంధింపం బ్రపంచమ్ములో
దౌర్లభ్యమ్ములు నాకు లే వనుకొనం జాలున్ శరీ రాప్త కాం
త ర్థీనార్థము, లోక సౌఖ్యముల కన్నన్ సాధ్య మే ముండెడిన్
స్వ ర్లోకేశ ముఖా ర్త నాదముల సంభావింప వద్దా ; ఋషుల్. 30

దప్పికఁ జిక్కి సొక్కి జలదమ్మును మ్రొక్కెడి చాతకమ్ములై
యుప్పెన ముప్పునం బడి "మొఱో" యను జీవులు వోలె రాక్షసు
గుప్పిటఁ బట్టఁగా సుర "లలో" మని చిక్కని మాసటీని నా
తెప్పను బో ల్దణాయని బొరిందొరి కోరి రుదింత్రు వేసటన్, 31

తాదృగ్భండన సింహసంహనన మూర్ధన్యున్ సురానీకినీ
నాథున్ శ్రీ హిమవ త్సుతా ప్రణయ సంతానమ్ముగ్గా నేను నే
నైదైవారి సృజించు కోసర మవశ్యా యాద్రిజన్, యాజకుల్
సాధింపం దగు నగ్నికై యరణి కాష్ఠ మ్మట్లుగాఁ గోరుదున్. 32

యాచింపన్వలె నేనుగాఁగ దుహినాహార్యగ్రణిన్ మీరు మీ
వాచస్పత్యములన్ వెలార్పఁ దగు; సంభావించి యుష్మాదృశుల్
"హూచీగా" నగు జంటలో విటతటంబుల్ పాడుకో జాల వా
లోచింపం దగ; దా మహాత్ముఁ డతి కల్యాం డన్ని లోకమ్ములన్. 33

ఆదుకొని మీర లేఁగి కల్యాణ కార్య
కారులై రండు: ఆ మహా ధీరు తోడ
పల్కఁదగు పల్కు మీకు జెప్పంగ వలెనె ;
మీ వచస్సే కదా ; సర్వ దేవ రక్ష. 34

స్ఫటికాకార యరుంధతీ సతియు మీ ప్రాపై జగా పాత్రగా
సటియింపందగు; పెండ్లికార్య మనుసంధానింప ముత్తైదువల్
పటకాలన్ హవణించు కొంచుఁ దటకా పాటొందగాఁ జేతురే!
ఘటనా పాటవ చాకచక్యపు టయస్కాంతాలు కాంతల్ కదా! 35

ఏఁగి శుభము తెండు, ఈ మహాకోశీ న
దీ ప్రపాతమునకు తెమిలి రండు,
"భేషు" లొల్కునట్టి, ఓషధి ప్రస్థమ్ము
రాజధాని శైల రాజునకు కన. 36

గంగోత్తుంసము కోదెత్రాఁచు జట సింగారించి పాదోధి నై
షంగ స్వామియుఁ బెండ్లి బేరముల కుత్సాహించె నంచే సతీ
సాంగత్యమ్మున మౌను లేని నవలా సయ్యాటకున్ లొంగి రన్
బెంగన్ సిగ్గును వీడినారు తమ పెండ్లిన్ లోన నగ్గించుచున్. 37

సంధానము

అమరావతీ పురీ రమణీయతను ద్రొక్కి
యలకాపురీ శోభ నతకరించు,
చదలేటి పరిఖ; వజ్రమ్ముల ప్రహరీలు;
లోన నోషధి లతల్ హొయల మెఱుపు,
కొదమ సింగపుఁ బిల్ల గున్న యేన్గు వ నాటి;
ఖనిజమ్ము లచటి కేంఖాణ సమితి,
యక్ష కింపురుషాదు లచ్చటి పౌరాళి
వన దేవతలె యందు భామ లెల్ల,
సౌధ శిఖరాలపై మేఘ సభల సద్దు
"తద్ధిమిత" లందు గర్జిత ధ్వనుల మధ్య
హస్త సంస్ఫోటన క్రియా వ్యంజితములు
బహు విచిత్రమ్ము లోషధిప్రస్థ రుచులు. 38

చ తు ర్థా శ్వా స ము

సురశాఖ వ్రేలాడు హరుస్లైన వలెవాట్లు
ప్రాకృతికాలు పతాకము లంట
స్ఫటిక సౌధాలలో ప్రతిబింబ మిడు తార
లచట పుష్ప ఫలో పహారము లంట
ఘోర రాత్రులం దృణ జ్యోతిః ప్రకాశాలె
యభిసారికలకు దీపాంకురములు
విద్యాధరుల్ కల్ప వృక్షాల నీడల
బాటసారులుగం గన్పట్టుదు రంట.
యౌవనము కన్న లేంత ప్రాయమ్మె లేని
పుష్ప ధన్వుని కన్న యముండు లేని
సురతపున్ లాహిరీ మించి చొక్కు లేని
పరమ సుఖ నిధి యోషధి ప్రస్థపురము. 39

బొమలు ముడివైచి పంట నోష్ఠము పెనంచి
విద్రిచి యెద్రుచుచుం జూపుదు వ్రేల నద్రిచి
గ్రుద్దు లుబ్బించి పద్రిచెడి కుల్కుటాండ్రం
బ్రియులు దయ వచ్చు దాంక ప్రార్థింతు రచట. 40

గంధమాదన పర్వతా కార మెల్ల
భుగభుగలు వీచు పురవీథిం బూలతోంట;
ఆ పురముం జూచి మునులు చోద్యమ్మ నంది,
ఋషుల కా స్వర్గ కాంక్ష వెట్టితన మనిరి. 41

వ్రాలిరి పర్వతేశ్వరు దివాణము ముంగల దేవిడీ కవా
టాలకు మధ్య చిత్రపుం బటమ్మున వెల్గెడి సప్త జిహ్వాక
జ్వాల వెలార్చు నగ్నుల పసందున సప్త ఋషుల్; జటా కలా
పాల ధళంధళల్ మెఱయం బై కెగంజూడంగ ద్వార పాలకుల్. 42

"కిసలయమ్ములు లేక కుసుమమ్ములును లేక
ప్రభవించు నట్టి పుష్పమ్ము వోలె
శ్రావణమ్మును లేక జలదమ్ములును లేక
జలజల కురియు వర్షమ్ము భాతి
పుణ్య మేమియు లేక వ్యోమ యానము లేక
నరుఁడు స్వర్గమ్ము కన్నట్టి తీరు
ఆచార్యుఁడును లేక యధిక సంస్కృతి లేక
మూఢుఁడు జ్ఞానియై పొంగు పోల్కె.
మంత్ర సిద్ధి లేక తంత్ర యోగము లేక
యినుము పసిఁడి యౌచు నెసఁగి నట్లు
తమ హఠా చ్చిత్రిత మ్మైన దర్శనమున
క్రొత్త తేజమ్మెదో మాకు గుబురు కొనియె. 43

ద్విపద:

మీ పదాబ్జాలు నా మేన నిల్పితిరి
పాపాలు నశియించి పరిశుద్ధుఁ డైతి
నేఁడు మొదల్ నన్ను నిఖిల జగమ్ము
వేఁడుకొనున్ మోక్ష పీఠమ్ము పొందె
పూజ్యులు కల తావె పుణ్య తీర్థమ్ము
భోజ్య రాజ్యమ్ము ముముక్షుల కంద్రు. 44

గంగవాహిని నా యుత్తమాంగ మందు
పడి పవిత్రమ్ము చేసె. నీ పైని నన్ను
ప్రత్యణు పవిత్రుఁ జేయు పురంధ్రి తోడి
సప్త ఋషి పాద కమలాల జాఱు జలము. 45

మీ దయా భావమునకు నా మేన నుండి
పొంగి పైఁబడి పొరలెడి ముదము మోయ
నష్ట కకు బంతముల దాఁక నావరిల్లు
నవయవమ్ములు సరిపడ వాయె నాకు. 46

కొండ మేనునఁ బాదాలు గ్రుచ్చినారు.
జన్మము తరించె నింక నా జంగమ స్వ
రూపముం గూడ మీ సేవలో మునింగి
ధన్య మగుఁగాక మౌని మూర్ధన్యులార ! 47

మీ పిసాళింపులకు నా సమీపగుహల
జీఁకటియు కాదు, నాలో వసించి యున్న
కటికచీఁకటి కూడ నిష్క్రాంత మయ్యెఁ
బైపయి రజస్సు పోవదా పదము లాన. 48

ఏమి పనులుండు దమకు నీదృశుని వలన
నున్నను నసంభవమ్మ కెందుండ బోవు,
ఇటకుఁ గేవల ముద్ధరించుటకె నాదు
నెదుట దయచేసినా రని యెంచు కొందు. 49

ఐననుం గాని వీని కేదేని సుంత
యాజ్ఞ యిడు డంచు బ్రార్థింతు సంజలించి:
ప్రభు దయా పాదపమును సేవకుఁడు త్రావ
పాత్ర యనఁగ నాజ్ఞాపింపఁ బడుట కాదె. 50

ఈమె సహధర్మచారిణి, ఇతఁడు నేన,
వంగడమునకు నిశ్వాస వాయు వేమె,
కన్య యల్లారు ముద్దుగా గన్న బిడ్డ,
ముదల యిడుఁడని గిరిరాజు మోఁకరింప. 51

"ముఖభుజా ! సఖ సుఖదమౌ ముఖము తోడి
శిఖర సదృశ మహౌన్నత్య శీలుఁడీవు,
ఇంతియే కాదు, నీవు మఱింత కన్న
కోటి రెట్లెక్కు డౌదార్య గుణము కలఁడు. 52

భూ భారమును నీవు మోయుచుండుట గదా
త్రాఁచునకున్ మాట దక్కుచుంటన్,
స్థిరముగా నిలుచున్న హరిచంద్రుడు నిన్ను నీ
కడుపు పంట గదా జగమ్ము లన్ని,
పాథోధి లొంగని నీదు సత్కీర్తిచే
నదులచే సృష్టి పునాన మగుట
హరి పాదముల గంగ యగు నాడువలె నేఁడు
నీ సిరస్సున గదా వాసి కెక్కు.
ఎల్ల నిండి యుండెనే హరి యను టొక్క
వామనా వతార భవము నంద
కాని, నీవు సర్వదా నిండి యున్నాడ
వెల్ల, నీదు శక్తి కెల్ల గలదె! 53

యజ్ఞ భోజనమునకు నాహ్వాన మంది
పసిఁడి కొండకు శిఖరాలు వంచినావు.
శైల రూపమ్ము నిష్ఠుర శిల మయ్యు
దివ్య రూపము కలదు భక్తికిఁ గొటారు 54

వినుము వినుమయ్య! మా రాక మనవి సేతు
మనుకొనని కార్య ఫలము నీ యదియ సుమ్మ.
ధాత్రిఁ గల్యాణ బోధన మాత్రమునకె
"హక్కుదారుల" మేము మా వాక్కు వినుము. 55

స్ఫటిక వర్ణము పైని జట కలంకార మౌ
మల్లె పూదండ జాబిల్లి తనకు,
నెని మిదైశ్వర్యాలకును దానె రారాజు
మిత్తి కుత్తుక మొత్తి హత్తు నతడు

ప్రభువు లెవ్వరు దాల్పరాని "సర్వజ్ఞ స-
ర్వేశ్వర" బిరుద మెద్దేని తనది
తన యష్టమూర్తులకును నైక్యత ఘటించి
ప్రాపంచికము లాగు ప్రభు వతండు
యోగు లెల్లరు ప్రణిధాన యోగ మూని
దేహమందు నన్వేషించు దివ్య దీప్తి
యాతఁడే సుమి విశ్వ కల్యాణ నేత
సర్వమంగళుఁ డాత, డభర్తుఁ డెపుడు. 56

సాక్షి త్సర్వ జగ న్నియామక కళా సాక్షిత్వ మవ్వాని దా
రక్షా శిక్షణ బాధ్యతల్ దనవి, తౌరాసాహ్వ వాగీశ ప
ద్మాక్షాదుల్ పడి మోఁకరించి వరముల్ ప్రార్థింతురే! ఆ విరూ
పాక్ష స్వామియె మా ముఖమ్మున మిమ్ముం బ్రార్థించు సద్గాంగికై, 57

వాగర్థంబుల భాతి నా కవను సంభావించు టత్యుత్తమం
బీ గౌరీ లలనో చితాద్భుత కళా హేవాక సంపత్తి య్యా
నాగా లంకృతికే మెలంగె, ప్రియ కన్యన్ వాని కర్పింపుమీ!
భోగ మ్మన్నది యింత కన్న గలుగం బో దెందు నెవ్వారికిన్. 58

ముద్దు బిడ్డకుఁ దగినట్టి మోహనుండు
పెనిమిటిగ దక్కుటే పెద్ద విందు నంగ
మేన మేన రోమాంచము లూను టరసి
భర్త యనుమతి వడసి యా వైపు తిరిగి
అంత నిట్టు లరుంధతి యందు కొనియె. 59

"ఈ రోజు మొదలు మీ గారాల బిడ్డకే
"జగదంబ" యను భాగ్య మెగసి పడుట
దేవ కోటీరాల దీప్తి రింఛోళి మీ
యమ్మాయి పాదాల యందు మెఱయు

నేఁడు మొదల్ సుమీ ! నిఖిల సృష్టికి మీరు
తాతలు మీ చిట్టితల్లి కతన
సకల లోకాతీతునకు మీ యనుఁగుఁ బాప
యర్ధాంగి యగు భాగ్య మలుము కొనును
ఎవనిని నుతింపఁ డతఁడు; నుతింపఁ బడును.
మ్రొక్కఁబడు గాని యొరులకు మ్రొక్కఁ డతఁడు;
నిను నుతించును; నిను మ్రొక్కు; నిను భజించు;
విశ్వగురునకు గురు వౌమి పిల్ల నిచ్చి; 60

పెండ్లి కూఁతు రపర్ణ; నీవే యొసంగు
వాఁడ; వీ మేము యాచక వర్గ మౌదు;
మీశ్వరుఁడు పెండ్లి కొడుకు "బలే" మఱింక
నీ కులోన్నతి నెవరు గణింప గలరు. 61

మన్మథుని దుమ్ము సేసిన మాసటీఁడు
తన్మయుండయి మీ కూఁతు భాగధగ్య
మునకు నున్మాదుఁడై లొంగి పోయె నసఁగ
నిట్టి సౌభాగ్య రేఖ మఱెందుఁ గందు. 62

ఫాలనేత్ర నేత్రాగ్నికి బ్రతిగ సతియు
నొసట గుంకుమ మంకెన్న కుసుమ మూను:
హిమగిరి కుమారికా చిత్రకము కపర్ది
కంటి మంటలతో నెలగాట మాడు.

ఆలోచింప విశేష మేమి కలదమ్మా ! యిందు, సర్వమ్ము నీ
రే లోడించిరి "ఓం తథాస్తు" నుచు నూరీకారముం దెల్పి యీ
లాలిత్యంపు నిధాన మైన నవలా లావణ్య రాశిన్ లస
ల్లీలా మానుష విగ్రహున్ శివున కర్పింపుండు కైంకర్యమా" 63

"అమ్మాయీ ! యిటు రమ్మ" టంచు దన హస్తాబ్జ ద్వయ మ్మెత్తి"దు
ర్గమ్మా ! ముద్దులగుమ్మ ! కుందనపుబొమ్మా !" యంచు లాలించుచున్
గమ్మం గమ్మనఁ గౌఁగిలించుకొని యంకాధిష్ఠితం జేసి కొం
చెమ్మెల్ దిద్దుచు ముద్దులాడ దొడఁగెన్ స్త్రీ రూప విద్యుల్లతన్, 64

"ఏమమ్మా !" ఇది మాదు కోడలని యూహింపంగ నత్యంతర
మ్మేమమ్మా !" యని మందహాసమున తల్లీ ! రమ్మ మాతో భవ
త్ప్రేమారామము పఠ్వ మైనదట; జంపిల్లన్ జగ త్సంస్మృతి
క్షేమాధారుని దీప్తికిన్ మలఁచుమీ శృంగార మర్ధాంగివై. 65

విచ్చిన కను కల్వ వెల్లువైన మరంద
ధారలే తమ సమాధానములుగ
పులకాంకురములతో దొలఁకాడు తనువల్లి
తత్తరపాటు ప్రత్యుత్తరముగ
అలవోక జంపతుల లన్యోన్య లావణ్య
పరవశ దృష్టి "జవాబు" గాగ
మాట రామికిఁ గన్ను తేటి రొదమ ఝూంక
రించుచే యురరీకరించుటలు గ

కంచు గంట వలెన్ ధ్వనియించు దివ్య
కావ్యమున వోలె, మాకు వ్యంగ్యమగు మీదు
వదనముల లోని భావమ్ము హృదయమునకు
నిల్వ టద్దమ్ము ముఖ మని నిర్వచింత్రు. 66

కర లీలాకమ లాతపత్రములు లెక్కం బెట్టు నమ్మాయి తా
శిరమున్ వంచుక తాత ప్రక్క నదిగో చేరెన్ స్మితాస్యాన, నీ
తరుణిం జూతువ దేల ! ఔ నవును తాతా ! ఎంత సంసారికే
నరయన్ కన్యల కార్యముల్ గఱుప నిల్లాండ్రే కదా నేత్రముల్. 67

ఏమేమో! మరియాద పట్టులు నిరీక్షింపం దగుంగాని సా
ధ్వీ మాణిక్యముగా పురాణిలు పురంధ్రీ ప్రాజ్ఞకున్ దృష్టిలో
మోహమున్ వాడగ వీఁగునా పతితలంపుల్ త్రోసిరాజై, కృత
ప్రామాణ్యముల్ దప ధారణీను ధరణీ దాసుల్ స్వ ధర్మాప్తికై." 68

అనఁగనె మౌను లెల్లరు, "తథాస్తు తథాస్తు తథాస్తు టం"చునుం
బనిగొని రైకకంఠ్యముగ, పర్వత నాథుఁడు ధర్మపత్ని యా
మెన గనరాని యా లో దదృష్టపు మత్తున నిట్టి వీరి కే
మన పలె సంచుసున్ మొరసులై నిలుచుండి విరాకుఁజెందుచున్. 69

"సాష్టాంగమ్ముగ సప్రమాణముగఁ గన్యా రత్న మర్పింతు; మ
యష్టైశ్వర్యము లాకళించుకొను విశ్వారాధ్య పాదాలు సం
తుష్ట స్వాంతులమై సుధం గడిగి యంతుంబొంతు లేనట్టి మేల్
పుష్టిన్ మోక్ష రమా తిసౌఖ్యమున కాపోసాస మం దాసమై. 70

మను ధర్మాదుల బాటలన్ జగతి "కోం సత్యం శివం సుందర"
మ్మని కాదా పసుబోధ, దాసుల దరిన్ ప్రార్థింపు లేలొక్కొ; శా
సనముంగా శిరసావహింతు భవ శాశాస్యమ్ము, కానిండు, నే
నును నీ నా సహ ధర్మచారిణియు నెంతో పూజ్యులైనా మిఁకన్. 71

మొన్న కంఠాత శింజాను బుగ్గిచేసి, నట్టి పున్కారి కేల వయ్యారి వాని
యూజవంజవమందునా యాత్మజాత కెంత సుఖమైన సర్వజ్ఞు డాత డౌట
సిరి రా మోకా లొడ్డెడి దురుసునుగాను నేమొ నట్టి దుందుడుకు తన
మ్మబివీస మైన లేదీ వరివస్యా భావు దరిని భవికుఁడ నైతిన్. 72

"బిడ్డా! నిన్ను మహేశ్వరేశ్వరునకే భిక్షమ్ము కై నేసి మ
మ్మడ్డాడించు మనోవ్యథన్ విడిచి దివ్యుల్ మౌను లడ్డంకులున్
కడ్డాయమ్ములు లేని యాచకులు కాఁగా ధన్యులైనార మే
విడ్డూరమ్ములు లేక శంకరుని తీవిం గాంచి వర్ధిల్లుమీ! 73

సద్దం గూరిచి మృత్యుజేత రతికిన్ సౌభాగ్య మర్థించుచున్
"లడ్డుం" బోరిన బిడ్డడం గని ధరా లావణ్య సంప్రాప్తికై
యొడ్డాణమ్ము బిగించి శంకరు నెదా హుందాలకుం దగ్గటుల్
తెడ్డున్ వీడక ముక్తి దె మ్మనుచు బోధించెన్ మమత్వమ్మునన్. 74

కుసుమేష్వాసు నిమేష కాలమున బొగ్గుం బుగ్గి గావించి యా
యసువుల్ దాఁచిన మేటి కీమె సతిగా; నాజీగనస్వామి ప్రే
యసిగా, నా నటరా ద్వధూటిగను: సాష్టాంగమ్ము లర్పించు నీ
పసిపిల్లం గని దీవెనల్ కురియఁగా ప్రార్థింతు మి మ్మార్యులన్. 75

లోక సంరక్షకమ్మైన వెలుంగు తపము
వీడి తమ రెల్లరింత నా ప్రియము దలఁచి
పడిన శ్రమ కేను తడబడి బిడియ పడుదు,
ఏమి గతి! నన్ను క్షమియింపుఁడీ;నుతింతు. 76

మత్తకోకిల:

మౌని చంద్రులు చంద్రమౌళి నుమా నవోఢను గూర్పఁగా
పూనినారు సరే! అరుంధతి మోము చెమ్మట వాఱగా
దాను నింతఁ బరిశ్రమించుట దైవ మెట్లు సహించునుం
గాని మాకది తీర్పరాని ఋణమ్ముగా" యని పేర్కొనన్. 77

"వరుఁడే యార్యుని గన్య ని మ్మనుచు సంప్రార్థించు నాచారపుం
బరిపాటిన్ దిగద్రొక్కి "చేబ"ని మహాభావుండు పుత్తెంచి నాఁ
డరయంగా నిది లోక రక్షక కళా వ్యాపారమే కాద! త
ద్గిరిశా రాధనమున్ గిరీశు సిరి నుద్వీక్షింతు మంచాడుచున్. 78

పరిపక్వ మ్మగు దీవనల్ తొలకరింపం జల్లి రాలోన దు
ర్భరమై మేనక కంట బాష్పములు రాలం జొచ్చె పె న్వెచ్చగా
పరమప్రేమము తల్లి ప్రేఁగుననె కన్పట్టుంగదా! మేన నొం
పఱి బెంబేలయి వెక్కి వెక్కి విలపింపంబోయె గూఁతుం గనన్. 79

అది యరుంధతి కనిపెట్టినది బిరాన
హర జటా జూట మా గంగ నాఁగినట్లు
పైఁట కొంగునఁ గన్నీటి వరద నాఁగి
చేరి యాశ్వాసమునకు గర్జించె నిట్లు. 80

"గాఢ ప్రేమ కుపజ్ఞయై సవతి చీకాకేఁడు విశ్వంభరా
వోఢన్ మిత్తిని మొత్తు నిల్లటికపున్ మోక్షకు, జామాతగా
వ్యోఢా లీఢు గడించినావు; మఱి యేలో బెంగటిల్లంగ" నాన్
ప్రౌఢాప ద్విషహిత్వమ్మున్ మెఱయ నారంభోక్తి యోదార్పుడున్; 81

మిసమిసలు గుల్కె నెఱ్ఱని నొసటి బొట్టు,
పసదయిన కొప్పు కప్పెను కుసుమ కాంతి,
ముక్కునన్ ముత్తెమున తెక్కు పక్కు మసడి
సద్దణాసయు, నూపురా యాత రవము;
నరసి తేరెను మేన కాశ్రు వలగ్న. 82

కన్యాదాతయుఁ బెండ్లి మూరుతము వక్కాణింపు దన్నంత నా
మాస్యల్ నాఁటికె మూఁటి పైదినములనన్ మాంగళ్య మౌహూర్తికా
ధ్వన్యాలోకము శోభసమ్మ్ర సుముహూర్త మ్మంచు వాక్రువ్వఁగా
"ధన్యోహ" మ్మని మ్రొక్కె నాతఁడు: తిరోధావించి రుద్దీనుతై. 83

కుతుక మ్మొప్పఁగ సప్తమౌనులు మహాకోశీ ప్రపాతమ్ము పై
కత వేదిన్ శివు ముంగటన్ దిగిరి; శ్రీ కల్యాణ గౌరీశు కా
కత సర్వస్వము విన్నవించుకొని యాకాశాంతరాళమ్ములో
బతగాతౌచుఁ బతంగ గోళమున పైపై నేఁగినా రంతనే, 84

పార్వతీ కాముకుఁడు బలవంత మెట్లొ
గడుపు కొనినాడు గడుపు యుగాలు వోలె.
ఔర! శృంగారమే మితిమీఱి నపుడు
అస్మ దాదుల గతి కేమి విస్మయంబు. 85

కళ్యాణ కావ్యము

పంచమాశ్వాసము

శ్రీసతి సుతు సత్రమ్ము సు
నాసీరా యుధమునుస్ తృణమ్ముగ నిలలో
వాసిం గనుచును సర్వ ది
శా సౌఖ్యము గూర్చు శర్వ శక్తీ! హనుమా!

ఆహ్వానము

శ్రీనానాసన భోగి పట్టుగొడుగై సేవించిశోభింప నే
త్రానందున్ గరుటాలమంతునిపత త్రాంతమ్మధిష్ఠించి నా
కైనాభాగ్యములీయవచ్చుమిము మో(కారింతు విచ్చేసి ల
క్ష్మీ నారాయణులార! మాపయిని రేకెత్తింపు(డా కేకరాల్

"సఖులై శీర్షము లూచుచున్ సుర ఋషీశానుల్ చతుర్వేదముల్
శిఖరమ్ముల్ ముఖరించి కొల్వ(గ మరాళీ వాహనా రూఢులై
శిఖి పింఛాళి సుఖాకరింప నిటు వేంచేయుండు వాణీ చతు
ర్ముఖులారా! ఇ(క పెండ్లి పెద్దలును కాబోల్ మీకు జోహారువుల్." 2

"చౌదంతిపై నూగి సాగు శచీ పురం
దరులార! రండు వందన శతమ్ము
జవముతో సాగు బుష్పక విమానమ్ముపై
నలకాధిపా! కొను మంజలింపు
మహిష ఘంటా క్వాణ మాంగళ్యమున వచ్చు
యమ ధర్మరాజ! సుస్వాగతమ్ము
మహతీ కళావతీ సహితమ్ముగా వచ్చు
దేవర్షులార! ఆతిథ్య మిదిగో!

నదుల హల్లీసకమ్ముల కదను తోడ
వచ్చు నో యాదసాంపతీ! ప్రణతి గొను''మ
టంచు నాహ్వాన మిడె మిటారించు పసిండి
తమ్మి పువ్వుల చదలేటి కమ్మనీట. 3

"తేజస్వంతుడు కర్మసాక్షియు ధరిత్రీ చక్షు వైనట్టి ఛా
యాజానీ! దయసేయు, మాత్మజకు గల్యాణమ్ము నాచేయు నీ
పూజల్ కైకొను సప్తసప్తుల రథమ్ముం దోలు మీ కుంటి "మం
తాజీ" నేని కనీసముం బనుప రాదా, నీవు రా లేనిచో. 4

ఈవు వచ్చిన సృష్టి స్తంభించు నంచు
వంకపెట్టి కుమారుని పంపి తనుచు
తృప్తి పడెదేమొ; ఎవ్వరి కెవరు కారు;
సర్వ సామర్థ్యములు గల చతురుఁ డీవు?" 5

"వరు కంట నుంటి న న్వంక రావేమొ, స్వా
హాదేవి నే నంపుమయ్య మిత్ర!
శివునిపై నుందు నందువా; జింకనిచ్చి రో
హిణి దేవినేని పంపింపు మయ్య!
గంధవాహా! జగత్కృథ మూఱు నని రావా!
లేడి పటాణినే వీడ రాద!
పుష్కలా వర్తకాం భోధరా! మెఱుపుఁ బెం
డ్లాలతోఁ జెట్టపట్టాల రమ్ము.

రండు రండు హాహా హూహూలార! రండు
కర్మమోట్యాది సత మాతృకలును రండు
పారిషదులార! రండు నా భవనమునకు
జన్మము తరించె, మఱి లేదు జన్మ మింక. 6

దక్షుఁ డిట లేడ. ఉన్నను శిక్ష వలద,
నిర్భయమ్ముగ వచ్చి గణేయు లగుఁడు”
అనుచుఁ గెలసమ్మునన్ శుభా హ్వానములను
వడివడిగఁ బంపె ఱెక్కల కొడుకు చేత. 7

ఏ నవ ద్వయ ద్వీప భూజాను లనఁగ
నేల! బ్రహ్మాండ మెల్ల పట్టించు కొనెడి
ధవళ గిరి పైని కట్టాయితమ్ము సర్వ
మంగళాంబకు కళ్యాణ మంటపమ్ము. 8

పుష్యరాగ స్తంభములు వేయి పాతించి
యింద్రనీలాలు నాటించి రంగు
స్థగియించి నారా మసారాలలో చల్లి
తేజమ్ము లొలయు మౌక్తిక రజమ్ము,
మౌక్తికమ్ముల మధ్య రక్తి కట్టించుచు
గరుడ పచ్చల డాలు గంతుకొనియె.
పద్మరాగ మయమ్ము సద్మ భిత్తులలోనఁ
గురువిందముల్ నెలకొల్పినారు.
పసిఁడి కరిగించి రసమూర్చు పాలగచ్చు,
శంకరుని యట్టహాసాల సరకుగొనని
నిలువు టద్దాల మేల్కట్లు మలఁచి రిట్లు
శైల పతి కెల్ల రాలు దాస్యమ్ము సేసె. 9

వజ్ర వైడూర్యములను ప్రవాళములను
రంగురంగు జాలరులు వ్రేలార్చినారు.
నాగరాజ శిరో రత్న ధాగధగ్య
ములకు శంపా లతాళికి పోరు రేల. 10

పారిజాత మ్మొక్క ప్రక్క నిట్రా డయ్యె
నొక్కట సంతాన ముండె నిల్చి,
మఱియొక్క దిక్కున హరిచందనము లేచె
మందార మొకవైపు సందడించె,
గుబురైన పల్లవ కోరకమ్ములు నిండి
పెండ్లి పందిరి హొసు వెలయ జేసె.
కల్పవృక్షము ముందుగా నిల్చి పూచి కా
చి ఫలించి మించి మల్చినది హొయలు

గువ్వకరికొని ఋతువులు నవ్వుకొనుచు
నోలగించె గన్యాదాతృ శైల మెల్ల,
పెండ్లివారికి గిరిగుహల్ విందుచేయు
పిడుదు లైనవి, ప్రకృతి ప్రభ్వికి జోహారు. 11

అన్ని చోట్ల వైకుంఠమ్ము లల్లుకొనియె,
ఎల్ల యెడ సత్య లోకముల్ వెల్లివిరిసె.
చంద్ర కాంతాల మేల్కట్లు సవదరింప
క్రొత్త భువనమ్ముగా నద్రి కొమరుమిగిలె. 12

దేవతలు రాక్షసుల్ నేటి దీప్తి గాంచి
హద్దు మీఱిన మోద ఖేదానుభూతి
నేడ్చినారు; మూర్ఛిల్లి మఱేమి యైరొ!
సర్వ లోకమ్ము లిట పుణ్యాజన మయమ్ము.

సింహాద్రి భద్రాద్రి శేషాద్రి మందర
చక్రవా ళోదయాల్ సాగినారు,
కరిశైల శ్రీశైల గంధమాదన శైల
వెంకట శైలముల్ వెడలినారు,

కోలాహలుఁడు హేమకూట త్రికూటాలు
నిషధ సహ్యాద్రులు జేరినారు,
మాల్యవంతుఁడు శుక్తిమంతుండు మాహేంద్ర
పారియాత్రులు బయల్దేరినారు
అస్త కైలాస మలయ రోహణము లాది
జలధి పుక్కిలించిన మౌని చట్టు జట్టు
కొండ పల్లాయనము వారు పిండుగట్టి
యెదురు సన్నాహములకు గమించి రిట్లు. 14

పుండరీ కేభమ్ము పుండరీకాక్ష ప్ర
త్యుత్థానమునకు నుద్యుక్తుఁ డయ్యె,
పుష్పదంత గజమ్ము పొగడదండలు వైచి
బ్రహ్మదేవునకు నాహ్వాన మిడియె.
సార్వభౌమ ద్విప స్వామి సహస్రాక్షు
సత్కరించెను గయిదాఁపు లిచ్చి,
సుప్రతీక మదావళ ప్రభుఁ డేతెంచి
హరిదీశులకు బరాబరు లొనర్చె
కుముద దంతావళ మ్మెదురోళ్ళు సలిపె,
కొలువ నేతెంచె నంజన కుంజరమ్ము,
సేవ కేతేరె వామన సింధుర మిటు
పార్వతీ పిత మగపెండ్లి వారి గనియె. 15

తామ్రపర్ణీ శుభ్రదం త్యంజనావతుల్
కర్పూర హారతు లేర్పరింత్రు.
అభ్రము కపి లాంగనా నుపమా దేవు
లామతింతురు పేరఁటాండ్ర నెల్ల,

పింగళాంగన వచ్చి మాంగళ్య పతులరు
నొసటఁ గుంకుమ పెట్టి పసదు గూర్చు
కోలాహలాద్రి యిల్లాలు శుక్తిమతీ ల
లాపమ్ము గంధాలు రాయు చుండు.

వచ్చు ముత్తైదువులకు జవ్వాది పూసి
మేనఁ బన్నీరు సల్లి శ్రీ మేనకాంబ
వస్త్ర రత్న తాంబూలాది బహుమతులను
ముచ్చటగ వంగి మర్యాద నిచ్చు చుండు. 16

క్షీర సాగర కన్య చీర సింగారించె
లావణ్యనిధి కపర్దకు వటారి,
చదువుల దొరసాని సంతాన పుష్పాలు
చిత్రించి వాల్జడ సిగకుఁ దురిమె,
కుల పర్వతముల భార్యలు వచ్చి రత్నాలు
కరిగిన నగ లలంకార మిడిరి.
అష్ట దిక్పతుల యర్ధాంగులు గల్యాణ
తిలకమ్ము పారాణి దిద్దినారు. 17

సొగసు తొడి రప్సరసలు కస్తురి జవాది
ఘుమఘుమల్ చిమ్ముచుం బెండ్లి కూఁతు కళకు.
ఆర్య నైసర్గి కాద్భుతా హార్య మందు
నెల్ల సౌందర్యముల్ సురాళింపు లటవె. 17

పృతనాషా ట్కృత తారకాసుర వధా ర్థీభూత దివ్యా ధ్వరా
హుత సాన్నాయ్య లతాంత సాయక మహో త్యుత్సాహ వ త్సాహసా
ద్భుత చర్యా ఫల మైన శంకరుని బిబ్బోకమ్ము లూరించు ప
ర్వత రా ట్పుత్రి కళా కటాక్ష మయ కల్యాణమ్ము నేఁడే నఁటే ! 18

నిగమా యామ చతుష్క చంక్రమ సమున్నే యాధ్వనీనుల్ సుభ
వ్య గవుల్ దివ్యులు హవ్య కవ్య సదవ శ్యాహూతి భాగ్యప్రభుల్
భగవానుల్ పది దిక్కు లేలెడి మహాభావుల్ వివాహ క్రియా
జగతీ వైదిక సాక్ష్య భూతు లట సాక్షాత్కారమై రాదృతిన్ 19

"గోపిందాయ నమోనమో" యనుచు మ్రొక్కుల్ పెట్టి ప్రార్థించి యే
రో వైవాహిక కార్య ధూర్వహణ పౌరోహిత్య పీఠమ్ముపై
దేవర్షుల్ పురికొల్పి హెచ్చరికఁ బ్రార్థింపంగ సప్తర్షు లా
హా వాదమ్ములు బ్రహ్మ పీఠముపై నాసీనులై రాదటన్. 20

శ్రీనాథుం డటఁ బాల సంద్రపుఁ గుమారీ రత్నముం గూడి యీ
శానుం బెండ్లి కుమారు తండ్రి యయి యాశాసింపఁగా వచ్చి ని
ష్ఠా నిర్మాణము స్నాత కేందుమణి పీఠమ్మం దధిష్ఠించె; స
త్యానందమ్మున కన్న గారయిన యాత్మా సంద ముబ్బించుచున్. 21

లీలా మానుష విగ్రహుండు: నిజు పండ్రెండేండ్లు: గంగా తరం
గాలం దెల్లని పట్టు కుచ్చుఁ దలపాఁగా జుట్టెఁ; బైఁ బాఁప రా
బాలుం డొంకు తురాయిగా బిగగ విప్పం: జిచ్చు: జాబిల్లి: పా
గాలోఁ గెంపునుఁ బుష్యరాగ ముయి సింగారించె సూత్నప్రథన్. 22

రోహిణి పెండ్లి కూఁతు జడలో సవు రెల్ల; బరిష్కరించె, కో
లాహలు కోమలాంగి నవలా తిలకాదులు దిద్దితీర్చె, వై
వాహిక శోభనోచిత విభా సుషమాతి పరిష్క్రియల్ జగ
న్మోహిని మాతృదేవి నెరపున్ మనసార ''పదే పదే.'' 23

శ్రీ వాణులును శచీదేవియు సుధతోడ
మంగళ స్నాన మమర్చి నారు,
జాబిల్లి దొరసాని జాహ్నవీ దేవియు
పెద్ద బావకు బొట్టు పెట్టినారు,

పద్మనాభానంత వాసుకి ప్రభృతులు
కలధౌత మణి పరిష్కారు లై కి
వీరకత్తె నటంచు ధారుణి హరితోడ
తాళి చేబట్టి పెద్దలిక మూసె.

సవతిజనకుడు మామగా నపుట కెంచి
బిడియమునఁ దలవాంచి యా గడియ లోన
భర్త సర్వజ్ఞుఁడను బుద్ధి పఱపి గౌరి
పశుపతి కపాంగ మిడి పరవశునిఁ జేసె. 24

అద్రీంద్రాత్మభవా తిభద్ర మగు గల్యాణమ్ములో కౌతుకో
న్నిద్రా ముద్రిత కాద్రవేయ సుషమా నీరాశిలోఁ జంద్రికా
సధ్రీచీన మహో సుధా కలశ మీశానుండు రాజిల్లె; మం
త్ర ద్రష్టల్ సత పల్కువారు దొరలో బ్రహ్మల్ పిసాళింపగన్. 25

సభలోఁ బ్రప్రథమమ్ముగా శుభము నిర్వ్యూహమై సాఁగఁగా
"నిభవక్త్రి" యని చోయిలించుటకు లేదే నాడు హేరంబు డీ
యుభయుల్ కూర్చెడి నాటదంపతుల ప్రత్యుత్థాన కార్యమ్ము సం
ద్య; భరింపందగు నెవ్వఁ డెప్ప డిఁక; భద్రుండౌనో దక్షుం డటన్. 26

విష్వక్సేనుని విఘ్నరాజుగ సమర్పించెన్ సపర్యాది; మా
తృష్వస్త్రీయ ముఖాప్త బంధువులు నుద్వేలింపఁగా; రత్న సా
స్విష్వాన ప్రియు లారగించి రట తృప్తిన్; సర్వ లోకాలు "త్వం
సూష్వ స్కంద" మటంచు దీవెనలు విచ్చుం బ్రాల వర్షింపఁగా. 27

కమనీయ స్వర మంజు తాళ లయ భా గ్గాంధర్వ సంగీత ర
మ్యముగా మంత్రము లాలపించుచును. "అద్యాయం ముహూర్తశ్శుభ
స్సు ముహూర్తోస్తు" నఁగా "తథాస్తు" నుచు నస్తుంకారముల్ పల్కె; ను
త్తమ వాక్యృద్ధి నిషల్ మహాసట సభాస్తారుల్ శుభోద్రిక్తులై. 28

సంతరించిరి కొంత తంతు సప్తర్షులు
హరుని శరీర శుద్ధ్యర్థ మనుచు,
మందహాసా లూపు సందేహ డోలల
పుణ్యాహ వాచనమ్మును నడిపిరి.
"పాహి త్రయోదశ" శ్రీ హోమ మనినారు
దివ్య హైయంగవీన వ్యయమున
చిఱునవ్వు ముత్యాలు చిలికి ఆత్మ ప్రద
క్షిణ నమస్కారా దులను నెఱపిరి
అగ్నిపూజ జలోపాస నాదికములు
పాద రక్షలు మొదలు దేవతల వఱకు
ప్రార్థనలు దేవతాళికి వరుని తండ్రి
యప్పగించుట లాది మర్యాద లయ్యె. 29

ఆలపించిరి వేడ్క "య శ్శివో నామ రూ
పాఖ్యా" మటంచు నత్త్వైవపు నచట
సత రుసుల్ "సర్వతో జయ మంగళ" మ్మని
సంతరించిరి శ్లోక సమితి నెల్ల
దైన్యమ్ముతో "నన్యథా శరణం నాస్తి
నాస్తి" యంబును దేవు లాడినారు
దీపమ్ము గూర్చి "ధాతా పురస్తా ద్య ము
దా జహార" యటంచు దేజవిలిరి.
"ఆపదా మపహర్తార" మని గొక రట
"యాని కానిచ పాపాని" యంచు దిరిగి
"త్రాహిమాం కృపయా దేవ త్రాహి" యనుచు
"రక్ష రక్ష పరా త్పరా రక్ష" యనిరి. 30

చేయించిరి బ్రహ్మలు దీ
ర్ఘాయుష్యార్థమ్ము నాదిమాశ్రమ లోప
ప్రాయ శ్చిత్తార్థ మ్మా
హూయ ద్దివ్యార్చి రగ్ని హోత్రాదికముల్. 31

పురుషోత్తమునకు యజ్ఞే
శ్వరునకు ప్రీతికయి కొన్ని చదివిరి మంత్రాల్
వరుణాగ్ని సోమ సూర్యులు
సురగురు డింద్రుండు వచ్చి చొచ్చిరి వేదిన్. 32

పశుపతి పెండ్లి నిత్యోత్సాహముగ నాడు
జనియింపఁడా కొక్కు జక్కి రౌతు
బుట్టలో గూర్చుండఁ బెట్టి తోడ్తెగా
గౌరి పూజకు లేది గౌరి బొమ్మ,
అదె యరుంధతి చూడుడా! యన్న యప్పు డా
రంజోతి లేదు తారాధ్వ మందు.
పుట్టె మాలలు తీసి పూలొత్తి బంగారు
బట్టకట్టుట దిగంబరున కపుడె
రెండు పీఁటలపై నిద్ద రేల యనుచు
నొక్కపే పీఁటపై నిద్ద రొక్కరైరి
భరత ధాత్రి వైవాహిక ప్రణయ సూత్ర
భావ లహరికి నది మహాభాష్య మటవె! 33

నున్నని సన్నసన్నని మనోహరమైన పసిండి పచ్చడా
ల న్నగరాజు సవ్వడిగ నల్లుని మేనికిఁ గట్టంబెట్టె "నా
కన్నను బాసికమ్ము కలదా" యని మూఁడన కన్ను క్రొన్నెలన్
నెన్నొసటన్ పకాపకల నృత్యము లార్చె లలాట పట్టికన్. 34

కలశారాధన, విఘ్ననాయక నమస్కారాలు, పుణ్యాహ వా
క్యాలు, పాణిగ్రహణోత్సవోచిత సద్వాక్యాల్ విన్చి సప్తర్షు లు
జ్జ్వల సర్వాంగ సౌష్ఠవమ్ముగను "స్వస్త్యస్తుల్" పిసాళింప ముం
గల నాహూతులు దివ్యు లారసిరి రక్షాబంధనాది క్రియల్ 35

తేమిచేఁ దృప్తించు జామాతలను మామ
 లోకువ చేసి పెల్లుబుకు గాక
మామ యజ్ఞానమ్ము మాయింప నల్లుండు
 రుద్రుడై పొగ రెల్ల లోఁచుగాక
పుట్టింటి తీఁపితో ముదిరిన యిల్లాలు
 మగనిఁ గా దంచుఁ దామరలు గాక
తల్లిదండ్రులు కూఁతు దారిద్ర్యమున [illegible]మె
 డీల్పడఁ దా మీసడింత్రు గాక

మిన్ను విఱిగి గుభాలున మీఁదఁ బడును
గాక, దాంపత్య మద్వైత కలశలోని
సుస్థిరానంత దివ్య వస్తు వని తెల్పు
నొప్పు గాక పాణిగ్రహ ణోత్సవమ్ము 36

"తదరిననాన" వారు సరస్సా కొలఁదిం దను పారవశ్యపుం
బదునున బాడినారు, వహవా ! యని తుంబురు నెచ్చరించె నా
రదుఁ డొకచో బృహస్పతి పురాణము సెప్పెను, మెప్పు లందె నీ
యదనికఁ జూడు "బో"మని మహామహు లోడ్చిరి బాష్ప వాహినుల్. 37

సంగీత గమక వైశారద్య
 దాపించి నాదు తాతయ్యగారు
సృష్టి సుమాళించు పుష్టితో వాణి వీ
 ణాపించె నవ రసౌన్నత్య ఫణితి.

గిరి శిఖరమ్ముపై కెక్కి లాస్యము లాడ
గుజ్జు హజ్జకు నంది గజ్జె కట్టె
మేనకా రంభోర్వశీ నాయికా మణుల్
జాజువాజించిరి మేజువాణి

శంకరా భరణాలు శీర్షమ్ము లూప
శంకరా భరణమ్ము ద దంక మందు
నొదిగి "హాహా" కు ప్రక్క "హూహూ" లయాన్వి
తముగ నాలాపనము చేసి ధన్యుఁ డయ్యె. 38

ఇట విద్యాధర సార్వభౌము లల బాహ్మీదేవి యగ్గింపఁ బ్ర
స్ఫుట తానార్ద్రి తరంగ సంగతుల మెప్పుల్, దేవగాంధార సం
ఘటనా చాతురి దివ్య కాన లహరీ కల్లోలముల్ చిమ్మ యా
నట రాజున్ స్ఫటికా కృతిం బరవశుంగాఁ జేసినా రా సభన్. 39

ఆహా! భేషని వేయికోట్లు తల లుబ్బూఁగెన్ సదస్యాన హా
హా హూహూలును, గాణ చిత్రరథుఁ డా యయ్యాయి సీకారులున్
సాహంకారతఁ బారవశ్యమున రాగాలాపనల్ తానముల్
శ్రీ హిందోళ ముఖారి మోహన కళా శ్రీ గుప్పి రా యా సభన్. 40

బహుళ నవరత్న మాలికా వల్గనములు
అష్టపది లగ్న ధౌరిత కాయతములు
మలయమారుత రాగ సంభావనములు

తిల్లనాల గేలాపులు వెల్లివిరియ
గుమ్మమనె సభ ఉచ్చైశ్శ్రవమ్ము గతిని. 41

పెండ్లివారి వటారున విడిదిలోన
హంస తూలికామయ మహా యామమైన
చందురా చపటాలపై శయ్య లమరె.

వెలుగు లీను తృణజ్యోతు లలమె యెదుట
తేజరిల్లె చింతామణి బాజు లుమిసి
కామధేనువు పొంది మతేమిలోటు 42

సదుపాయములు చెప్పి సదుపాయములు చేయు
పెండ్లి పెద్దల కందు భృంగి వచ్చి
ఈ యపూర్వపు జంట కెల్ల లోకా లిచ్చు
కానుకల్ గొను మహాకాళుం డచట
వచ్చు పెద్దల కిచ్చు స్వాగతమ్ములు కుహా
దేవుని ముద్దుల బావమఱంది
శాలువల్ కప్పుచు సంభావనలు చేయు
చండీశ్వరుండు సదస్యమున లేచి
సప్త కుల పర్వతాళి భోజనపు వేళ
సడుములు బిగించుకొని వడ్డనలకు లేచు
దిగ్గజ ప్రాణవల్లభల్ హెగ్గడించి
పేరటాండ్రకు పసుపులు పెట్టుచుండు. 43

విత్తము వెచ్చ పెట్టుట కుబేరుని వంతది సక్రమమ్ముగా
బెత్తనమున్ వహించుటది వెన్నుని వంతు వినోద దృశ్యముల్
గుత్తగ పెండ్లివారికి మెఱుంగులు సూపుట నందికేశుడున్
బెత్తము పట్టి ఠీవి మెఱపించుట భృంగిరిటుండు నయ్యెడన్. 4

ఋషి గణమ్ములు దేవతా బృందములును
వసువు లర్కులు మనువులు బ్రహ్మ సమితి.
రుద్రు లద్రి మాతృకలు పేరోలగింప
దాళి గట్టె మెడన్ చంద్ర మౌళి యురుకు. 45

ధర్మార్థమ్ము మహేశ్వరుండు గిరిజా దాంపత్య మెన్నన్ విలా
సోర్ముల్ పర్వెడి నోర్మిమై జిలుకతో నుచ్ఛ్వాస నిశ్వాసలన్
నిర్మాణించుచు రేటి కూటువ నటిన్ మీటించి నేపెంచి బల్
పేర్మిన్ లేచెను తియ్య మామిడి లకోరీ పాదుషా కుల్కుచున్. 46

నైర్మల్య ప్రభు భక్తి రూపుడు చిదానందా కృతిన్ మారుఁడా
కర్మాగారము బూజు దుల్పుచును కేంఖాణ స్థుఁడోచున్ సమి
ద్ఘర్మాథన్ ననబాకు నూది పికి బాకా లూది, వాసంతుఁడై
దుర్మోహార్తిక వేళం గడిపి ప్రాదుర్భూతుఁడై నాడటన్. 47

నిచ్చుక స్ఫూర్త శేషమో! వెచ్చనైన
శివుని నిర్మాల్యమో! గౌరి సిద్ధి పొందు
ముదిరిన తపస్సు నిర్మోకమో" యనంగ
జాజి నేజా సహా లే చక్కనయ్య.
యగుచు గంజాత జింజాను దంజలించె. 48

బుద్ధి వచ్చినది "శంభూ" యంచు దక్షుడు
వచ్చి హేమాద్రికి ప్రక్క నొదిగె.
పరిహాస దృష్టితో సురలవై పెగఁజూచి
వీరభద్రుఁడు నేరె ఁబెండ్లి కొమరుఁ
డన పెండ్లి శాపమ్ము దరిసి, లేచిన రతిన్
శుకముతో గౌఁగిలించుకొనె వాణి.
పతిదేవు చితిముందు మతిపోయి కుమిలి ప
ల్కిన, దౌట గాంచి కుల్కినది రతియు.
కొంచెము లజా భయాల్ సాళగించు మేటి
సాహసము రంగరించి వసంతు లోని
యలజడిన్ సంబరమ్మున చిలుక రౌతు
చేరికొన్నా డెదో తప్పు చేసి నట్లు. 49

ఆశీస్సులు

"వేద పదా ధ్వనీన పదవీ న దవీయసి యైన పెద్ద ము
త్తైదువలై" మహేశ్వర సమష్టి సమాధి సమాశ్రయమ్ము, క్ర
వ్యాద నిషాద నాద్భుత కళా తిబలా త్మజు మాత వౌచు శ్రీ
నాథ సపర్యలం గొను సనాతన తేజముగా వెలుంగుమీ. 50

వారణాసిని నన్నపూర్ణా రథటిని;
పంగమువ సింగమున రౌద్ర భంగిమలను
కాళికా మూర్తివై; త్రిలింగమ్ము నెక్కి
పవిత భారత మేలుమీ భద్ర వగుచు. 51

మా యమ్మ వౌచు భక్తుల
కాయువు నారోగ్య భాగ్యమయ మోక్ష శ్రీ
నాయకవై గాయత్రికి
వాయువుగా కావు మీ ప్రపంచ మ్మెల్లన్. 52

భక్తికి లక్ష్యభూతి చి దుపజ్ఞ కుపజ్ఞస్వయంప్రకాశుఁ డ
వ్యక్త పురాధి నేతయు మహా స్మహిత ప్రతిభా ప్రభావసం
సక్త నిజ ప్రకాశ పురుషస్థిర నాముఁ డనాది శక్తికిన్
భోక్త సమస్త మిచ్చుత నవ్యథకు దుర్గకు దివ్య శక్తులన్. 53

భంగ మెఱుంగని ప్రణిధా
నాంగీకృత చి త్స్వరూప మగు నీ జంటన్
అంగుష్ఠ మాత్ర పురుషుడు
మాంగళ్యము లిచ్చి సృష్టి మనుచుత మెపుడున్. 54

ఊర్ధ్వమూల మధ శ్శాఖ మొక్కా మొక్క
నెక్కి మొక్కలమున సృష్టి చక్కబఱచు
నెక్కవీఁడు పరంజ్యోతి యీశిశు నీశ
నేకతన్ చూపి లోకాలు సాఁకు గాక. 55

అమల పంచాక్షరీ మంత్ర మావహించి
స్ఫటికముల్ దురాశలు చౌకళింప,
వలయుచో బౌరుషమున కృపాణ శూల
శక్తివై లోకములు గాచి ముక్తనిన్ను." 56

అనుచు శ్రీ బ్రహ్మ విష్ణు లౌ యష్ట దిశల
పాలకుల్ మున్నుగా నేసలు కురియ
బావగారను పేరుమై వచ్చి దుగ్ధ
జలధి జానుత ఇటు లెక్కసక్కె మాడె. 57

"మీ వారగు మా వానికి
వైవాహిక పుష్పబాణ వాచక మెల్లన్
దేవేరిగ గైవారము
కావించుచు బోధసేయగా వలయు సుమా! 58

శీవియు దాదియు మీ యా
దాపకు నేర్పుకొనవలయు పరువపు ముద్దుల్
లే వీతని కైన మహా
దేవుఁడు నటరాజు మేటి తెలివి గలాడున్. 59

రుద్రుఁ డంట విశ్వ భద్రమ్ము నకె గాని
పట్టి గంగిగోవు పరమ శివుఁడు
హంసయాన యెట్లు సంసార మందునో
పిచ్చి జంగమయ్య పెండ్లి కొడుకు."
టన్న చిరునవ్వునన్ హరుం డలరి యలరి 60

"నీతో నున్నవి నాకు పుణ్యములు మున్నే గాదు నే నైననున్
పాతివ్రత్యపు హద్దు పద్దు లట తాత్పర్యాల్ సమీక్షించి ము
త్తాతల్ పెంచిన, నాస్తిక ప్రజల కొలంతల్ లేని, విద్యార్థినీ
చాతుర్యమ్మున సర్వ లోక యువతీ సంపత్తు పోషింపుమీ! 61

నీ వీ కార్యము నిర్వహించుటకు నన్నేదో నిమిత్తమ్ముగా
భావింపన్ వలె. సర్వభారమును నీపై నుండె ఏ త్సిద్ధికై
నా వైభోగము నాదు సర్వ బహిరంత శ్శక్తులన్ నీ హృదిన్
వ్యావర్తింపఁగ జేతు. చేకొను మివే ప్రామాణ్య లావణ్యముల్. 62

సహనా శ్రయమ్మైన జన్మపారంపరీ
ప్రాభవ మ్మొడ్చు తపస్సు వలయు
లలిత కళాదేవి లావణ్యముల నెల్ల
నిల్లాల వొచు బూజింప వలయు,
ఇహ పర సుఖ మార్గ గృహ శౌచ మర్యాద
లకు మెఱుంగులు పెట్టి ప్రబల వలయు
పతివోవు పెడదాడు లితిహాసములు సెప్పి
మరలింప దగు మహామతియు వలయు

ఇట్టివి పరిష్కరించి వర్ధిల్లు కొఱకు
దగు పురంధ్రీ మహా శాస్త్ర దర్పణమున
మొకము చూచుక హౌసు దిద్దుకొనవలయు
నెంత బాధ్యత కలదొ గుర్తించు కొనుము. 63

రామా శీర్షమణీ! సు సంసరణ కర్మాగారమం దీవు బల్
ప్రామాణ్యంపు ప్రభుత్వమై వెలిసి సర్వస్వాధికారమ్ముతో
మోమోటల్ విడి పైడి నాణియణులన్ ముద్రించి మోక్ష ప్రథాం
బా మూర్ధమ్మున సంతరింప వలె సు స్వర్ణా భిషేక క్రియల్. 64

ఓసీ! ప్రేయసి! దివ్య మైన మన యన్యోన్యమ్ము పూర్వార్జిత
శ్రీ సంపాదిత మన్న గుర్తునకు సాక్షీభూత మీ పెండ్లి. ఓ
సీ! సౌభాగ్యవతీ! గ్రహింతు నెక యుందే కల్ప పారంపరీ
ప్రాసా దార్బుద కోటి దాఁక మన కద్వైతమ్మె ముమ్మాటికిన్. 65

ఓ గృహిణీ మణీ! మన మహోదయ సిద్ధికి బ్రహ్మచర్యపున్
బాగెము కూడ బెట్టవలె నైతిక సంపద ప్రాణమిత్రమా.
కౌగిటిలో పరాత్పర నిరూఢత మెక్కి పరస్పరమ్ముగా
రోగము లేని భోగములలో దులదూగుదమో తలోదరీ! 66

దిక్కరులన్ సృజింప వలె. ధీనిధులై మన విశ్వజీవికా
చిక్కణ రాజ్య పాలన సుశీల కుశీలవ సౌమ్య బుద్ధి పెం
పెక్కిన యెక్కవేంద్రప సతీ! జనయిత్రివి కమ్ము. నెత్తిపై
కెక్కెను మోయ లేని భర మెంతయు యో సహధర్మ చారిణీ! 67

అర్ధాంగి! నిను వీడ నెడ్డ మన యన్యోన్యమ్ము లక్షించి "స్వీ
యార్ధాంగమ్మున భార్య నుంచుకొని యెయ్యారాన నర్తించు కా
పర్ది ప్రేమ మహాటన్న కీర్తి వలె, నీ ప్రాణమ్మె నా జీవమౌ
వార్ధక్యమ్ములు లేని ప్రేమ లతికల్ వర్ధిల్లు ప్రాణేశ్వరీ! 68

మన్మథుడు బంటుగా నీ
జన్మము ధన్యమ్ముగా నెసంగుమి. నీ వీ
ష న్మాత్ర వాని వశమై
తన్మయవై యుండరాదు. తరుణీ! రమణీ! 69

లౌకిక ప్రేమముననె అలౌకికమ్ము
ప్రేమ విజ్వజనీన మావిర్భవించు.
దొరలమై దాని భుక్తితో తరగలించు
దము భవానీ" యని శివుండు ధన్యుడయ్యె. 70

తారకుడు గుఱ్ఱుపట్టి నిద్రను మునింగె
నో! యెటుల్ కల్వరించుచు నుండె నెటనొ;
ఈ ముహూర్తమ్ము గుర్తింప లేదెమొ గాని
పాపి కనులెట్లు శుభములు పంచుకొనుట. 71

అత్త యని లక్ష్మికి మామ యనుచు హరికి.
నైదుపది చేసి మ్రొక్కి రార్యయు గపర్ది.
శివుడు శివయును ఋషుల కాశీస్సు లిచ్చి
దరిసన మ్మిచ్చుటన్ సురల్ మురిసినారు. 72

ముక్కున నత్తుతో నొసటిబొట్టున గుంకుమ కింపు జంపు పెం
పెక్కిన దాలుతో తళతళించెడి చిక్కని చందమామమై
సెక్కసకెమ్మ లాడి జగడించు గటాక్షము జల్లుతోడ న
మ్మక్కగ గానిపించు జగదంబ కహో యని మ్రొక్కి రెల్లరున్. 73

గౌరీ మహాదేవి గర్భ ఫలమ్ముగా
షాణ్మాతురుని దివ్య జనన మయ్యె
పరమేశ్వరునితోడ పరశురాముని ప్రక్క
విద్యార్థియై ధను ర్విద్య గఱచె.
తన సహాధ్యాయుతో తగని పందెము వైచి
క్రౌంచాద్రి గొట్టి యోడించి మించె.
నిలువెత్తు పింఛమ్ము వెలయ నర్తించు శు
కాపాంగ మొకడు వాహనము కుదిరె.
ప్రజల విఘ్నాల్ పటాపంచ లౌట
నన్నగాగ ద్వైమాతురుగాంచె తల్లి
దేవతల పౌఁజు మూర్తినిగా వరింప
తార కాసుర విజయమై ధన్యుఁడయ్యె
హరి హర బ్రహ్మ లగ్గించి ఆమతింప
జగమునకు నిందు చేసి ప్రశస్తి గాంచె. 74

అఘటన ఘటనా చణమును
నఘ హననోపజ్ఞ భావహావము మాయా
విఘటిత సర్వము క్రవ్యా
"జ్జిఘాంసు వగు నాది దంపతిత్వము నెంతున్. 75

లలతార సువర్చతా ప్రియ
లలనా లాలిత విలాస లలితాస్యా !
కలి కలుష లులిత లతికా
గళ లూన లలిత్రకే సు కావ్యే స్మిన్. 76

శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల, రాజమండ్రి.

తప్పొప్పుల పట్టిక

పంక్తి	తప్పు	ఒప్పు
3	సునాశీరు	సునాసీరు
4	స్టై	స్థై
5	గల	గ
17	రేచిలేప	కతిలపఱుప
7	ఘగ ఘగ లాడెడి	తథావికస్వర
5	ప్రస్ట	ప్రస్ట
3	సృష్ణి	సృష్టి
18	సుషఘున్	సుషమన్
12	మండము	మండలు
8	రక్కసుడు	నేడు
19	ప్రగడ	పడగ
5	ద్రుంప	దుంప
10	స్వని	స్వతె
16	పిధిం	తుష్టిం
20	క్రుదా	క్రుథా
20	మాపక	నాశక
24	ము	ముం
25	ద్డీ	డీ
3	రమ్యూ	రమ్యో
6	రెందరిన్	చేరెందరిన్
15	నీముందు	నీముందురం
17	ఁనాకు	నాకు
17	మండలునిన్	మండలుని నిన్

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
25	24	ప్రమోయు	మోయు
26	17	కేగిర	వేగిర
,,	24	యూమరు	యీమరు
27	2	మఫ	మర
,,	14	పాదతాడ నమే	పదమ్మునఁ దాపులే
28	5	సంతి	సంత
29	19	లాగన్	లాగున్
32	4	వెన్ను	చెన్ను
,,	12	నివి	టివి
,,	22	వడతింన్	వడలింపన్
35	22	హ్యా	వ్యా
36	7	ఁబొంచి	ఁగుంచి
37	14	మంద	మండ
38	3	మంటి	మంట
39	7	భావునవు	భావుకనవు
40	22	చెదర	చెదరకే
41	20	మ్మై	మ్మ్మై
,,	25	ప్రౌఢ	ప్రోఢ
43	13	తోడ	తొడ
,,	15	తుల్	తువే
48	16	నుచ్ఛింప	నుబ్బింప
49	9	యిట్టి	యట్టి
,,	14	నై	నా
50	3	భప	భవ

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు	పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
50	8	వాంత్వ	వాత్వ	74	24	భళ	భళి
,,	25	మారి	మారిన	75	12	దామము	రామము
51	3	గామొటా	గాగమొటి	,,	17	ణా	ణమ
,,	22	మిడిన	మిమిడిన	,,	23	నాకు	నాము
52	5	ము	మ్ము	,,	24	సెంత	మెంత
53	20	మానన	మానస	76	3	సేతుమె	సేతురె
54	11	మె	మై	,,	5	దెటింగిన	దటింగిన
55	3	అంచు	అనగ	,,	23	నాధు	నాదు
,,	19	మ్మ్రక	ము	77	23	నియ్యోద	నియ్యోడ
,,	20	ఓ	హో	,,	18	ముద	మున
,,	15	పృధా	వృధా	,,	24	లై	కై
56	19	కినలయ	కిసలయ	78	7	కొని	కొన
57	8	లీలాదితహాలా	లీ లా జగ ఘ హా లా	,,	9	టాంళ	టాకళ
				,,	19	తాప	పాక
58	11	శంశరు	శంకరు	,,	26	డేవు	దేవు
59	18	మైకాగ్ర త్వము	మైకాగ్ర మ్మనం	79	13	వెలయు	మెఱయు
				,,	15	బుగులు	బుధులు
60	23	దగ్గ	నశ్య	,,	16to 23	ఈ 8 పంక్తులున్న 84 వ పేజీలోని గీతము కలిపి 83 వ పేజీలో 114 వ పద్యముగా చదువవలెను.	
70	3	మ్మెన్వరు	మ్మెవ్వరు				
,,	5	పుంబుం	పుంచుం				
71	11	చో్ఛ	శ్చో				
,,	22	దైత్ర	దైవ	,,	24	వైచిలి	వైచిత్రి
72	8	యోంజో	యోవో	81	6	చుబో	చుబో
,,	17	ర్భ	ర్బ	,,	8	కాకింపవై	కాంతింపపై
73	11	వెంటనే	వెంటనే	82	6	నేనన్నా	ఎనన్నా
,,	16	నేల	వేల	,,	8	నిమల్	వినుల్
74	2	గోరి	గౌరి	,,	8	బిచ్చమ్మకై	బిచ్చానకై
,,	16	యామె	యీమె	,,	23	టు	యీ
,,	19	నెప్పు	కప్పు	,,	28	ముటికి	ముతికి

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
83	9	(బదునిన్	(బడ
,,	17	రాథిక	రాధిక"
,,	18	కనుక	కినుక
,,	20	బిచ్చగు	చిచ్చగు
,,	22	తెడంగా	వెడంగా
,,	23	బడెదె	బడెడి
,,	10to 13	ఇందలి 114వ పద్యము 84వ పేజీలో 120వ పద్యముగా చదువవలెను. (ఇది ఇచ్చటిదికాదు)	
84	10	తా	త్వా
,,	12	లాభముల్	లాంఛనల్
,,	13	రెచ్చించ	వెచ్చింప
,,	25	టుట్లు	టెట్లు
,,	10to 13	ఈ 120వ పద్యము 79వ పేజీలోని రెండవ సీసకు చేర్చి 83 పేజీలో 114 పద్యముగాచదువ వలెను.	
85	14	యథా	యాధా
86	10	ఓసీ !	ఓసి !
,,	7	ముళం	మునం
,,	25	యే	మే
88	20	దోషములు	దోషముల
,,	20	ఖో	ఘో
,,	22	విధా	నిధా
,,	25	నమ	సమ
95	2	లైన	వైన
99	4	సైక్యత	నైక్యము
,,	8	దషె	దులె
99	3	ది	వి
,,	11	శిషణ	శిక్షణ
,,	11	తలన్	తల్
99	25	రింభో	రింభో
100	23	ఓంద	ఓత
102	16	భవళాశా	భవదాశా
102	11	ప్టె	ప్టై
102	20	సునుగాను	సునుగా
103	10	మ్భై	మ్త్రై
104	7	మోత్కుకు	మోక్షుకు
105	5	ణ్యముల్	ణ్యాల్
106	15	సేనంపు	నేనంపు
109	20	నేవ	సేవ
113	3	ద్వళి	ద్ధళి
,,	7	వీస	వీన
,,	19	యింబును	యంచును
,,	24	క్వపయా	కృపయా
114	12	తోత్	తోతే
,,	23	నల్గుని	నల్లుని
,,	23	టం	ట్టం
,,	24	మూడన	మూడ
,,	24	లన్	లల్
115	14	గుభూ	గుభా
,,	18	దను	దమ
,,	21	జూడు "బో"	"జూడం బో"
,,	22	ద్య	ద్యఫణితివే
,,	23	పాదు	నారు
116	12	కాన	గాన

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
116	10	బా	బ్రా
,,	17	ముఖారి	వరాళి
117	4	పాఁది	పాఁడి
,,	25	యురుకు	యుమకు
118	4	రేటి	తేటి
,,	4	నేకెంచి	నేటించి
,,	7	డోఁచున్	జాఁచున్
,,	9	వేళం	వేళలం
,,	13	లే	లేచి
,,	19	డన	దన
119	3	పదార్థ్యనీన	పురాణశాస్త్ర
,,	4	దువలై	దువవై
,,	8	మువ	మున
,,	12	మయ	మయి
,,	13	నాయక	నాయిక
,,	18	నవ్య	నవో
,,	23	మొకాౄ	మొకౄ
120	3	దురాళ	రుదురాక
,,	5	ముక్త నిన్ను	ముక్తినిమ్ము
,,	6	లా	లా
,,	7	సేసలు	సేసబ్రాలు
,,	9	జానుత	జామాత
120	13	సుమా	సుమా
,,	14	దాదియు	దావియు
,,	14	యా	యూ
,,	20	మందునో	మీఁదునో
,,	21	కొడుకు	కొడుక"
,,	25	ప్రజల	ప్రజ
121	20	యణుల	యముల
122	8	వేంద్రకు	ఘేంద్రకు
,,	9	మెంతయు	మెంతయో
,,	10	ప్ట	ప్టు
,,	19	విజ్వ	విశ్వ
123	2	లక్ష్మికి	లక్ష్మికిని
,,	6	కింపు	కెంపు
,,	13	గచె	గఱచె
,,	17	కాపాంగ	క్లాపాంగ
,,	18	లౌట	లౌనట్లన్న
,,	19	నన్న గాగ	గాగ
,,	21	యు	యి
,,	23	నిందు	విందు
,,	27	"జ	జ్జ
,,		వగునాదిదంపతిత్వముసెంతున్	వాఁకదంపతీద్వ్యజీవితమెంతున్
124	2	ర్చతా	ర్చలా
,,	5	లవిత్రకే	లవిత్రకే